

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 268, పేజీలు : 12 వెల : 6.50


రేషన్ పంపిణీస్కాంలో బెంగాల్ మంత్రి అరెస్టు 5లో

చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ మృతి

# నా అంతానికి జరుగుతున్న కుట్ర



చంద్రబాబు భద్రతపై అప్రమత్తంగా ఉన్నాం: జైళ్లశాఖ డిఐజి రవికిరణ్ 2లో

### ఎసిబి కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ

### లిఖిత పూర్వక ఫిర్యాదు పంపిన మాజీ సిఎం

### జైల్లోని వామపక్ష తీవ్రవాదులతో తన ప్రాణాలకు ముప్పు ఉందన్న బాబు

### పెన్ కెమెరాతో తిరుగుతున్న డ్రగ్స్ కేసు నిందితుడు

### జడ్జికి లేఖలో చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** తనను చంపడానికి భారీ కుట్రజరుగుతుందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, స్కిల్ స్కామ్‌లో సీఐడీఅభియోగాలను ఎదుర్కొంటున్న చంద్రబాబునాయుడు ఆందోళనవ్యక్తం చేసారు. రాజమహేంద్రవరం (రాజమండ్రి) ≫2

# విశ్వనగరాలుగా విజయవాడ, విశాఖి

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వనగరాలుగా విజయవాడ,విశాఖ నగరాలను తీర్చిదిద్దుతామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ నగరాలకు నూతన శోభను తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని కీలకనగరాల్లో,పట్టణాలో వర్షాకాల ముగిసినందున అంతర్గత రహదారుల అభివృద్ధిపై అధికారులు పూర్తి దృష్టి పెట్టాలని ఆదేశించారు. శుక్రవారం తన మజిలీ కార్యాలయంలో విజయవాడ, విశాఖపట్టణం. కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, కడప, తిరుపతి, గుంటూరు సహా వివిధనగరపాలక సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,చేపట్టనున్న ప్రాజెక్టులపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నగరాల్లో త్వరగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.విశాఖ నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట కాలవ్యవధిలోనే పూర్తి చేయాలన్నారు.ఒక్క విశాఖ నగరంలోనే 53 నెలల కాలంలో రూ.3592కోట్ల మేర రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా,వీధి లైట్లు, పార్కులు, వాటర్ బాడీలు, సుందరీకరణ,మురుగునీటి శుద్ధి,వివిధ భవనాల నిర్మాణం,పౌరుల సేవలకు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. సముద్రతీరం వెంబడి వస్తున్న పరిశ్రమలు సముద్ర నీటినే డిశాలినేషన్ చేసి వినియోగించేలా చూడాలన్నారు.విశాఖ నగరంలో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. భవిష్యత్తులో జనభా పెరుగుతున్నందున పౌరులకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.4 ఎకరాలకుపైగా విస్తీర్ణంలో రూ.100కోట్లతో జీవీఎంసీ ప్రధాన కార్యాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.300కోట్లతో విశాఖనగరంలో మౌలిక సదుపాయాలు కల్పనా ప్రాజెక్టు కింద త్వరలో పనులు ప్రారంభించామన్నారు. మూడువరసల్లో పార్కు అభివృద్ధి, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో కమర్షియల్ కాంప్లెక్స్,మల్టీ లెవల్ కారు పార్కింగ్, భీమిలి, గాజువాక, అనకాపల్లిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు.విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం పనులను వేగవం ≫2



### 100కోట్లతో జివిఎంసి ప్రధాన కార్యాలయం

### విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం

### రాజమండ్రి హేవ్‌లాక్ బ్రిడ్జి సుందరీకరణ

### నెల్లూరుకు ముంపు లేకుండా రక్షణగోడ

### నగర,పురపాలక శాఖలపై సిఎం జగన్ సమీక్ష



ఎన్నికల జాబితా ఇన్‌సెట్‌లో ఇసి ముఖేష్ కుమార్ మీనా

# పురుష ఓటర్లే అధికం

### జనవరి 5న తుది జాబితా విడుదల

**విజయవాడ,అక్టోబరు276,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఓటర్లలో మహిళలకన్నా పురుషులే అధికంగా ఉన్నారు.ఏపీ ముసాయిదా ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా విడుదల చేసారు.సంబంధిత జాబితాను ఓటర్లకు అందుబాటులో ఉండేవిధంగా శుక్రవారం ఆన్ లైన్‌లో ఉంచారు. ముసాయిదా ఓటర్లజా ≫2

# రాష్ట్రమంతా కరవు పరిస్థితి

### తక్షణమే కరవు మండలాలను ప్రకటించాలి: టిడిపి వ్యవసాయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు

అమరావతి, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో గత వంద సంవత్సరాల్లో ఇంతటి కరువు చూడలేదని, సాగునీరు అందక రైతుల కళ్లముందే పంటలు ఎండిపోతున్నా జగన్‌కు పట్టటం లేదని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది అనంతవాసులు మృతిచెందటానికి జగన్‌రెడ్డి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరవు, దుర్భిక్ష పరిస్థితులపై శుక్రవారం టిడిపిజాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు, తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కళ్లముందే ఎండిపోతున్న పంటలను కాపాడటంలో జగన్‌రెడ్డి అవలంభిస్తున్న తీరుపై విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర వ్యాప్తంగా కరవు, రైతు సమస్యలపై నవంబర్ నెలలో తెలుగుదేశం పార్టీ వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడు ≫2



శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో సమావేశంలో అచ్చెన్నాయుడు,మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రత్తిపాటి,దేవినేని ఉమా తదితరులు

### చంద్రబాబు బెయిలు పిటిషన్‌పై

# హైకోర్టు విచారణ

### 'నాట్ బిఫోర్ మి' అంటూ వైదొలగిన జడ్జి

**విజయవాడ,అక్టోబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు హైకోర్టులో దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటీషన్‌పై విచారణ నుంచి న్యాయమూర్తి వైదొలిగారు.ఈ కేసును తాను విచారించేది లేదని స్పష్టం చేసారు.మరో బెంచి ఎదుటకు తీసుకుని వెళ్ళాలని సూచించారు. శుక్రవారం ఈ పిటీషన్ దసరా శలవుల ప్రత్యేక బెంచ్ (వెకేషన్ బెంచ్) ముందు విచారణకు వచ్చింది 'నాట్ బిఫోర్ మీ' అంటూ న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో ఈ పిటీషన్‌ను ఏ బెంచ్ విచారించాలనే అంశంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ కేసులో ఏసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో హైకోర్టును చంద్రబాబు న్యాయవాదులు ఆశ్రయించారు. కేసు విచారణను దసరాశెలవుల అనంతరం విచారిస్తామని ≫2






శుక్రవారం న్యూఢిల్లీ ప్రగతి మైదాన్‌లో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఎగ్జిబిషన్‌కు హాజరైన ప్రధాని మోడీ

# 2014లోనే కాలంచెల్లిన ఫోన్లను జనం విసిరేశారు

## కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్రమోడీ విసుర్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రజలు కాలం చెల్లిన ఫోన్లను 2014లోనే బయటపడేశారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరోక్షంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బీజేపీ చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చింది. ఢిల్లీలో జరిగిన 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' ఈవెంట్‌లో ప్రధాని ఈ విషయ ప్రస్తావిస్తూ, కాలం చెల్లిన ఫోన్లను రిస్టార్ట్ చేసినా, బ్యాటరీకి చార్జింగ్ చేసినా, బ్యాటరీ మార్చినా ఎలాంటి ఫలితంలేకుండా పోయిందని, 2014లో ప్రజలు అలాంటి ఫోన్లను వదిలిపెట్టి, దేశానికి సేవ చేసే అవకాశం తమకు ఇచ్చారని చెప్పారు. 2014 సంవత్సరం మార్పునకు సంకేతమని అన్నారు. యాపిల్ నుంచి గూగుల్ వరకూ బడా టెక్ కంపెనీలు దేశంలో తయారీదారులుగా ఉండేందుకు క్యూలు కడుతున్నారని చెప్పారు. ఇటీవలే గూగుల్ తమ పిక్సెల్ ఫోన్లను ఇండియాలో తయారు చేస్తున్నట్టు ప్రకటించిందని, శాంసంగ్ 5 మొబైల్ ఫోన్, యాపిల్‌ఫోన్ 15 ఇండియాలో తయారవుతున్నాయని చెప్పారు. మొబైల్ బ్రాండ్ బ్యాండ్ స్పీడ్‌లో భారతదేశం 43వ స్థానానికి చేరుకుంద న్నారు. క్యాపిటల్ యాక్సిస్, రిసోర్సెస్ యాక్సిస్, టెక్నాలజీ యాక్సిస్ అనేవి తమ ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమాల్లో ఉన్నాయని వివరించారు. ఇవాళ మేడ్ ఇన్ ఇండియా ఫోన్లు ప్రపంచమంతా వాడుతున్నారని, దేశంలో 5జిని విస్తరించడం మాత్రమే కాకుండా, 6జి టెక్నాలజీలో లీడర్‌గా నిలిచేందుకు పురోగమిస్తోందని ప్రధాని తెలిపారు.

# రాష్ట్రమంతా కరవు పరిస్థితి

≫ తూ రాష్ట్రంలో ఇంతటి కరవు పరిస్థితులు ఎన్నడూ చూడ లేదన్నారు. కరవు నివారణ చర్యలు తీసుకోని కారణంగానే బతుకుదెవురు కోసం అనంత వాసులు కర్ణాటకకు వెళ్లి ప్రమాదంలో మృత్యువాతపడ్డారన్నారు. ఖరీఫ్‌లో 40లక్షల ఎకరాల్లో పంట వేయలేదన్నారు. వేసిన పంటలకు నీరు అందక మూడొంతులు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, పల్నాడు, కృష్ణా, డెల్టా,గోదావరి జిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయన్నారు. రాయలసీమలో 18లక్షల ఎకరాల్లో సాగు కావాల్సి ఉన్న వేరు శనగ, పంట ఈఏడాది కేవలం 7లక్షల ఎకరాల్లోనే సాగైందని తెలిపారు. 679మండలాలకు గానూ, 393 మండలాల్లో కరవు ఏర్పడిందన్నారు. కరవు వల్ల కర్ణాటకలో రూ.30వేల కోట్ల నష్టం వచ్చిందని అక్కడి ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు పంపగా, రాష్ట్రంలో కనీసం కరవు మండలాలను ప్రకటిం చలేదని అన్నారు. రాష్ట్రంలో గోదావరి జిల్లాల్లోనూ సాగునీటి ఎద్దడి ఉందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతు సమస్యలపై నవంబర్ నెలలో స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రణాళిక రూపకల్పన చేయటం జరిగిందని తెలిపారు. ఈ సమావే శంలో మాజీ మంత్రులు పుల్లారావు, సోమిరెడ్డి, దేవినేని ఉమా,మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# నా అంతానికి జరుగుతున్న కుట్ర

≫ సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇటీవల ఆయన రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగించింది.ఆ సందర్భంలో చంద్రబాబుతో ఏసీబీ న్యాయమూర్తి హిమబిందు వర్చువల్‌గా మాట్లాడారు.ఆయన జైలులో తన భద్రతకు ముప్పు ఉందని, ప్రాణ హాని ఉందని న్యాయమూర్తికి ఫిర్యాదు చేసారు. దాంతో ఆయన అభియోగాలను లిఖిత పూర్వకంగా రాసి తనకు జైలు అధికారుల ద్వారా పంపాలని ఆమె చంద్రబాబును కోరారు. లేఖ రాసేందుకు చేర్చేందుకు జైలు అధికారులు స్వయంగా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయమూర్తి ఆదేశాలకు అనుగుణంగా లిఖిత పూర్వకంగా చంద్రబాబు లేఖ పంపారు. తన భద్రత, తనపై ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ న్యాయమూర్తికి 3 పేజీల లేఖలో పలు విషయాలు, ఉదాహరణలతో సహా రాశారు. ఈ నెల 25న రాసిన లేఖను జైలు అధికారుల ద్వారా జడ్జికి పంపారు. తనను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్రపన్నుతున్నారని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్రపై తూర్పు గోదావరి జిల్లా ఎస్పీకి కూడా లేఖ వచ్చిందని స్పష్టం చేసారు.అయితే ఆ లేఖపై ఇప్పటివరకు పోలీసు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టలేదన్నారు. వాస్తవానికి తమ పార్టీ వర్గాలు,ఇతరత్రా అందిన సమాచారాన్ని అనుసరించి తనను చంపేందుకు రూ.కోట్లు చేతులు మారినట్లు తెలిసిందని తెలిపారు. 'నేను జైలుకు వచ్చినపుడు అనధికారికంగా వీడియోలు ఫొటోలు తీశారు. ఆ ఫుటేజీ తీసేందుకే ఈ తరహా వీడియో ఫుటేజీని రిలీజ్ చేశారు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయి. భద్రతపై నా భయాలను గాలికొదిలేశారు' అంటూ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. నా ప్రాణాలకు హాని ఉందని ఎస్పీకి అజ్ఞాత వ్యక్తుల ద్వారా లేఖ వచ్చింది. వామపక్ష తీవ్రవాదులు నా హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు లేఖలో ఉందని తమకు సమాచారం ఉందన్నారు. అజ్ఞాత లేఖను పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదు,కనీసం ఎలాంటి విచారణ చేయలేదు. అనుకోని ఘటన నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జైల్లో డ్రగ్స్ కేసు నిందితుడు పెన్ కెమెరాతో తిరుగుతున్నాడు. ఆ ఖైదీ జైలు లోపల ఫొటోలు తీస్తున్నాడు. ఈ నెల 6న జైలు ప్రధాన ద్వారం మీదుగా డ్రోన్ ఎగురవేశారు. నాతోపాటు నా కుటుంబ సభ్యులకు కూడా ప్రమాదం పొంచి ఉంది. జైలుపై డ్రోన్ ఎగురవేసింది రాజకీయపక్షాల వారేనని అనుమానం వ్యక్తంచేసారు. ఈ విషయంపై పోలీసులు చర్యలుతీసుకోలేదు. డ్రోన్ ఘటన ప్రధాన సూత్రధారి ఎవరో గుర్తించలేదు. ఇది జైలు అధికారుల నిస్సహాయతకు నిదర్శనం. కొందరు గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరారు. గార్డెనింగ్ విధుల్లోని ఖైదీలు వాటిని పట్టుకున్నారు. రాజమహేంద్రవరం జైల్లో మొత్తం 2200 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 750 మంది డ్రగ్స్ కేసు నిందితులు. కొంతమంది ఖైదీల వల్ల నా భద్రతకు తీవ్ర ముప్పుపొంచి ఉంది. జడ్‌ప్లస్ కేటగిరి రక్షణలో ఉన్న నా భద్రతకు ఇది తీవ్రమైన ముప్పు అని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబు తమకు పంపిన లేఖపై ఏసీబీ న్యాయమూర్తి హిమబిందు తక్షణం స్పందించారంటున్నారు. ఈ వ్యవహారంపై తనకు నివేదిక కావాలని న్యాయమూర్తి కోరారు. జైలు అధికారులు, సీఐడీ అధికారులు, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీని విచారణ చేసి వివరాలు తక్షణ ప్రాతిపదికన పంపాలని కోరినట్లు సమాచారం. ఇదే సందర్భంలో చంద్రబాబు లేఖలోని పలు ఆరోపణలపై రాజమండ్రి జైలు అధికారులు, సీఐడీ, తూర్పుగోదావరి జిల్లా పోలీసులు ఏసీబీ న్యాయమూర్తికి పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను ఇచ్చినట్లు తెలుస్తోంది.

# చంద్రబాబు భద్రతపై అప్రమత్తంగా ఉన్నాం

## జైళ్లశాఖ డిఐజి రవికిరణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** చంద్రబాబు సెక్యూరిటీపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని 24 గంటలూ సెక్యూరిటీతో పాటు అడిషనల్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ నడుస్తుందని జైళ్ళ శాఖ డీఐజీ రవికిరణ్ తెలిపారు. జైలు చుట్టూ ఐదు వాచ్‌టవర్స్ ఉన్నాయని, బీపీఓ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ జరుగుతుందన్నారు. ప్రతి గంటకోమారు గార్డ్ సెర్చ్ చేస్తున్నామన్నారు. ఎస్పీతో మాట్లాడి ప్రత్యేకంగా సెంట్రల్ పోలీస్ లైన్ టీముతో జైలు చుట్టు పక్కలా వాచింగ్ నడుస్తుందని ఈనెల 22వ తేదీన జైలు వాటర్ ట్యాంక్ వైపు ఒక డ్రోన్ తిరిగిందని నార్త్ ఈస్ట్ వాచ్‌టవర్ గార్డు నుంచి మాకు సమాచారం వచ్చిందని, క్లోజ్డ్ జైలు వైపు ఆ డ్రోన్ రాలేదన్నారు. దీనిపై మేం జైళ్ళ శాఖ నుంచి అధికారికంగానే సమీప పోలీస్‌స్టేషన్‌కు కమ్యూనికేషన్ అందించామని ఆ తర్వాత మా జైల్‌పై ఎలాంటి డ్రోన్స్ రాకపోకలు జరగలేదని తెలిపారు. మావోల పేరుతో వచ్చిన లేఖ వరిజినల్ కాదని, అది నకిలీ లేఖగా గుర్తించామని చంద్రబాబుకు సంబంధించిన బెదిరింపు లేఖ ఫేక్ అని విచారణలో తేలిందన్నారు. జైలు నుంచి చంద్రబాబు రాశారంటూ బయటకొచ్చిన లెటర్‌కు జైలు అధికారుల అటెస్టేషన్ చేయలేదని జైల్లోకి వచ్చే ప్రతీ ఖైదీని పూర్తిగా తనిఖీ చేశాకనే లోపలికి అనుమతిస్తామని శ్రీనివాస్ అనే ఖైదీని రిమాండ్‌కు తెచ్చినప్పుడు ఆయన వద్ద ఒక బటన్ కెమెరా ఉన్నట్లు గుర్తించామని వెంటనే దాన్ని స్వాధీనం చేసుకుని తనిఖీ చేయగా అందులో ఎలాంటి జైల్ ఫుటేజీ లేదని అతని ఫ్యామిలీ ఫోటోస్ రెండు ఉన్నాయన్నారు. మేం స్వాధీనం చేసుకున్న కెమెరాను కూడా పోలీసు వారికి అప్పగించామని దాన్ని రిమాండ్ ఖైదీ ఎందుకు తెచ్చారనే విషయంపై దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు వచ్చిన దగ్గర్నుంచీ ఈ రోజు వరకూ గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరిన దాఖలాల్లేవన్నారు. అది ఎప్పటికీ జరిగే అవకాశం లేదని చంద్రబాబు కుడి కంటి కేటరాక్ట్ ఆపరేషన్‌కు సంబంధించి రాజమండ్రి జీజీహెచ్ వైద్యులను సంప్రదించామని వారు పరీక్షలు చేశారన్నారు. చంద్రబాబుకు ఇమ్మెచ్యూర్ కేటరాక్ట్ ఉన్నట్టు వైద్యులు గుర్తించారన్నారు. కొంత సమయం తర్వాతైనా ఆపరేషన్ చేయించుకోవచ్చునని వైద్యులు సూచించారన్నారు. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి మేము ఎలాంటి తప్పుడు రిపోర్టు బయటకు ఇవ్వలేదని ఆయన ఆరోగ్య నివేదికలను ఎప్పటికప్పుడు కోర్టుకు సమర్పిస్తున్నామని జైల్లో భద్రతకు సంబంధించి స్నేహా బ్యారెక్‌లో చంద్రబాబును ఏ రూమ్‌లో ఉంచామన్న విషయం బయటకు వెల్లడించామని జైల్లో చంద్రబాబును ఫోటో తీసిన వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఇప్పటికే విచారణ కొనసాగుతుందన్నారు. చంద్రబాబు తనకు గతంలో ఉన్న ఎలర్జీల గురించి ప్రభుత్వ వైద్యులకు చెప్పారన్నారు. దీనికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు రెండు లెటర్లు కూడా రాశామని చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి వ్యక్తిగత వైద్యున్ని సంప్రదించి ఎలాంటి చికిత్స అవసరమో సజేషన్ ఇవ్వాలని భువనేశ్వరి గారికి కూడా తెలియజేశామన్నారు. ఇదే విషయాన్ని కోర్టుకూ తెలియపరిచామని డీఐజీ రవికిరణ్ తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైలు బయట వైపు 24 గంటల పాటూ డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో పకడ్బందీగా వాచ్ జరుగుతుందని రాజమండ్రిఎస్పి జగదీష్ తెలిపారు. జైలు చుట్టుపక్కల అన్నివైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంటిన్యూస్ మానిటరింగ్ జరుగుతుందని మావొయిస్టు లేఖ అనే దానిపై పూర్తిగా లోతైన విచారణ చేయించామన్నారు. అది ఫేక్ లెటర్ అని గుర్తించామని చెప్పారు.

# హైకోర్టు విచారణ

≫ హైకోర్టు ప్రకటించింది.అయితే చంద్రబాబు న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 19న హైకోర్టు వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంది.ఈ పిటీషన్‌పై విచారణను వెకేషన్ బెంచ్ ముందుకువాయిదా వేసింది.ఇదే కోర్టు చంద్రబాబు వైద్య,ఆరోగ్య పరీక్షల నివేదికలను అందించాలని సూచించింది. అయితే ఈ పిటిషన్‌పై నాట్ బీఫోర్‌మీ అంటూ న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ నుంచి తప్పుకున్నారు. ఈ కేసు మరో బెంచి వెళ్ళే విషయంపై స్పష్టత రావాల్సివుంది. స్కిల్ స్కామ్‌లో గతనెల 9వ తేదీన సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసింది.ఆయన ఈ కేసులో ఏసీబీ విజయవాడకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఆ కోర్టు జామీను మంజూరు చేయలేదు.దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.



శుక్రవారం చెన్నైలోని ఇండియన్ మారిటైమ్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# విశ్వనగరాలుగా విజయవాడ,విశాఖ

≫ తం చేయాలన్నారు. ఇక్కడ కన్వెన్షన్ సెంటర్,గ్రీనరీ పనులను వేగవంతం చేయాలన్నారు. విమానాశ్రయానికి వెళ్ళే మార్గం వెంటబడి సుందరీకరణ,ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.కృష్ణానది వెంబడి నిర్మించిన రక్షణగోడ వద్ద సుందరీకరణ చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కుడా నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలన్నారు,.ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్, ఎస్‌టీపీ నిర్వహణ, పారిశుద్ధ్యం కోసం తెస్తున్న అత్యాధునిక యంత్రాలను సద్వినియోగం చేయాలన్నారు.విజయవాడలో కాల్వలు,వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అత్యాధునిక యంత్రాలను దీని కోసం వినియోగించాలన్నారు. నగరం అందాలను మెరుగుపర్చేలా ఉంచాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచర ణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎంఆదేశించారు.విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. నగరాలు,పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవో వర్లును,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్ షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపంచాయతీ, పురపాలక,నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పించేందు కోసమే ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకునివస్తోందన్నారు.మంచినీటి,అంతర్గత రహదారులు,మురుగునీటి పారుదల తదితర వ్యవస్థల్లో అత్యంత ప్రయోజనకరమైన మార్పులను తెస్తామని స్పష్టం చేసారు.రాజమండ్రి నగర పాలకసంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు.కంబాల చెరువు సహా వివిధ ప్రాంతాల్లో సుందరీకరణ పనులను పూర్తి చేయాలన్నారు.రాజమండ్రి హేవ్‌లాక్ బ్రిడ్జ సుందరీకరణ విషయంలోను,ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలన్నారు.వరదల కారణంగా నెల్లూరు మునిగిపోయే పరిస్థితులు రాకుండా రక్షణగోడ నిర్మాణం పనులను వేగంగా ముందుకు తీసుకుని వెళ్ళాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని పుర,నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు. విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు.ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేదించినందున,క్లాత్ వైపు దృష్టి మళ్ళించడానికి ఆర్థిక వనరుల సమకూర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు,జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోషియేషన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా టిడ్కో ఇళ్ళ నిర్వహణ చేయలన్నారు. రాష్ట్ర నగర ,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆది మూలపు సరేష్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహ ర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పురుష ఓటర్లే అధికం

≫ బితాను అనుసరించి రాష్ట్రంలో మొత్తం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నారు.వారిలో మహిళా ఓటర్లు 2,03,85,851 మంది ఉన్నారు. పురుష ఓటర్లు 1,98,31,791మంది ఉన్నారు.సర్వీసు ఓటర్లు 68,158 మంది ఉన్నారు.ముసాయిదా జాబితాలోని అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేదీ డిసెంబరు9గా నిర్ణయించారు. 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తారు.2023 జనవరి 5వ తేది తరువాత ఓటర్లుగా నమోదైన వారి సంఖ్య 15,84,789 మంది,వారిలో 18-19 సంవత్సరాల నడుమ కొత్త ఓటర్ల సంఖ్య 2,88,155 మంది.ముసాయిదా జాబితా ప్రకటించే నాటికి తొలిగించిన ఓట్లు 13,48,203గా ఉన్నాయి.ఇందులో మృతి చెందిన ఓటర్ల సంఖ్య 7,10,000,ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్లు 5,78,625,పునారావృతమైన ఓటర్లు సంఖ్య 81,185,రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,165.అనంతపురం జిల్లాల అత్యధికంగా 19,79,775 మంది ఓటర్లు.,అత ్యల్పంగా అల్లూరి జిల్లాలో 7,40,857 మంది ఓటర్లు, ఉనా న్నరు.2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్టు 30 వరకు అన్ని స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఇసీ వెల్లడించింది.21,18,940 ఓట్ల తొలిగింపు ప్రక్రియను పునః సమీక్షించారు.ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లుతో 2,51,767 ఓట్లు గుర్తించినట్లు ఈసీ స్పష్టం చేసింది.1,57,939 ఇళ్ళలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు నమోదైనట్లు గుర్తించారు. ప్రత్యేక డ్రైవ్‌చేపట్టి జీరో డోర్ నెంబర్లలో నమోదైన ఓటర్లను 66,740కి కుదించామని ఇసి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.10మంది ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న ఇళ్లను కూడా తనిఖీ చేసి,దానిని 71,581కి తగ్గించినట్లు వెల్లడి చేసారు. 2023 సెప్టెంబరు 18వ తేదీ నుంచి ఓటర్ల జాబితా ప్రక్రియను ఫ్రీజింగ్ పెట్టడం వల్ల తనిఖీ ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు.

## తెలంగాణలో మరో ఇద్దరు

# అధికారులపై ఇసి బదలీ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్27:** రాష్ట్రంలో ఎన్నికల వేడి ఊపందుకుంది. ఎన్నికల నోటిఫికేషన్ ఖరారు సమయం సమీపిస్తున్న వేళ... రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు అః ల భారత సర్వీసు అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే కింది అధికారులకు బాధ్యతలు అప్పగించాలని... అదే విధంగా జిఏడీ శాఖలో రిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారి గోపి, ఐపిఎస్ అధికారి సుబ్బారాయును సిఎస్ ఆదేశించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఇరువురు అధికారులను ఈసీ బదిలీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 28-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
పౌర్ణమి రా.1.53, రేవతి ఉ.7.31,
అశ్వని తె.5.54,
వ.రా.2.10-3.39
శుభసమయం ఉ.10.45-11.30, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంక్ రుణాల విషయంలో సాంకేతికపరమైన లోపాలు చోటుచేసుకుంటాయి.

**వృషభం:** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు.

**మిథునం:** ఉన్నతాధికారులతో జరిపే చర్చల వలన లాభపడతారు. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** స్వయంకృతాపరాధాలు పదేపదే చోటుచేసుకోవడం వలన ఇబ్బందులను ఎదుర్కొంటారు.

**సింహం:** ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి. గుడ్‌విల్‌ని రుజువు చేసుకోగలుగుతారు.

**కన్య:** పారిశ్రామిక, కళా,రాజకీయ రంగాలలోని వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల:** ఉచిత సలహాలు ఇచ్చేవారు అధికంగా ఉంటారు. వివాదస్పద అంశాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** మీరు చేసే ప్రయత్నాలు సానుకూలపడతాయి. నిర్మోహమాటమైన వైఖరిని కనబరుస్తారు.

**ధనుస్సు:** మీ అంతరంగిక భావాలను ఇతరులు గ్రహించకుండా జాగ్రత్తపడతారు.

**మకరం:** ఉన్నతస్థానంలోని వారి నుండి వాగ్దానాలను తీసుకుంటారు. వస్తు లాభం.

**కుంభం:** అతిముఖ్యమని భావించిన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది.

**మీనం:** న్యాయపరమైన అంశాలను అనకూలంగా మార్చుకోవడానికి సంప్రదింపులు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో॥, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:27/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 928247
2nd Prize Rs.7000/- 09933
3rd Prize Rs.3500/-
08273 11427 29055 38196 38685
44558 58053 60718 78599 87403
4th Prize Rs.200/-
1296 2023 3603 4036 4573 4852 6456
7508 8560 8982
5th Prize Rs.100/-
1092 3071 5520 5569 6817 7016 7143
7567 8822 9243
6th Prize Rs.50/-
0243 1718 3314 4554 6520 7718 9062
0460 1724 3411 4557 6604 7754 9090
0577 1731 3418 4623 6747 7814 9120
0711 1800 3427 4652 6896 7818 9513
0725 1814 3666 4841 6904 8013 9516
0766 1847 3670 5239 6943 8059 9564
0777 1932 3738 5485 7023 8073 9572
0918 2141 3757 5698 7032 8154 9736
1060 2429 3788 5851 7216 8179 9737
1083 2450 3952 5868 7229 8323 9814
1129 2688 4057 5902 7235 8529
1435 2733 4100 6085 7237 8588
1443 2786 4211 6244 7261 8672
1516 3226 4315 6298 7633 8797
1682 3297 4453 6483 7709 9027

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 731450
2nd Prize Rs.7000/- 57953
3rd Prize Rs.3500/-
00438 02396 19417 21369 22419
37032 74453 78356 85076 95971
4th Prize Rs.200/-
1999 3217 3540 4144 5296 6954 7240
8311 8494 8640
5th Prize Rs.100/-
1908 2128 2144 2431 2609 5480 6441
6763 7307 8091
6th Prize Rs.50/-
0001 1794 2973 5066 6644 7941 9238
0179 1847 3028 5160 6760 8059 9343
0219 1892 3319 5234 6845 8140 9373
0420 2040 3556 5248 6894 8209 9431
0430 2113 3564 5307 7102 8264 9449
0475 2200 3761 5467 7116 8274 9510
0812 2338 3854 5544 7169 8485 9563
0887 2448 4185 5743 7224 8524 9787
0980 2538 4400 5819 7282 8755 9952
1013 2622 4529 5831 7313 8832 9997
1325 2688 4538 5953 7625 8857
1418 2787 4564 6217 7695 8913
1526 2821 4766 6467 7759 9021
1600 2852 4778 6494 7898 9118
1624 2878 4877 6527 7928 9189

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:27/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 285194
2nd Prize Rs.7000/- 86700
3rd Prize Rs.3500/-
00099 02316 04638 09525 18445
20835 27427 59814 66721 84960
4th Prize Rs.200/-
0971 2379 2731 2894 3044 5105 6192
6395 6726 7726
5th Prize Rs.100/-
1013 2221 4198 4864 5415 5427 5517
7510 9007 9015
6th Prize Rs.50/-
0009 1382 3024 4954 6072 7391 8838
0117 1409 3025 4979 6238 7588 8845
0318 1537 3138 5257 6362 7601 8910
0454 1739 3214 5339 6408 7662 9023
0500 1821 3366 5362 6618 7708 9061
0614 1847 3369 5364 6640 7805 9292
0779 2045 3415 5378 6679 7981 9675
0955 2061 3749 5424 6695 8026 9768
1054 2182 3843 5440 6747 8141 9901
1141 2355 4013 5672 6857 8196 9995
1190 2560 4254 5774 6896 8263
1218 2689 4409 5960 6917 8473
1221 2703 4657 5976 7154 8495
1366 2745 4927 5979 7183 8595
1369 2924 4940 5994 7348 8677

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 541823
2nd Prize Rs.7000/- 11063
3rd Prize Rs.3500/-
00722 01856 04295 11993 33803
45774 78203 80574 93122 96522
4th Prize Rs.200/-
1654 3060 3662 3945 5457 5487 6631
7220 7914 9604
5th Prize Rs.100/-
0084 3103 3428 3693 4984 5205 8589
9693 9766 9951
6th Prize Rs.50/-
0005 1504 3381 5580 6856 7923 9303
0013 1869 3766 5662 6977 8096 9397
0044 1883 3837 5875 7084 8197 9413
0062 1992 4006 5919 7273 8220 9558
0094 2036 4084 6005 7276 8416 9653
0113 2088 4402 6140 7348 8550 9657
0346 2146 4683 6398 7361 8641 9709
0373 2171 4719 6441 7364 8673 9802
0478 2242 4820 6482 7526 8681 9897
0513 2832 4915 6512 7629 8778 9937
0927 2930 5020 6603 7682 8859
1266 2943 5087 6700 7733 8949
1300 2949 5126 6722 7868 9119
1399 2950 5502 6762 7872 9122
1478 2986 5545 6838 7916 9195

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:27/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 559711
2nd Prize Rs.7000/- 06031
3rd Prize Rs.3500/-
00723 01213 09991 10272 15191
26524 56808 58809 74412 78821
4th Prize Rs.200/-
2078 2580 3506 5055 5071 6644 7051
7551 7745 9609
5th Prize Rs.100/-
0765 1273 1832 2417 5525 5622 5691
6156 6793 6892
6th Prize Rs.50/-
0020 0990 2309 4211 5731 7323 8638
0147 1057 2606 4212 5738 7422 9035
0162 1089 2873 4328 5768 7469 9048
0231 1225 3037 4419 5976 7609 9266
0494 1254 3050 4938 6070 7741 9305
0602 1318 3072 4971 6132 7784 9448
0642 1319 3085 5034 6375 7804 9450
0787 1673 3195 5039 6519 7847 9482
0790 1753 3250 5072 6546 7853 9841
0792 1963 3256 5147 6648 7876 9903
0810 1982 3342 5230 6690 8007
0819 1992 3530 5294 6839 8427
0838 2049 3674 5339 6882 8500
0886 2064 3862 5340 6893 8513
0933 2250 4051 5392 7299 8632

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 214949
2nd Prize Rs.7000/- 21948
3rd Prize Rs.3500/-
33100 34484 35531 50152 53148
56164 62591 66001 89778 99279
4th Prize Rs.200/-
0969 1014 2090 2192 3259 3294 5954
8624 9096 9280
5th Prize Rs.100/-
0074 2457 2793 5182 5721 6289 6554
7964 8183 9021
6th Prize Rs.50/-
0158 1831 3332 4471 5730 7192 8383
0345 1909 3434 4512 5832 7281 8853
0416 2062 3566 4957 5984 7322 8973
0767 2085 3693 4965 6274 7335 8996
0849 2125 3777 5001 6312 7357 9268
0888 2226 3834 5185 6406 7367 9339
0890 2431 3879 5203 6437 7621 9385
0932 2474 4077 5253 6533 7685 9457
0972 2642 4091 5314 6604 7752 9812
1033 2645 4147 5379 6637 7837 9964
1151 2829 4178 5418 6696 7851
1333 2850 4245 5473 6947 8046
1385 3124 4260 5553 7041 8211
1462 3206 4308 5647 7051 8263
1798 3233 4417 5686 7099 8344

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:27/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 995909
2nd Prize Rs.7000/- 56584
3rd Prize Rs.3500/-
01886 03293 10227 56830 57089
64481 68590 81048 82072 90668
4th Prize Rs.200/-
1665 1811 2261 3821 3987 4534 5439
6929 7081 8523
5th Prize Rs.100/-
0532 2555 3675 4245 4971 5742 6103
6287 7589 9677
6th Prize Rs.50/-
0176 2023 3489 4950 5934 7051 9048
0372 2091 3524 5157 5956 7360 9221
0484 2283 3737 5232 6022 7452 9232
0849 2338 3913 5251 6094 7557 9273
0934 2380 4007 5408 6227 7643 9301
0965 2972 4107 5444 6250 7658 9302
0973 3085 4122 5468 6518 8060 9638
1012 3089 4151 5571 6562 8131 9668
1139 3125 4410 5599 6606 8191 9841
1239 3153 4605 5723 6616 8380 9952
1352 3164 4628 5747 6801 8427
1362 3203 4647 5864 6823 8505
1504 3218 4669 5872 6833 8812
1834 3294 4858 5908 6852 8839
1964 3376 4919 5933 6906 8990

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 782366
2nd Prize Rs.7000/- 13508
3rd Prize Rs.3500/-
02725 07636 07985 31706 56521
56975 60136 64846 83062 83295
4th Prize Rs.200/-
0960 2162 4244 5020 6156 6632 7601
7675 8303 8359
5th Prize Rs.100/-
0663 1745 5045 5375 6726 7614 7701
7987 8526 9018
6th Prize Rs.50/-
0058 2025 2838 4748 5795 8261 9557
0541 2062 2841 4791 6077 8314 9621
0579 2336 3036 4817 6089 8568 9634
0781 2361 3080 4823 6245 8595 9659
0812 2383 3562 4852 6306 8648 9834
0903 2501 3676 4877 6420 8718 9861
1013 2509 3720 4929 6808 8887 9896
1181 2578 3794 4943 6838 8960 9916
1391 2630 3883 4962 6963 9156 9952
1572 2654 4058 4967 7009 9167 9967
1610 2657 4196 5052 7150 9348
1750 2675 4233 5058 7313 9356
1825 2706 4280 5099 7914 9412
1993 2791 4489 5366 7925 9421
2003 2811 4655 5367 8197 9496

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:27/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 725858
2nd Prize Rs.7000/- 43308
3rd Prize Rs.3500/-
08100 32073 36006 38851 39573
70763 72560 92609 96591 99743
4th Prize Rs.200/-
0773 1123 2254 4746 5882 5914 6919
7509 8246 9823
5th Prize Rs.100/-
1329 1621 1900 2266 2630 2662 4376
7468 7520 9125
6th Prize Rs.50/-
0158 1615 3543 4776 6251 7399 9124
0319 1649 3576 4837 6407 7407 9331
0742 1993 3657 4863 6574 7521 9465
0887 2046 3672 5032 6675 7549 9518
0937 2053 3703 5216 6773 8020 9527
0954 2375 3828 5410 6835 8022 9602
1078 2381 4179 5438 6867 8088 9749
1084 2749 4385 5572 7035 8202 9885
1270 2753 4455 5576 7047 8395 9889
1275 2943 4530 5625 7049 8400 9915
1289 3010 4556 5657 7094 8427
1306 3017 4565 5735 7182 8472
1379 3046 4686 5921 7228 8506
1410 3219 4734 5970 7365 8520
1599 3450 4760 6036 7376 8789

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 664582
2nd Prize Rs.7000/- 54135
3rd Prize Rs.3500/-
04781 09450 20037 28830 41850
45093 79884 83482 85966 99401
4th Prize Rs.200/-
0209 1173 2579 3125 3354 3896 4831
7958 9569 9955
5th Prize Rs.100/-
0446 0889 1009 2759 4025 4336 5662
5752 6369 6496
6th Prize Rs.50/-
0193 1697 3062 3967 5463 7050 8922
0214 2054 3072 3993 5552 7058 8990
0512 2080 3095 4254 5566 7074 9017
0594 2197 3173 4368 5570 7558 9335
0630 2217 3184 4379 5740 7577 9385
0690 2360 3189 4413 5761 7641 9624
0705 2375 3249 4463 5962 7797 9673
0806 2391 3300 4514 5981 7810 9867
0909 2402 3317 4531 6268 7947 9896
0969 2411 3363 4562 6328 8209 9908
1043 2478 3394 5051 6485 8216
1210 2827 3395 5065 6533 8580
1458 2834 3676 5075 6588 8610
1473 2961 3839 5291 6796 8643
1561 3032 3955 5426 6809 8868

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:27/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 494921
2nd Prize Rs.7000/- 83530
3rd Prize Rs.3500/-
26408 26536 37379 37749 48340
48930 59441 59627 61255 72880
4th Prize Rs.200/-
0630 1116 3528 4475 4594 6683 6998
9365 9667 9839
5th Prize Rs.100/-
0746 2393 3292 3605 6014 6047 6680
7398 8122 9802
6th Prize Rs.50/-
0007 0911 2575 4291 6057 7288 9131
0036 1119 2642 4304 6065 7560 9385
0090 1319 2668 4320 6082 7630 9503
0199 1391 2962 4552 6168 7676 9536
0247 1429 3123 4563 6409 7820 9558
0289 1637 3260 4780 6437 7959 9697
0393 1711 3308 5065 6687 8063 9742
0562 1982 3385 5115 6736 8199 9766
0572 2010 3641 5164 6802 8596 9810
0697 2064 3651 5274 6865 8639 9930
0699 2123 3701 5363 6878 8694
0704 2125 3861 5558 6951 8731
0736 2353 3971 5576 7036 8890
0739 2522 4096 5694 7050 8903
0844 2564 4238 6002 7214 9018

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 647892
2nd Prize Rs.7000/- 69333
3rd Prize Rs.3500/-
14156 25488 25866 36422 47448
58608 69971 71417 82480 93285
4th Prize Rs.200/-
3210 4025 4635 5414 5682 6690 7259
7495 8209 9290
5th Prize Rs.100/-
3177 3430 3636 3756 5130 7975 8243
8266 8764 9754
6th Prize Rs.50/-
0013 1945 3840 5187 7417 8531 9207
0212 1948 3958 5294 7470 8581 9214
0355 2060 3996 5304 7634 8616 9228
0365 2167 4019 5485 7665 8774 9316
0508 2325 4100 5774 7827 8839 9372
0596 2438 4170 5989 8013 8890 9443
0638 2521 4186 6021 8066 8905 9571
0725 2627 4382 6057 8076 8920 9860
0771 3086 4489 6080 8110 8966 9873
0807 3095 4662 6189 8115 8976 9986
0904 3332 4935 6203 8195 9044
1388 3470 4987 6207 8248 9057
1591 3474 5088 6604 8391 9082
1723 3597 5113 6784 8392 9141
1777 3641 5173 7289 8451 9171

# ప్రభుత్వం విద్య,వైద్యంపై దృష్టి సారించడం అభినందనీయం

## సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్27,ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించడం అబినందనీయం అని సిబిఐ మాజి జెడి లక్ష్మీనారాయణ వ్యాక్యనించారు. శ్రీశైలంప్రాజెక్టు సుండిపెంట కాలనీలో గల ప్రభుత్వ ప్రాజెక్టు హైస్కూల్ 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడకుల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శుక్రవారంనాడు శ్రీశైలంలోని జెడ్పిహెచ్ హైస్కూల్ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీజెడి లక్ష్మినారాయణమాట్లడుతూ ఏప్రభుత్వం అయితే విద్య,వైద్యంను పట్టించుకుంటున్నదో అప్రాంతంలోని ప్రజలు ఆనందంగా ఉంటారని అన్నారు.అదే విధంగా ఈ ప్రభుత్వ నాడు-నేడు కార్యక్రమం ఏదైతే ఉందో స్కూల్సలో చాల మార్పులు తీసుకురావడం జరిగిందని,నేను చదువుకున్న స్కూలు కూడా చాలా మార్పులు జరిగాయని అన్నారు.ఈ క్రమంలోనే పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం, రాగిజావా వంటివి కూడా ఇవ్వడం ఇటువంటి అన్ని పోషాకాహారాలను అందించడం అన్నది ప్రభుత్వం బాధ్యత అన్నారు.మనం సంపాదించింది అంతా మనదగ్గర ఉంటే మనం కూడా మన ఆర్థిక స్తోమత పెరుగుతుందని ప్రభుత్వ అలోచన అని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలను పిలిచి వారికి ఏవైతే ఆరోగ్య సమస్యలు ఉంటాయే వాటి నుండి వెలికితీసుకురావడం ఇటువంటి వన్ని ఈ ప్రభుత్వ కృషి చేయడం మనమందరం అభినందించ దగ్గ విషయం అన్నారు.కంప్యూటర్లో మీ నెంబర్ కొడితే మీ యొక్క ఆరోగ్య పరమైన హిస్టిరి అంతా బయటకు వస్తుందని టెక్నాలజీని ఉపయేగించుకోని చెస్తున్న ఓ అద్భుతమైన విషయం అన్నారు.ఎప్పుడైతే మనిషి ఆరోగ్యం బాగుటుండో అప్పుడు మనిషి ఆనందంగా ఉంటాడు. కాబట్టి వ్యక్తి అభివృద్ధి చేందాలంటే మొదట కావలసింది ఆరోగ్యం అటువంటి ఆరోగ్యంపైన ప్రధానంగా శ్రద్ధ వహించాలని వివరించారు.ఈక్రమంలోనే జగనన్న సురక్ష కార్యక్రమంకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నన్ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరిని కలుసుకోవడం ఇందులో బాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాజీ సిబిఐ జెడి లక్ష్మినారాయణను శాలువతో సత్కరించారు. అనంతరం జెడి లక్ష్మినారాయణ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆదికారి రవింద్రరెడ్డి,శ్రీశైలం పిహెచ్సి వైద్యులు సోమశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం శ్రీశైలంలో మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న జెడి లక్ష్మినారాయణ




## కాల్‌డేటా రికార్డుల కేసులో తీర్పు రిజర్వు

### చంద్రబాబు అరెస్టు సందర్భంలో సిఐడి అధికారుల కాల్‌డేటా కోరిన ఆయన న్యాయవాదులు

విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:విపక్షనేత చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో నిందితునిగా అరెస్ట్ చేసిన సందర్భంలో సీఐడీ అధికారుల కాల్‌డేటా రికార్డులు ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ నెల 31న తీర్పు ఇవ్వనున్నట్లు ఏసీబీ కోర్టు వెల్లడించింది. చంద్రబాబును అరెస్ట్ చేసే సమయానికి ముందు సీఐడీ అధికారులు పలువుర్ని ఫోన్ ద్వారా సంప్రదించారని ఆయన తరపు న్యాయవాదులు పైపిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఎదుట ప్రస్తావించారు.ఆ వివరాలు తెలిస్తే అరెస్ట్‌లో కీలక విషయాలు బయటపడతాయని చంద్రబాబు తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు.ఈ వాదనలు వ్యవస్థలను అవమాన పర్చే దుశ్చర్యలని సీఐడీ తరపు న్యాయవాది ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రతివాదన చేసారు.నిందితుడిని అరెస్ట్ చేసే సందర్భంలో విభాగపరంగా సీఐడీ అధికారులు అనేకమంది అధికారిక యంత్రాంగంతో మాట్లాడి ఉండవచ్చునన్నారు. విచారణాధికారులు తమ నేరాన్వేషణంశాలు విధిగాకోర్టుకు నివేదిస్తారన్నారు.ఈలోగా అధికారులసత్యశీలతను చంద్రబాబు న్యాయవాదులు శంకించడంసరికాదన్నారు.గురువారంఈకేసును శుక్రవారానికి ఏసీబీ కోర్టువాయిదా వేసింది. ఏసీబీ న్యాయమూర్తి కేసులో వాదనలు ముగిసినట్లు ప్రకటించారు. తీర్పును రిజర్వు చేసామని ఈ నెల 31 వెల్లడిస్తామని స్పష్టం చేసారు.

# 'స్కిల్' బోగస్ కేసుగా సిఐడి విచారణలోనే తేలింది



### రూపాయి సొమ్ము చంద్రబాబుకు గానీ, లోకేష్‌కు గానీ చేరినట్టు నిరూపించలేని సిఐడి

### చంద్రబాబును జైలుకి పంపి 50రోజులైనా ఎలాంటి ఆధారం చూపలేకపోయారు

### మీడియా సమావేశంలో టిడిపినేత నరేంద్ర ధ్వజం

అమరావతి, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ కళ్లల్లో ఆనందం కోసం చంద్రబాబును జైలుకు పంపిన సిఐడి, పైసా అవినీతి నిరూపించలేని దుస్థితిలో , చివరకు టిడిపికి కార్యకర్తలు చెల్లించే సభ్యత్వ రుసుమును అవినీతి సొమ్ముగా చూపుతోందని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు బోగస్‌కేసు అని సిఐడి విచారణతో తేలిపోయిందన్నారు. జగన్ ఆదేశాల ప్రకారం నడుచుకున్న సిఐడి చివరకు ఒక గాసిప్ ఏజెన్సీగా నిలిచిందన్నారు. టిడిపి సభ్యత్వం పొందటానికి కార్యకర్తలు చెల్లించే రుసుము, కార్యకర్తలు,వారి కుటుంబాలను ఆదుకోవటానికి పార్టీ అందించే ప్రతిరూపాయి మొత్తం పారదర్శకమే అని అన్నారు. కార్యకర్తలు, పార్టీ మధ్యజరిగే ప్రతి చెల్లింపు వివరాలు ఎప్పటికపుడు తెలుగుదేశం పార్టీ ఇన్‌కంటాక్స్ విభాగానికి తెలియజేస్తూనే ఉంటుందని చెప్పారు. నిన్నటి వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలే లేవన్న మంత్రులు, సదరు కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్ కుమార్‌రెడ్డి, నేడు శిక్షణా కేంద్రాలకు మంచి పరికరాలు, సాఫ్ట్‌వేర్ అందలేనటం వారి రెండునాల్కల ధోరణికి నిదర్శమని అన్నారు. చంద్రబాబుపై వైకాపా ప్రభుత్వం పెట్టించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు బోగస్ కేసు అని ప్రజలకు అర్ధమైందని అన్నారు. రూపాయి సొమ్ము టిడిపి అధినేతకు, లోకేష్‌కు, ఇతర నేతలకు వచ్చినట్టు జగన్‌రెడ్డిగానీ, అతని జేబు సంస్థ సిఐడిగానీ నిరూపించలేకపోయిందన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబుని అక్రమంగా తప్పుడు కేసులో ఇరికించి, అన్యాయంగా జైలుకు పంపారన్న టిడిపి వాదన నిజమని నిర్ధారణ అయ్యిందని నరేంద్ర స్పష్టంచేశారు. చంద్రబాబును అరెస్టు చేశాక, సాక్ష్యాధారాలు సేకరిస్తామని చెప్పిన సిఐడి, ఆయన్ని జైలుకు పంపి 50 రోజులైనా ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయిందన్నారు. సిఐడి స్వతంత్ర దర్యాప్తు సంస్థగా కాకుండా, ఒకగాసిప్ ఏజెన్సీగా నిలిచిందన్నారు. దర్యాప్తు సంస్థలు ఏవైనా సాక్ష్యాలు ఉన్నాక నిందితులను అరెస్టు చేస్తారని, కానీ రివర్స్ సిఎం రివర్స్ పాలనలో సిఐడి కూడా రివర్స్‌లో పనిచేస్తోందని దాని పనితీరుతో తేలి పోయిందన్నారు.

కేవలం జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటా నికి సిఐడి పరిధి దాటివ్యవహరించిందని అన్నారు. చంద్రబాబుకి బెయిల్ రాకుండా చేయటం కోసం జగన్ వ్యవస్థల్ని మేనేజ్‌చేస్తుంటే, సిఐడి సిఎంకి సహకరిస్తూ, న్యాయస్థానాల్ని తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

**సిఐడి దిగజారుడు తనానికి నిదర్శనం:** టిడిపికి కార్యకర్తలు స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాలను , సభ్యత్వం పొందటానికి చెల్లించిన రుసుమును ఆపార్టీకి వచ్చిన అవినీతి సొమ్ముగా జగన్ ప్రభుత్వం, సిఐడి చిత్రీకరించటం వాటి దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. 2014-15లో 52.94లక్షల మంది టిడిపి సభ్యత్వం తీసుకున్నారని, ఆ సభ్యత్వం పొందటానికి ఒక్కొక్కరు రూ.100 చొప్పున చెల్లిస్తే, తద్వారా పార్టీకి రూ.52.94 కోట్ల విరాళం వచ్చిందన్నారు. 2016-17లో 60.75 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం పొంది, రుసుముగా రూ.60.75కోట్లు పార్టీకి అందించారని తెలిపారు. 2018-19లో 43.23 లక్షల మంది సభ్యత్వం పొందితే, పార్టీ కి రూ.43.23 కోట్ల విరాళం అందిందని తెలిపారు. మొత్తంగా 2014-15 నుంచి 2018-19 వరకు చూస్తే కేవలం సభ్యత్వ రుసుముగానే రూ.159.8 కోట్లు పార్టీకి వచ్చాయన్నారు. కార్యకర్తలు ఇచ్చే సభ్యత్వ రుసుము, ఇతర విరాళాల కంటే పార్టీ తనను నమ్ముకున్న వారికి అందించే చేయూత, సంక్షేమం, ఆర్థికసాయమే ఎక్కువగా ఉందన్నారు. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకో వటం, వారి పిల్లలను చదివించటం, సభ్యత్వం పొంది మరణించిన వారికి బీమా ప్రీమియం అందించటం వంటి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీనేచూసుకుంటుందని అన్నారు.

2014-15 నుంచి 2018-19 వరకు టిడిపి కార్యకర్తలకు బీమా ప్రీమియంగా రూ.68.53 కోట్లను పార్టీనే బీమా సంస్థలకు చెల్లించిందన్నారు.. 2018-19లోనే రూ.16.2 కోట్లప్రీమియంగా చెల్లించిందన్నారు. ఓరియెంటల్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, న్యూ ఇండియా వంటి సంస్థలకే ఒక్కో కార్యకర్తకు రూ.2లక్షల చొప్పున దాదాపు చనిపోయిన 5 వేలమంది కుటుంబాలకు రూ.100 కోట్లను తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ రూపంలో అందించిందని నరేంద్ర వివరించారు. ఏ ఇన్సూరెన్స్ సంస్థ కూడా వివరాలు లేకుండా ఎలాంటి చెల్లింపులు చేయదని అన్నారు. టిడిపి కార్యకర్తలకు చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం వివరాలు కూడా బీమా సంస్థ వద్ద ఉన్నాయన్నారు.

కానీ జగన్ సర్కార్, సిఐడి తమపార్టీ కార్యకర్తల కష్టార్జితాన్ని అవినీతి సొమ్ముగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందన్నారు.



## మంచి ఎప్పటికైనా నిలుస్తుంది, నిజం తప్పక గెలుస్తుంది

### చంద్రబాబు చొరవతో టిసిఎల్ ఇక్కడ ఏర్పాటైందని తెలిసి గర్వపడ్డా: భువనేశ్వరి

అమరావతి, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: తన భర్త చంద్రబాబు అరెస్టుపై 'నిజం గెలవాలి' అని ప్రజలతో కలిసి పోరాడుతున్నానని, ఈక్రమంలో ఆయా ప్రాంతాలకు వెళ్లినపుడు జనం చూపుతున్న ఆదరణ, కురిపించే పేమ ఈ కష్ట సమయంలో మాకు ఎంతో ఊరటనిస్తోందని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మధ్యాహ్నం ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ప్రజలు ఇచ్చే మద్దతు ఎంతో ధైర్యాన్నిస్తోందని ఆమె పేర్కొన్నారు. తనను కలిసిన ప్రజలు చంద్రబాబు పాలనలో జరిగిన మంచి గురించి, నేటి రాక్షస పాలనలో పడు తున్న ఇబ్బందుల గురించి వివరించారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి కల్పించిన టిసిఎల్ సంస్థ ప్రతినిధులు కలిసి చంద్రబాబు చొరవతో ఈ సంస్థ ఇక్కడ ఏర్పాటు అయ్యిందని చెప్పినపుడు ఎంతో గర్వపడ్డానని పేర్కొన్నారు. ఇవన్నీ చూశాక మంచి ఎప్పటికైనా నిలుస్తుందని, నిజం తప్పక గెలుస్తుందని మరింత దృఢంగా చెప్పగలు గుతున్నానని భువనేశ్వరి ట్వీట్ చేశారు.

## కోడికత్తి కేసు విచారణ డిసెంబర్ 15కు వాయిదా

విశాఖ క్రైం-ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కోడి కత్తి కేసు విచారణను విశాఖ నగర ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు డిసెంబర్ 15కి వాయిదా వేసింది. నిందితుడు శ్రీనివాస్ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు అతడి తరపు న్యాయవాది కోర్డుకు వివరించారు. బెయిల్ పిటిషన్ పై వారం రోజుల్లో తీర్పు వస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తదుపరి విచారణను న్యాయ స్థానం వాయిదా వేసింది. ఇలాంటి కేసుల్లో ఐదేళ్ల శిక్ష పడటం తన జీవితంలో చూడలేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ తరపు న్యాయవాది సలీం మీడియాకు వెల్లడించారు.

## విశాఖ ఉక్కు కోసం 8న విద్యాసంస్థలు బంద్

విశాఖపట్నం, అక్టోబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి : విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నగరంలో శుక్రవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వివరాలను వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం 1000రోజులకు చేరుకున్న సందర్భంగా విద్యార్థి సంఘాలు బంద్‌చేయాలని నిర్ణయం తీసుకున్నాయ న్నారు. అదేవిధంగా కడప ఉక్కు కర్మాగారం ప్రారంభించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం మూడులక్షల కోట్ల విలువైన ఆస్తిని కేవలం 30వేలకోట్లకు అదానీకి విక్రయిం చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతున్నాయని ఆయన ఆగ్రహంవ్యక్తం చేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న శ్రీలంక రక్షణమంత్రి ప్రేమిత బండార

తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి: శ్రీలంకరక్షణ శాఖ సహాయమంత్రి ప్రేమిత బండార తెన్నకోన్ శుక్రవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయనతో బాటు ఎంఎల్‌సి బల్లి కల్యాణచక్రవర్తి దంపతులు కూడా స్వామివారి సేవలో పాల్గొన్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సామాజిక విప్లవం తీసుకొచ్చిన జగన్

### మరో 25యేళ్లు సిఎంగా జగన్మోహన్‌రెడ్డి: తిరుపతిలో సామాజిక సాధికారయాత్రలో విజయసాయి రెడ్డి



శుక్రవారం తిరుపతిలో జరిగిన సామాజిక సాధికారయాత్ర సభలో పాల్గొన్న ప్రజలు

తిరుపతి,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక విప్లవం తీసుకువచ్చారని, బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన పాలనాపరమైన సంస్కరణలు చరిత్ర సృష్టించాయని అన్నారు. ఇది సాధికారత బస్సు యాత్ర మాత్రమే కాదని, ఇది సాధికారత విప్లవయాత్ర అని అన్నారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పై చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం తిరుపతి నియోజకవర్గంలో సాగింది. ఉదయం బాలాజీకాలనీలోని పూలే విగ్రహం వద్దనుండి మొదలైన సామాజిక సాధికార బస్సుయాత్ర నగరంలోని పురవీధుల్లో సాగుతూ సాయంత్రం తిరు పతిలోని గ్రూప్‌థియేటర్స్ టిపి ఏరియా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభవద్దకు చేరింది. ఇక్కడ భారీ జనంతో సమావేశంలో రాజ్యసభ ఎంపి ,దక్షిణ కోస్తాజిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మైనార్టీ బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం గడచిన నాలుగున్నరేళ్ళలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తీసుకొచ్చిన పాలన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో జరగలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలు వైసిపితోనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిని చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మరో 25ఏళ్ళు సిఎంగా కొనసాగు తారని, ప్రజా సేవలో నిమగ్నమవుతారని అన్నారు. 14యేళ్ళు ముఖ్య మంత్రిగా ఉండి చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని, కేవలం నాలుగన్నరేళ్ళలో జగన్ ప్రజారంజక పాలనతో చరిత్ర సృష్టించారన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వస్తే జనం ఎలావస్తారోఈ రోజు తిరుపతిలో జరిగిన సామాజిక సాధికారత బస్సుయాత్రకు జనం ఎగబడ్డారన్నారు. అంతలా తిరు పతిలో ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. భూమ న కరుణా కర్‌రెడ్డి, భూమన అభినయ్ ప్రజల కోసం అం తలా ఎంతో శ్రమిస్తున్నారని అనడానికి ఈ జనస్పందన నిదర్శనమన్నారు. భూమన అభినయ్‌ను తిరుపతి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎంపి మార్గాని భరత్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురు మల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఉపమేయర్ అభినయ్ మాట్లాడుతూ సామాజిక సాధికర యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎలా స్పందన వస్తుందో తిరుపతిలో అంతటి స్పందన కనిపిస్తుందన్నారు. మళ్ళీజగనన్నకు ఓటేసి వన్స్‌మోర్ అందాంఅన్నారు. రాజ్యాధికారం ద్వారానే బడుగు, బలహీనవర్గాల ప్రజ లకు సామాజిక న్యాయం చేకూరుతుందని భావించి వారికి పదవులు ఇచ్చిన ఘనత జగన్‌దేనన్నారు. తిరుమలలో సన్నిధిగొల్ల వివాదం కూడా పరిష్కరించిన ఘనత కరుణాకర్‌రెడ్డి, జగన్‌దేనన్నారు.తిరుపతి శెట్టిపల్లిలో త్వరలోఐటికేంద్రాన్ని ఏర్పాటు చేయడంజరుగుతుందన్నారు. అందకే మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వేడుకుంటున్నానన్నారు. తిరుపతిలో సార్వత్రిక ఎన్నికల్లో 80వేలమంది వైసిపికి ఓట్లేస్తే నేడు 2.10లక్షల మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వంటి దుష్టశక్తుల వల్ల ప్రజ లకు ఒరిగేదేమీ లేదన్నారు. అర్హత ఉంటేనే నా బిడ్డకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.వెంకటేశ్వరస్వామి పాదాలచెంత సామాజిక బస్సు యాత్రను వైసిపి జైత్రయాత్రలా మలిచిన విజయ సాయిరెడ్డి అంటూ కరుణాకర్‌రెడ్డి కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యాప్రమాణాలు పెంపునకు టిటిడి విద్యాకానుక కిట్




తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి: ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో విద్యార్థులు మరింత ఉన్నతప్రమాణాలతో విద్యనభ్యసించేలా అవసరమైన విద్యాకానుకల కిట్‌లను పంపిణీచేయడం జరిగిందని టిటిడి జెఇఒ సదా భార్గవి తెలిపారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సహాయసహకారాలతో టిటిడి విద్యాసంస్థలు ప్రగతి పథంలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న విద్యాకానుకను స్ఫూర్తిగా తీసుకుని టిటిడి అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఈ విద్యాకానుకల వారికి ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని కోదండరామ స్వామి ఆంగ్లమా ధ్యమ ఉన్నత పాఠశాలలోవిద్యాకానుకలోగోను ఆవిష్కరించారు.2,327 మంది విద్యార్థులకు యూనిఫారమ్, నోటుపుస్తకాలు, బెల్టు,షూస్ ఉన్నాయని తెలిపారు.వచ్చే విద్యా సంవ త్సరం నుండి జూన్‌నెలలోనే ఈ విద్యాకానుకను విద్యా ర్థులకు అందజేస్తామని జెఇఒ సదాభార్గవి తెలిపారు . టిటిడి పాఠశాలల్లో మరింత విద్యాప్రమాణాలు పెం చేందుకు 'పేరెంట్స్ టీచర్స్' సమావేశాలు నిర్వహించాలని ప్రదానో పాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ డాక్టర్ ఎం. భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్

### శుభవార్త తెలిపిన ఎపిపిఎస్‌సి

విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ దివ్యాంగులకు శుభవార్త తెలిపింది.వారికి ఇప్పటికి ప్రభుత్వ ఉద్యోగవకాశాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివా ్యంగులకు ఇప్పటి వరకు 3శాతం రిజర్వేషన్ సదుపాయం మా త్రమే ఉంది.వారికి అదనంగా మరో శాతం రిజరే ్వషన్ కల్పిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వాగ్దానం చేసారు.అందుకు అనుగుణంగా మంత్రిమండలి,అసెంబ్లీ తీర్మానం చేసారు.గవర్నర్ ఆమోదం తరువాత దివా ్యంగులకు ప్రభుత్వ ఉదో ్యగాల్లో నాలుగుశాతం రిజర్వే షన్ కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉద్యోగ నియామకాలతో పాటు,పదోన్నతుల్లోను ఈ అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ఈ విషయాన్ని నేడు వెల్లడించారు.దీని వలన దివా ్యంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.సీఎం జగన్ పాదయాత్ర సందర్భంలో దివ్యాంగులకు రిజర్వేషన్‌ను పెంచుతామన్నారు.ఈ వాగ్దానం ఇప్పుడు అమలులోకి వచ్చింది. దీంతో సుదీర్ఘకాలం నుంచి పదోన్నత్తుల పరంగా ఇబ్బంది పడుతున్న పలువురు దివ్యాంగ ఉద్యోగులకు ప్రయోజనం జరుగుతుంది.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAMUNDRY | BADUGU ASHOK | 4586062 | 1 | 66758 | 16 |
| 2 | RAJAMUNDRY | CHEKKA SURYANARAYANA | 4371712 | 1 | 98899 | 21.3 |
| 3 | RAJAMUNDRY | MEESALA SATTIBABU | 4585486 | 1 | 116890.4 | 26 |
| 4 | RAJAMUNDRY | MOHAMMED ABDUL FAYAZ | 7655019 | 2 | 1878699.4 | 421 |
| 5 | RAJAMUNDRY | MOTURI SRI LAKSHMI SINDHU BHAVANI | 4209853 | 1 | 84351.28 | 19.1 |
| 6 | RAJAMUNDRY | VUDATHU VENKATA SATYA SURYA GOPALAKRISHNAKAMALNABHAM | 1553960 | 1 | 109392 | 220 |
| 7 | KAKKINADA | ANANTHPALLI VEERA KANAKA DRUGA KUMARA RAJA | 4576447 | 2 | 210950.58 | 48.1 |
| 8 | KAKKINADA | BOSUKONDA RADHAKRISHNA | 7347056 | 2 | 1844982.6 | 397.9 |
| 9 | KAKKINADA | CHALLA CHANDRA SHEKAR | 7564128 | 4 | 925730.12 | 200.7 |
| 10 | KAKKINADA | CHIKKAM DEVIKA RANI | 7664914 | 1 | 1009140 | 221.9 |
| 11 | KAKKINADA | CHINNI APPARAO | 7389238 | 2 | 283518.69 | 61.1 |
| 12 | KAKKINADA | DAMARAJU VENKATA KRISHNARAO | 7676743 | 2 | 324148.43 | 69.8 |
| 13 | KAKKINADA | GUNDUBELLI SRINU CHANDRA | 4585983 | 2 | 185642.59 | 40.6 |
| 14 | KAKKINADA | GUNNAM RAJASEKHAR | 7470363 | 3 | 93265.2 | 20.3 |
| 15 | KAKKINADA | KADHA KRISHNA | 7666903 | 1 | 328240 | 72 |
| 16 | KAKKINADA | KAKI APPAJI | 7461542 | 3 | 184431.48 | 39.7 |
| 17 | KAKKINADA | KANITI SOMALINGACHARI | 4584493 | 1 | 53380.69 | 11.7 |
| 18 | KAKKINADA | KASI SRINIVAS | 7395209 | 3 | 214894.5 | 46.4 |
| 19 | KAKKINADA | KAVULA RAJYALAKSHMI | 7674821 | 1 | 99619.72 | 21.5 |
| 20 | KAKKINADA | KODAMANCHILI VINEETHA | 7673258 | 1 | 227887.59 | 49 |
| 21 | KAKKINADA | KOULU NAGAMALLIKA | 7358962 | 1 | 581939.25 | 125.3 |
| 22 | KAKKINADA | MOHAMMED KHADAR SULTANA | 7673890 | 2 | 804621.74 | 173 |
| 23 | KAKKINADA | MUTHANGI RAMYA THEJA | 7476827 | 1 | 397777.79 | 85.4 |
| 24 | KAKKINADA | NARAPAREDDY RAMA JAGADESH | 7675445 | 1 | 366001.04 | 78.9 |
| 25 | KAKKINADA | PALIVELA INDIRA | 7541057 | 2 | 499752.89 | 109.6 |
| 26 | KAKKINADA | PALIVELA SURENDRA KUMAR | 7531526 | 1 | 116326.39 | 25.5 |
| 27 | KAKKINADA | PENKEY SIVAPRASAD | 7421793 | 1 | 270153.73 | 58.1 |
| 28 | KAKKINADA | POTTI PAVANI | 4548870 | 1 | 122544.71 | 26.4 |
| 29 | KAKKINADA | REVU DURGAPRASAD | 7469097 | 2 | 262246.09 | 56.2 |
| 30 | KAKKINADA | SALADI ASHOK | 4580217 | 2 | 230038.69 | 50.2 |
| 31 | KAKKINADA | SANGANI PEDDA RAJU | 7598170 | 4 | 634633.58 | 135.8 |
| 32 | KAKKINADA | SAYYAD BASHEERAMMA | 7573771 | 2 | 30920.13 | 6.9 |
| 33 | KAKKINADA | SILAM VIJAY | 4590213 | 1 | 82890.27 | 18 |
| 34 | KAKKINADA | SURAMPUDI SRINU | 7322134 | 3 | 427744.76 | 90.7 |
| 35 | KAKKINADA | SURAMPUDI CHINNARI | 7423071 | 1 | 468809.5 | 99.3 |
| 36 | KAKKINADA | UDDARAJU VENKATA SUBBARAJU | 7404644 | 1 | 1035091.4 | 223 |
| 37 | KAKKINADA | YELESWARAPU BHANU | 7669105 | 1 | 1026100.4 | 220.5 |
| 38 | RAMACHANDRAPURAM | ABBIREDDY SATYANARAYANA | 7393758 | 1 | 384928.36 | 82.9 |
| 39 | RAMACHANDRAPURAM | BANDARU DURGA VARALAKSHMI | 7415041 | 1 | 327439.2 | 70.6 |
| 40 | RAMACHANDRAPURAM | DONKA YESUBABU | 4431183 | 4 | 173249.45 | 37.4 |
| 41 | RAMACHANDRAPURAM | DWARAMPUDI SRIDEVI | 7404002 | 1 | 171192.44 | 36.8 |
| 42 | RAMACHANDRAPURAM | DWARAMPUDI VENKATA REDDY | 7401672 | 1 | 178380.21 | 38.4 |
| 43 | RAMACHANDRAPURAM | GARAGAPARTHY VEERA VENKATA SATYANARAYANA | 7502612 | 1 | 76289.4 | 16.6 |
| 44 | RAMACHANDRAPURAM | GUTTULA LAKSHMI | 7672936 | 3 | 288354.75 | 62.1 |
| 45 | RAMACHANDRAPURAM | JUTHUKA KRISHNA | 7400638 | 1 | 50942.24 | 11.1 |
| 46 | RAMACHANDRAPURAM | KADA SRINIVASARAO | 4440615 | 1 | 64400.96 | 14 |
| 47 | RAMACHANDRAPURAM | KOMMU BALAJI | 4594207 | 1 | 109432.95 | 23.7 |
| 48 | RAMACHANDRAPURAM | SABBELLA DHANALAKSHMI | 4592690 | 1 | 19993.92 | 4.4 |
| 49 | RAMACHANDRAPURAM | SINGULURI DEEPAK DURGA SAI KALYAN | 4595510 | 1 | 198986.78 | 44.9 |
| 50 | RAMACHANDRAPURAM | SRIKANTHAM RAVEENDRA | 7479346 | 1 | 270241.19 | 58.5 |
| 51 | PEDDAPURAM | ADAPA SAI SATYA RAJA | 4594465 | 1 | 100597.96 | 22 |
| 52 | PEDDAPURAM | AKULA DURGA PRASAD | 7479142 | 1 | 607783.27 | 141 |
| 53 | PEDDAPURAM | ALLAM CHINA VENKATRAO | 7448845 | 2 | 650030.27 | 140.5 |
| 54 | PEDDAPURAM | ALLAM DURGA PRASAD | 4546263 | 1 | 144409.35 | 31.6 |
| 55 | PEDDAPURAM | AMBATI MANGADEVI | 4443824 | 2 | 274312.37 | 59.2 |
| 56 | PEDDAPURAM | BARRI LOVA LAXMI | 4588096 | 3 | 233342.65 | 51.3 |
| 57 | PEDDAPURAM | BATHULA NAGESWARARAO | 4566531 | 2 | 142610.94 | 31.3 |
| 58 | PEDDAPURAM | CHADARAM S N RAVI KUMAR | 4348214 | 5 | 475269.72 | 103.9 |
| 59 | PEDDAPURAM | CHADARAM TULASI PADMAVATHI | 4589645 | 2 | 267388.31 | 57.7 |
| 60 | PEDDAPURAM | CHINTALA ANJI BABU | 4558759 | 3 | 308206.76 | 68.6 |
| 61 | PEDDAPURAM | CHODISETTI SATISH | 4587158 | 2 | 148966 | 35.9 |
| 62 | PEDDAPURAM | DULAPALLI SIVA | 4452757 | 2 | 317437.33 | 68.3 |
| 63 | PEDDAPURAM | GANDHAM KRISHNA KISHORE | 4555374 | 6 | 923768.1 | 223.8 |
| 64 | PEDDAPURAM | GODE LOVA SRINU PRASAD KUMAR | 7672790 | 3 | 408153.82 | 88.2 |
| 65 | PEDDAPURAM | JALLELLA RAMBABU | 4438976 | 1 | 26126.91 | 5.7 |
| 66 | PEDDAPURAM | KADA SIVA KRISHNA VEERA MANIKANTA | 4424261 | 1 | 158863.18 | 35.7 |
| 67 | PEDDAPURAM | KAPARAPU APPARAO | 7591036 | 1 | 94030.63 | 21.2 |
| 68 | PEDDAPURAM | KATOORI HARIBABU | 4432775 | 1 | 120137 | 27.2 |
| 69 | PEDDAPURAM | KAYALA NANI | 4419539 | 1 | 110840.86 | 25.2 |
| 70 | PEDDAPURAM | KONDEPUDI VEERA VENKATA LAKSHMI | 4587121 | 1 | 55716.5 | 12.2 |
| 71 | PEDDAPURAM | KOSANAM SRINUVAS | 4454104 | 1 | 105527.97 | 23.4 |
| 72 | PEDDAPURAM | KOTA VENKATARAMANA | 4342328 | 1 | 68267.13 | 15.5 |
| 73 | PEDDAPURAM | KUPPALA CHANDRASEKHAR | 4442565 | 1 | 135963.41 | 29.7 |
| 74 | PEDDAPURAM | MADABOYINA VEERA ARJUN | 4594525 | 1 | 140355.53 | 31.1 |
| 75 | PEDDAPURAM | MANDAPALLI DHANA LAXMI | 4441052 | 3 | 277419.01 | 60.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

EAST GODAVARI 28 October 2023

వార్త


శరీరం, మనస్సు, ఆత్మల
కూడికయే మానవత్వం.

-సత్యసాయి బాబా

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

ఒ ర్లిఒర్లి వారుపోతారు వందుకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒక పక్క అవినీతి అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులపై దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఆ మధ్య తెలంగాణలో కోటి రూపాయల లంచం తీసుకుంటూ ఒక ప్రభుత్వఉద్యోగి పట్టుబడి ఆ తర్వాత జైలులోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అయినా మరొకపక్క జంకుబొంకు లేకుండా కొందరు అధికారుల అవినీతి నిరాటంకంగా కొనసాగుతున్నది. గత రెండు, మూడు నెలలుగా తెలుగురాష్ట్రాల్లో ఏదోఒకచోట పట్టుబడుతూనే ఉన్నారు. ఈ దాడులు కానీ, కేసులు కానీ అవినీతిని ఆపలేకపోతున్నాయి. అంతకంతకు విస్తరిస్తూనే ఉన్నది. అవినీతికి పాల్పడేవారిసంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్పతగ్గడం లేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. మంత్రులు కూడా ఇందుకు మినహాయింపుకాదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారీ అవినీతి దేశానికి పెను సవాలు విసురుతున్నదని, చెదలపురుగులా పట్టిపీడిస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మొన్న ఆ మధ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ విజిలెన్స్ యాంటికరప్షన్' సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగమైపోయాయని, అక్రమాలకు పాల్పడినవారికి సరైన శిక్షలు పడకపోతే వచ్చేతరం మరింతగా రెచ్చిపోతుందని ఆ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే నల్లధనం కూడబెట్టే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోయినా చిన్నచిన్న శిక్షలతో సరిపెట్టినా చుట్టుపక్కల వారికి మరింత ధైర్యం ఇస్తుందన్నారు. అవినీతి కేసుల దర్యాప్తులో జరిగే జాప్యం అది ఆ ఒక్కకేసుకే పరిమితం కాదని, అది ఒక శృంఖలాన్ని తయారు చేస్తుందని, భవిష్యత్‌లో కుంభకోణాలకు పునాదిరాయి అవుతుందని అభిప్రాయపడ్డారు. అప్పుడే కాదు ఏ సందర్భంవచ్చినా అవినీతి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రధానమంత్రి ఘాటుగా స్పందిస్తున్నారు. అవినీతి దేశాభివృద్ధికి తీవ్ర అవరోధంగా మారుతున్నదని హెచ్చరించారు. అవినీతి ప్రభావం దీర్ఘకాలంగా ఉంటుందని, అలాగే భవిష్యత్‌లో మన బిడ్డలే బలికావాల్సి వస్తుందని సోదాహరణగా వివరించారు. ప్రజాపనుల విభాగంలో ఒక ఇంజినీర్ నాసిరకం వంతెన నిర్మిస్తున్నా పట్టించుకోకుండా దొడ్డిదారి వద్దనుండి డబ్బులు తీసుకుంటే అతన్ని ఎవరూ పట్టుకోకపోతే ఆనందంగా రిటైర్డ్ అయిపోతాడు. ఒకరోజు ఆ వంతెన కూలిపోయి ప్రమాదంలో యుక్తవయసులో ఉన్న ఆయన కుమారుడే చిక్కుకొని ప్రాణాలు కోల్పోతే ఈ అవినీతికి ఎంతటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందో ఆ ఇంజినీర్‌కు అప్పుడు తెలిసి వస్తుందన్నారు. అందుకే అటువంటి పరిస్థితులను మార్చే బాధ్యత దేశపౌరులపై అందరిపై ఉందని ప్రధాని వివరించారు. ఆయన ఆవేదనలో, మాటల్లో ఎంతో అర్థం ఉంది. ఆయనేకాదు లాల్‌బహాదుర్‌శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి వారు తెలుగురాష్ట్రాలకు చెందిన దామోదరంసంజీవయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు వంటి ఎందరో నేతలు అవినీతికి ఆమడదూరంలో ఉంటూ దానిని నిర్మూలించేందుకు తమవంతు కృషి చేశారు. కానీ అవినీతి ముందు వారు ఓడిపోయారని చెప్పలేం కానీ విజయం సాధించలేకపోయారు. ఫలితంగా పొగమంచులా విస్తరించిపోయింది. అధినేతలు ఎంతగా అరచికేకలు పెడుతున్నారో అంతకురెట్టింపు స్థాయిలో అవినీతి పెరుగుతుందనడంలో సందేహం లేదు. గతంలో లేదనికాదు. కానీఇప్పుడు అది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దూ ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోటు దొంగలు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ కొందరు అధికారులు ఆసమయం కూడా ఇవ్వడం లేదు. అవినీతి నిర్మూలనకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులను అక్రమార్కులపై దాడులు చేసి, కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా కూడా తక్కువేమీ కాదు. ఇంతపెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతి పరులుగా ప్రచారం అవుతున్నా వారిలో ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతు న్నాయి. రాష్ట్రంలో ఎసిబి కానీ, కేంద్రస్థాయిలో సిబిఐ అధికారుల దాడులంటే ప్రస్తుతం అంతగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతోఇంతో భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెళ్లితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు లేకపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు. వీగిపోతున్న కేసులను చూస్తే ఇందుకు బలం చేకూరుతున్నది. పట్టుబడిన కేసులు ఏమవుతున్నాయి? న్యాయస్థానాల్లో రుజువుకాక శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా ఎలా బయట పడుతున్నారు? అసలు ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది? ఎన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయి? తదితర విషయాలు పరిశీలిస్తే విస్తుపోయే సంగతులు వెలుగులోకి వస్తాయి. ప్రభుత్వ విభాగాలు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నో సార్లు బయటపడింది. రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. కనీసం నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలో అయినా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల ముందు బాహాటంగా జరుగుతున్న అవినీతి నిర్మూలనకు అయినా తక్షణం నడుం కట్టాలి.

మాట మానవత్వానికి ప్రతీక,
నిశ్శబ్దత దైవత్వానికి
సంకేతం.



థామస్ కార్లైల్

మన అదృష్ట, దురదృష్టాలకు
తరచు కారణమయ్యేది మన
మాటలు.



సర్.డబ్ల్యు ర్యాలీ

# ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్న మేనిఫెస్టోలు

**మేనిఫెస్టో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని హామీ ఇవ్వడం. అలా ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకానీ హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టాన్ని అయినా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందూ వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాలకోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాటమార్చడం, ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిదికాదు. కీలకపదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చినవాడు సాక్షాత్తు మహావిష్ణువు అని అంతం చేయడానికే వచ్చాడని కుల గురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా ఇచ్చిన మాట తప్పనని ప్రాణత్యాగానికే ఆనాడు బలిచక్రవర్తి సిద్ధపడ్డాడు. ఇలా పురాణ ఇతిహాసాల్లో ఎందరో మహానుభావులు ఇచ్చిన మాటకోసం సకల కష్టాలు అనుభవించి చివరకు ప్రాణత్యాగం చేయడానికి వెనుకాడలేదు. మారిన కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్నతీరు, చేస్తున్న వాగ్దానాలు, చివరకు పార్టీలు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతుందో అర్థమవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్ల కోసం అధికారం కోసం, పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపద మొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతున్నది. ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. మేనిఫెస్టోలో ప్రకటించిన వాగ్దానాలను నెరవేర్చగలరా? నెరవేర్చాలంటే ఎన్ని లక్షలకోట్లు అవుతుందో అంచనాలున్నాయా? ఉంటే ఆ డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఎలా సేకరించగలుగుతారు? తదితర అంశాలు ఆలోచించారా? ఏమైనా ప్రణాళికలున్నాయా? అనే ప్రశ్నలకు జవాబులు దొరక్కపోవచ్చు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించడం లేదు. ఇక కొందరు నేతలు చేస్తున్న విన్యాసాల గూర్చిఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. గతంలో ప్రచారం చేసిన నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ సేవలు, అలాగే భవిష్యత్తులో చేసే కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. ఆనాడు నేతలు కానీ, పార్టీలు కానీ మేనిఫెస్టోల్లో పేర్కొనే అంశాలు, వాగ్దానాలు వాస్తవానికి దగ్గరలో ఉండేవి. అంతేకాదు వారి వేషభాషల్లోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండేవి. వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారు కాదు. చాలావరకు తాము చేసిన పనులు చేయబోయే పనులు గూర్చి వివరించి అధికారపార్టీ నేతలు ఓట్లు అభ్యర్థించేవారు. అధికారంలో ఉన్ననేతలు చేసిన పొరపాట్లను ఎత్తిచూపుతూ, విమర్శనాస్త్రాలు సంధిస్తూ, తాము అధికారంలోకి వస్తే తాము చేయబోయే కార్యక్రమాలను, పథకాలను వివరిస్తూ ఓట్లు వేయమని అభ్యర్థించేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శాసనసభ ఎన్నికలే కాదు. పార్లమెంటు ఎన్నికలయినా, పంచాయతీ ఎన్నికలయినా ఇదే తంతు జరుగుతున్నది. చిరుహోటళ్లలోకి వెళ్లి తామే తినుబండారాలు చేస్తున్నారు. కొందరు చీపురు పట్టుకొని ఊడుస్తున్నారు. ఇలాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించాలనే ఆలోచనతో ఈ కళలన్నీ ప్రదర్శిస్తున్నారని అందరికి తెలిసిందే. ఇక మేనిఫెస్టోలు ప్రహసనంగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లులు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకాదు ఎన్నో అడగనివి కూడా మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోనీ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఐదేళ్లలో ఏ మేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎంతమేరకు ఎన్ని అమలయ్యాయి? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? తదితర ప్రశ్నలకు జవాబుదొరకదు.

## ఒక్క మాట

పోటీలుపడి వరాల జల్లులు కురిపిస్తున్నారు. చిన్నాచితక పార్టీల సంగతి అలావుంచితే. ప్రధానపార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. నిధులు వెదజల్లడంలోనే ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. ఇంకా పార్టీలు పూర్తిగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. అభ్యర్థులపై కసరత్తు జరుగుతూనే ఉంది. మరొకపక్క అసమ్మతులను బుజ్జగించే కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. కానీ ఎన్నికలవేడి గ్రామాలను చుట్టుముట్టింది. ఇప్పటికే ఓటర్లకు పంచాల్సిన మద్యం, డబ్బు ఆయా ప్రాంతాలకు చేర్చుకున్నట్లు సమాచారం. నిన్నటివరకు దాదాపు 340కోట్ల రూపాయల విలువైన నగదుతోసహాబంగారం, మద్యం, చీరలు లాంటివి పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాయి. గత ఎన్నికల్లో మొత్తం అంతా కలిపి రూ.130 కోట్లు దాటకపోతే ఇప్పటికే ఈసారి రూ.340 కోట్లు దాటడంతో అది ఎంతవరకు పోతుందో అంచనా వేయలేకపోతున్నారు. మొన్న మునుగోడుకు జరిగిన ఉప ఎన్నికల్లో దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించారని ప్రచారం జరిగింది. ఇకబహిరంగ సభలకు జనసమీకరణ ఏర్పాట్లకు కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నది. ఇక నాయకులు కాలికి బలపం కట్టుకొని వీధివీధికి తిరుగుతున్నారని చెప్పొచ్చు. ప్రచారంలో బిఆర్‌ఎస్ నేతలు ముందుకు దూసుకుపోతున్నారు. కాంగ్రెసు పార్టీ టిక్కెట్ల కేటాయింపులో ఢిల్లీలో చర్చోపచర్చలతో మునిగితేలుతున్నారు. బహుశా శుక్రవారంరాత్రికి పూర్తికావచ్చంటున్నారు. ఇక బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. రెండు పార్టీలకు చెందిన అభ్యర్థుల జాబితా వెలువడిన తరువాత తమ తుది లిస్టు ప్రకటిస్తారంటున్నారు. అభ్యర్థులతో సంబంధం లేకుండానే వాగ్దానాల వర్షంకురిపిస్తున్నారు. మొత్తంమీద ఈ ఆరాట పోరాటంలో ఏమి హామీలిస్తున్నారో, అవి ఎంతవరకు అమలు చేయగలుగుతారో ఆలోచించడంలేదు. విజయమే లక్ష్యంగాఏహామీ ఇవ్వడానికి కూడా వెనుకాడడంలేదు. రానురాను ఎన్నికల వ్యయం అంచనాలను మించిపోతున్నది. వాగ్దానాల సంగతి అలావుంచినా పార్టీలు అధికారికంగా ప్రకటిస్తున్న మేనిఫెస్టోలకు జవాబుదారీతనం లేకపోవడంవల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రజలు కూడా అలవాటుపడుతున్నారు. ఎన్నికల్లో వాగ్దానాలు ప్రజల్లో నమ్మకాలను సన్నగిల్లిస్తున్నాయి. ఇవి అయ్యేవా, పోయ్యేవా ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుభావించే పరిస్థితులు దాపురించాయి. అందుకే మేనిఫెస్టోలను ప్రజలు అంతగా పట్టించుకోవడం లేదు. జవాబుదారీతనం లేకపోవడం వల్ల రాజకీయనేతలు ఇష్టానుసారంగా వాగ్దానాలు మేనిఫెస్టోల్లో పొందుపరుస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి చట్టబద్ధత లేకపోవడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయని, ఎన్నికల ప్రణాళికలను కచ్చితంగా నెరవేర్చేలా చూడాలంటూ గతంలో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు నెరవేర్చాలనేఅంశం పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానాల పరిధిలో లేదని సుస్పష్టంగా పేర్కొంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ పార్లమెంట్ చట్టంలోకానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు ఇందులో జోక్యం చేసుకోలేకపోతున్నాయి. అంతేకాదు ఓటర్లను వలలో వేసుకునే హామీలకు, రాజకీయపార్టీలు దూరంగా ఉండాలని 2014 లో ఎన్నికల సంఘం నియమావళి సూచించినా దానికి చట్టబద్ధత కల్పించలేదు. అందుకే రాజకీయపార్టీల నేతలు ఇష్టానుసారంగా హామీల వర్షం కురిపిస్తున్నారు. మేనిఫెస్టో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాదిమంది ప్రజలకు తిరుగులేని హామీ ఇవ్వడం. అలా ప్రజల ముందుపెట్టిన ప్రమాణపత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతోకీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏపార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలుఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకానీ హామీలు ప్రకటించి ఆతర్వాత విస్మరించడమోలేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేయడమే. ●

# కనుమరుగవుతున్న విద్యార్థి నాయకత్వం!

సభావట్ కళ్యాణ్

నేటి విద్యావ్యవస్థలో విద్యార్థి నాయకులు, విద్యార్థి సంఘాల అవశ్యకత చాలా ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, వ్యవస్థల్లో సమూల మార్పులు వచ్చినా పాత సమస్యలు ఏదోలా వెంటాడుతుంటాయి. కొత్త సమస్యలు పుడుతున్నాయి. ఈ సమస్యలను విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే మా చేతుల్లో ఏమీ లేదని చేతులెత్తే పరిస్థితిని నేడు చూస్తున్నాం. పుస్తకాలు పట్టుకొని చదువు కోసం కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఉద్యమబాట పడితే, సమస్యలపై పోరాటబాట పడితే, చదువులు చెప్పాల్సిన గురువులే విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి అణిచివేయడం అనేది సర్వసాధారణం అయిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న విద్యార్థుల బాధలు వినడానికి, వారి ముందు ఉండి తెగించి కేసులు, జీవితాన్ని లెక్కచేయకుండా మన సమస్యల ఉద్యమంద్వారా సమాజానికి, ప్రభుత్వానికి తెలిసేలా చేద్దాం కలిసి రండి అని నడిపే వ్యక్తిత్వం ఒక విద్యార్థి నాయకులకు మాత్రమే ఉంటుంది. ఒకప్పుడు విద్యార్థి నాయకుల నుండి రాజకీయ నాయకులుగా మారేవారు. కానీ నేటి సమాజంలో విద్యార్థి నాయకులంటే అణిచివేసే దుస్థితి. ఎంతోమంది మేధావులు దీనిని ఖండిస్తున్నారు. ఎందుకంటే నేటి విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను పోరాడి పరిష్కరించగలిగేది ఒక విద్యార్థి నాయకులు మాత్రమే. దీనినే మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం కొన్ని దశాబ్దాలుగా విద్యార్థి లోకం నుంచి ఒక చెప్పుకోదగ్గ పెద్ద నాయకుడు ఎవరు ఉద్భవించలేదని ప్రస్తావించారు. ఒక మాజీ సిజెఐ ఇలా ప్రస్తావించారంటే లోపాలు ఉన్నట్టే కదా! ఇందులో గురువుల తప్పుఉంది. ఒక విద్యార్థి తన సమస్యను ముందు పెట్టినప్పుడు సర్దుకుపోవాలని నచ్చచెప్తున్నారు. కానీ ఆ సమస్యను ఎలా పరిష్కరించాలో చెప్పడంలేదు. పైగా ఉన్నతాధికారులకు కొమ్ము కాస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం కలకలం సృష్టించే అంశం కదా? విద్యార్థులను వ్యవస్థల్లో లోపాలకు అలవాటుపడేలా చేయడం వలన పట్టభద్రులు అయ్యాక వారు పని



చేసే వ్యవస్థల్లో కూడా సర్దుకుపోతున్నారు. దాని కారణంగా ప్రశ్నించే గుణంపోయి బానిసబతుకు అలవడుతుంది. విద్యా వ్యవస్థలో మార్పులంటే కొత్త సిలబస్ కొత్త కోర్సులు కాదు. విద్యార్థుల్లో సమూల మార్పులు రావాలి. వారిలోని చైతన్యం వారు భవిష్యత్తులో పనిచేసే వ్యవస్థలో కొత్త అధ్యాయాలు సృష్టించాలి. నేటి విద్యార్థుల్లో సామాజికస్పృహ నైతిక విలువలు, ప్రపంచ జ్ఞానం, దేశ సమస్యలు, దేశ రాజకీయాలు ఇలాంటి సహజమైన విషయాలు తెలుసుకోలేకపోతున్నారు. ఇవి కొరవడడంతో వ్యవస్థల్లోని లోపాలన్నింటిని ప్రశ్నించి, పోరాడి సాధించే పూర్తి సామర్థ్యం విద్యార్థి కోల్పోతున్నాడు. వీటి అవశ్యకత మళ్లీ వాటి అవసరం వచ్చినప్పుడు మాత్రమే మనకు అర్థం అవుతుంది. అయితే ప్రభుత్వం విద్యార్థి సంఘాలకు విద్యాలయాల్లో ప్రవేశం లేదుఅని ఉత్తర్వులు ఇచ్చింది. ఇది తప్పకుండా ప్రశ్నించే గొంతులను ఉక్కుపాదంతో అణచివేసే చర్య. దీన్ని అన్ని విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాయి. ఈ ఉత్తర్వుల వల్ల ప్రైవేట్, విద్యా సంస్థల్లో, ప్రభుత్వ విద్యాలయాల్లో సమస్యలను ప్రశ్నించే గొంతులు లేక విద్యార్థులు విలవిల్లాడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపే అవకాశం లేకుండాపోయింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే విద్యార్థి సంఘాలను బహిష్కరిస్తే దాని ప్రతిఫలం విద్యార్థులు అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలల్లో రోజురోజుకు ఆత్మహత్యలు, ఫీజుదోపిడీలు, హృదయ విదారక సంఘటనలు కలవరపరుస్తున్నాయి. ప్రైవేట్ వ్యక్తుల కోసం, ప్రభుత్వస్వలాభం కోసం విద్యార్థి సంఘాలకు అనుమతి నివ్వకపోవడం సరైన చర్యకాదు. ప్రస్తుతం సమాజాన్ని, యువతను విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా నిలిచి నిత్యం విద్యార్థులతో కలిసి పోరాడగలిగే సత్తా విద్యార్థి సంఘాలకు మాత్రమే ఉంది. కాబట్టి ప్రభుత్వాలు కానీ, బోధించే గురువులు కానీ తమస్వలాభాల కోసం విద్యార్థులను చేతకాని వాళ్లలాగా మార్చకూడదు అని మేధావుల హితవు. గత చరిత్ర చూసుకుంటే విద్యార్థిఉద్యమాలవల్ల సమాజంలోవిద్యావ్యవస్థల్లో ఎన్నోసమూల మార్పులు జరిగాయి. కాబట్టి వీటిని మళ్లీ ఒకసారి స్మరణకు తెచ్చుకుని విద్యార్థులను బానిసత్వ ఆలోచన నుండి బయటకు తెచ్చి స్వతంత్రులుగా మార్చే నైతికబాధ్యత అందరం తీసుకోవాలి. విద్యార్థుల నుండి పుట్టేవారే విద్యార్థి నాయకులు. వాళ్లే రేపటి దేశాన్నినడిపే రాజకీయ నాయకులు కావాలి. ●

# ప్రజావాక్కు

## ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

**ఉష్ణోగ్రతల్లో** ఈవారం ప్రారంభం నుంచి మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకుఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందున్నవాహనాలు, రోడ్డుమార్జిన్లు స్పష్టంగా కనిపించడం లేదు. జాతీయ రహదారులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడడం కలచివేస్తుంది. వీలైనంతవరకు పొగమంచులోప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఓట్ల అంచనాలు

నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులుప్రతినియోజకవర్గంలో, ప్రతిమండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి బూతులలో ఓట్లు తమ అభ్యర్థులకు రావడం కోసం ఎవరికివారుగా అంచనాలు వేసుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీలు కులాలవారీగా, వర్గాలవారీగా ఓట్ల లెక్కింపు చేసుకుంటున్నారు. ప్రతి రాజకీయ పార్టీ ఆయా అనుబంధ సంఘాలు వారి సంఖ్యతోపాటుగా వారి కుటుంబాలు, బంధువులు రక్త సంబంధీకులు స్నేహితులు శ్రేయోభిలాషులు వారిగా లెక్కలు వేసుకుంటున్నారు. ఎవరికివారు అంచనాలు వేసుకోవడంతో అభ్యర్థులను అయోమయానికి గురిచేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## అమలుకాని పథకాలు వద్దు

**శాసనసభ** ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందుగానే రాజకీయ పార్టీలన్నీ గెలుపు కోసం అడ్డదారులు తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. అధికార పార్టీకి చెక్‌పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెన్షన్ డబ్బుల్ని నాలుగువేలకు పెంచుతాం అనగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగువేల పదహారుకు పెంచుతున్నట్టు కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే అమలు చేయడం ఆశ్చర్యం కలిగించింది. తాజాగా దళితబంధు రూపాయలు పది లక్షల్ని కాంగ్రెస్ 12 అనగానే 15 లక్షలకు మేము రెడీ అన్నట్లుగా బిఆర్‌ఎస్ ఆలోచనలు గుప్పుమన్నాయి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

## విజ్ఞతతో ఓటువాక్కును వినియోగించుకోండి

**ఇప్పటికే** మనుగడ సాగిస్తున్న లేక రేపు ఎన్నికల్లో కొత్తగా కొలువుతీరబోతున్నకేంద్ర, రాష్ట్రాల్లో ఏపార్టీ ప్రభుత్వాలైనా పూర్తిగా ప్రజాసమస్యలపై దృష్టి పెట్టే నాయకులను ఎన్నుకోవాలని, కనీస ప్రజావసరాలకు తగినంత ప్రాధాన్యత కల్పించడం, ఆర్థిక భారంతోప్రజల నడ్డివిరుస్తున్న ధరలపై దృష్టిపెట్టడం, ప్రభుత్వపరంగా ప్రజలపైపన్నుల భారం వేయకుండా ఆదాయం పెంచుకునే మార్గాన్ని ఎంచుకోవడం, కరెంటు మున్సిపల్ బిల్లులు లాంటివి నిత్యావసరవస్తువుల ధరలుఅదుపులో ఉంచి ప్రజలకు భారం కాకుండా చూడడం ప్రతిపార్టీ అజెండాలోనూ భాగం కావాలి. మేనిఫెస్టోను అమలుచేసే కార్యాచరణ కావాలి. ప్రభుత్వం ఏర్పడ్డ మరుసటి రోజు నుండే ప్రజలే అజెండాగా వారి తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు, తర్వాత తరాలకు సరిపడాఅభివృద్ధిప్రణాళికలు వేసివెంటనే బడ్జెట్‌లో కేటాయించి నిబద్ధతతోఅమలుచేయగలిగిన నాయకులకు ప్రాధాన్యమివ్వాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## రిజిస్ట్రేషన్ల విషయంలో బహుపరాక్!

**నేటి** సమాజంలో వృద్ధులను ఏ మార్చి, కళ్లుగప్పి, వారికి ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పి, నయానో, భయానో వారిపై ఒత్తిడి తెచ్చి ఒక కుటుంబంలో అందరికి సంక్రమించాల్సిన ఆస్తులను దొడ్డిదారిలో ఒక్కరే రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న దారుణ, దగాకోరు చేసే పరిస్థితులు ప్రస్తుతం మన కళ్లముందు తరచుగా సాక్షాత్కరిస్తున్నాయి అనేమాట సత్యదూరంకాదు. ఒక్కొక్కసారి నయవంచన అనే వక్రబుద్ధి గల సొంత ఇంటి మనుషులలోని కొంత మంది తిన్నింటివాసాలు లెక్కబెట్టేవారు అందరికి చెందాల్సిన ఆస్తులను అక్రమ మార్గంలో చట్టవిరుద్ధంగా తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా అత్యంత గోప్యంగా రిజిస్ట్రేషన్ చేసుకొని, తమ ఆధీనంలోకి తెచ్చుకొని మరీ ఆస్తులను అడ్డదారిలో తమ పేర రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న సంఘటనలు కోకొల్లలుగా ప్రస్తుత సమాజంలో సంభవిస్తున్నాయి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## మాట తప్పడం మంచిదికాదు

**తెలంగాణ** ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్‌ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని విభజిత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నేనుండనని, దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని, మాట్లాడిన కెసిఆర్ ఆ తరువాత తన మాటలను మరిచిపోయారు. రాష్ట్రం తనచేతుల్లోకి వచ్చాక సోనియాగాంధీ మొహం అయినా చూడలేదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రైవేటీకరణంతో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

జి.సుధాకర్‌రెడ్డి

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ఆర్థిక అసమానతలు హస్తిమశకాంతరంగా పెరిగినవి. ధనవంతులైన పెట్టుబడిదారులు మరింత ధనవంతులుగా మారుతూ, పేద, మధ్యతరగతి వర్గాలు మరింత పేదరికంలో మగ్గిపోతూ ఆకలి చావులకు ఆత్మహత్యలకు పాల్పడే దురదృష్టకర పరిస్థితులు దాపురించాయి. దేశానికి అన్నంపెట్టే రైతులు తమ పంటలకుఎప్పుడూ గిట్టుబాటు ధరలు లేక అప్పుల బాధలతో ఆత్మహత్యలు, దేశ భావి భారత పౌరులైన విద్యార్థులు కార్పొరేట్ ఫీజుల భారానికి, చదువుల ఒత్తిడికిలోనవుతూ ఆత్మహత్యల పాలవ్వడం యేడాది యేడాదికి పెరిగిపోతున్న నికృష్ట పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ప్రైవేట్ పెట్టుబడి దారులైన కార్పొరేట్ల కబంధ హస్తాలలోకి జారుకున్నాయి. ప్రజా సంక్షేమానికి కృషి చేయాల్సిన రాజకీయ ప్రజాప్రతినిధులు కార్పొరేట్ల సేవలో తరించిపోతూ నమ్మిఓటేసిన ప్రజల పాలిట గుదిబండలుగా మారుతున్నారు. కనీసం ప్రజల మౌలిక సమస్యలను పట్టించుకొనే రాజకీయ నాయకులు ఏ పార్టీలోనూ కనుచూపు మేరలోకనిపించడం లేదు. నిత్యావసర సరుకులు అన్నీ పాలు, పండ్లతోసహా ఆహార పదార్థాలను వదలకుండా కల్తీకి గురై ప్రజలకు రకరకాల రోగాలు పంచే వ్యవస్థ స్థిరపడింది. ఫార్మా కంపెనీలు, మెడికల్ షాప్‌లు, రకరకాల రోగనిర్ధారణ కేంద్రాలు పెంచుకుంటూపోతూ కార్పొరేట్ వైద్యశాలలు రోగుల నుండి లక్షల రూపాయలు ముక్కుపిండి వసూలు చేసే, అమానవీయ వైద్య విధానం కొనసాగుతుంది. సామాన్యునికి మంచి వైద్యం అందనంత ఖరీదు వ్యవహారంగా మారింది. కార్పొరేట్ వైద్యశాలలకు రకరకాల రాయితీల రూపంలో, వివిధ ఆరోగ్య పథకాల పేరున పెద్దపీట వేస్తూ ప్రభుత్వ వైద్యవిధానాన్ని ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేసే ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అంతరాలు లేని వ్యవస్థలకు మూల స్తంభాలైన ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు ప్రైవేటీకరణ మూలంగా సమాజంలో అనేక ఆర్థిక అసమానతలు చోటు చేసుకుంటున్నాయి. విద్య, వైద్యం పేరున ప్రతి అనారోగ్యానికి గురైన కుటుంబం, ఆర్థికంగా నిలువు దోపిడీకి గురవుతూ ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒకవైపు ఆకలి చావులు, ఆత్మహత్యలు, బలవన్మరణాలు చోటు చేసుకుంటుండగా మరోవైపు కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రపంచ కోటీశ్వరులుగా ఎదగడం అంతరాలు ఏ స్థాయికి చేరుకుంటున్నవో స్పష్టంగా తెలుస్తున్నది. పోషకాహారం లేని బాల భారతం ఒకవైపు, మూడు పూటలా పంచభక్ష పరమాన్నాలతో పుష్టిగా తింటూ అరగక వాకింగ్‌లు, జాగింగ్‌లు, రన్నింగ్‌ల కృత్రిమ వ్యాయామం చేసే వర్గమొకవైపు పెరుగుతుంది. నైతిక విలువలు వందకు వందశాతం నశించి ధన మేరా సర్వస్వం అంటూ అవినీతి అందనంత ఎత్తుకు ఆకాశమంత ఎత్తున అన్నిరంగాల్లో సర్వసాధారణమైపోయింది. ఏ ఒక్క మనిషి మానవీయ విలువలతో తృప్తిగా, సంతృప్తిగా బతికే పరిస్థితిలేదు. అందరూ కూలీల నుండి కోటీశ్వరుల వరకు పనికిమాలిన బిజిబిజీ అర్థరహిత జీవనం గడిపేలా ప్రగతికి దారితీయించినాయి ఎల్‌పిజి సంస్కరణలు. మానవ సంబంధాలు పచ్చి వ్యాపార సంబంధాలుగా మారినాయి. ప్రతివిషయాన్ని ఆర్థికంగా ప్రతి మనిషిని నిలువున దోచుకోవడమే ప్రపంచీకరణ సరళీకరణ, ప్రైవేటీకణ విధానాల ప్రధాన అజెండా. తినే తిండితోపాటు మనిషి చావు పుట్టుకలను వ్యాపారీకరించిన ఘనత లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలదే అన్న సంగతి సగటుమనిషి అర్థం చేసుకోవాలి. పండుగలు పబ్బాలు అన్నీవ్యాపారసంస్కృతిలో భాగంగానే యాంత్రికంగా జరుపుతూ అసలైన పండుగలలోని ఆనందాన్ని అడుగంటించిన ఘనత ఎల్‌పిజి సంస్కరణలదే. వినాయక చవితి లాంటి పండుగల ద్వారా విపరీతమైన విగ్రహాలను నెలకొల్పించి మనుషులను విడదీస్తూ, సౌండ్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ చేస్తూ ఉచితంగా తాగాల్సిన మంచినీళ్లను అతిపెద్ద వ్యాపారంగా మార్చి శాశ్వతీకరణలో ముందుకు తీసుకెళ్తున్న అత్యంత అమానవీయ ఘనత ఎల్‌పిజి సంస్కరణలదేనన్నది సగటు మనిషికి అర్థమయ్యేదెన్నడో. మంచినీళ్ల అమ్మకానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, ఇతర కంటైనర్‌లు అన్నీప్రకృతి పర్యావరణ కాలుష్యానికి దారితీసేవే. ప్రపంచీకరణ చేస్తున్నచెడుకు అంతులేకుండా పోతుంది. రాసుకునే పెన్నునూ పాలిథిన్ కవర్‌లో ప్యాక్ చేయడం ఎందుకో? తినే ఆపిల్స్‌పై రసాయనపూరిత స్టికర్స్ అంటించి అమ్మే వికృతపోకడలు వక్రమార్గాలు అడుగంటించే నాధులెవరో? కనీసం మంచినీళ్లను ఇంటింటికి ఉచితంగా అందించకుండా అదే మంచినీళ్ల వ్యాపారం పేరున ఇంటింటిని ఆర్థికంగా దోపిడీకి గురిచేస్తున్న ఘనమైన ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణల ప్రజాస్వామ్యదేశం మనది. ప్రజారవాణా వ్యవస్థనురకరకాల ఆంక్షల పేరున నిర్వీర్యం చేస్తూవ్యక్తుల వాహనాలు అధికమొత్తంలో కొనుగోలు జరిగేలాచేస్తూ కాలుష్యం ద్వారా పర్యావరణాన్ని వేడెక్కించే మరోఘనత. సగటు మనిషి సజావుగా జీవనం వెళ్లదీయాలంటే ఎల్‌పిజి లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలను సమూలంగా దూరంచేయడమే కర్తవ్యంగాఎన్నికల మేనిఫెస్టోలో వచ్చేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి చేసి అమలు చేయించాలి. అన్నిరకాల అంతరాలు పెంచుతూ, మానవీయ విలువలను నిలువునపాతరేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకొమ్ము కాసే రహస్య అజెండాగా కొనసాగుతున్న 1990 అనంతరఎల్‌పిజి సంస్కరణలు దేశంలో సగటు మనిషిని నిర్వీర్యంగా, నిస్సత్తువగా, శిలావిగ్రహంగా, అత్యంత యాంత్రికంగా బతుకు వెళ్లదీసే చెక్కబొమ్మగా మలిచినవి. ధనం కొరకు తనకు తాను సర్వనాశనం చేసుకునే షైలాక్, మిడాస్‌ల సంస్కృతి లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలది. ఇకనైనా చాలించి అంతరాలను పెంచి పోషించే అమానవీయ విషసంస్కృతికి స్వస్తి చెప్పుతూ భారత రాజ్యాంగస్ఫూర్తితో సమానత్వం వైపు దారిదీపంగా మారాల్సిన రాజకీయాల అవసరం ఎప్పుడో వచ్చింది. మేధావులు, కవులు, రచయితలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రచయితలు, ఉపాధ్యాయుల మేల్కొని ప్రజలను చైతన్యపరుస్తూ అన్ని రకాల అంతరాలను అంతం చేసే పాలనకు పునాది వేసే రాజకీయాలను నడిపించేలా కృషి చేయాలి. ●

# రాజస్థాన్ సిఎం కుమారుడికి ఇడి సమన్లు



**జైపూర్, అక్టోబరు 27:** రాజస్థాన్‌లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరీక్ష పేపర్ లీకేజీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, పాఠశాల విద్యాశాఖ మాజీ మంత్రి గోవింద్ సింగ్ దోతాస్రా ఇళ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరిపింది. అదేవిధంగా విదేశీ కరెన్సీ నిబంధనల ఉల్లంఘన కేసులో సిఎం అశోక్ గోహ్లోత్ కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. శుక్రవారం ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆయన్ను కోరింది. సిఆర్‌పిఎఫ్ బలగాల బందోబస్తు నడుమ గురువారం ఇడి అధికారుల బృందం జైపూర్, సికార్‌లలోని గోవింద్ సింగ్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈయన సికార్ జిల్లాలోని లచ్చుమన్‌గఢ్ నుంచి పోటీలో ఉన్నారు. అదేవిధంగా దౌసా జిల్లాలోని మహువా సీటుకు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా, మరికొందరి ఇళ్లలో కూడా సోదాలు చేపట్టినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. 2022 డిసెంబర్‌లో రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సీనియర్ టీచర్ గ్రేడ్-2 పరీక్షలో జనరల్ నాలెడ్జి ప్రశ్నపత్రం లీకైంది. అప్పటి విద్యాశాఖ మంత్రి గోవింద్ సింగ్ తదితరులు కలిసి ఒక్కో అభ్యర్థి నుంచి రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి, ఈ దందాకు పాల్పడినట్లు ఇడి ఆరోపిస్తోంది. సిఎం గెహ్లోత్ కుమారుడు వైభవ్ విదేశీ మాదక ద్రవ్య మార్పిడి చట్టం కేసును ఎదుర్కొంటున్నారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు ఐఐఎస్‌సి

**లండన్,అక్టోబరు 27:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ విడుదలయ్యాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ



ర్యాంకింగ్స్' విడుదలయ్యాయి. మనదేశం నుంచి అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) నిలిచింది. 2024 ఏడాదికి ర్యాంకింగ్స్‌లో అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ప్రఖ్యాత విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే.. బ్రిటన్‌కు చెందిన హార్వర్డ్ విశ్వవిద్యాలయం స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే బ్రిటన్‌కు చెందిన ఆక్స్‌ఫర్డ్ , కేంబ్రిడ్జ్ వర్సిటీలు 4,5 ర్యాంకుల్లో నిలిచాయి. ఇంపీరియల్ కాలేజ్ లండన్ పదోర్యాంకులో ఉంది. భారతదేశానికి సంబంధించినంత వరకు ఫిజికల్ సైన్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, లైఫ్ సైన్స్ సబ్జెక్టుల్లో బెంగళూరు ఐఐఎస్‌సీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సంస్థ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ 100-125 ర్యాంకుల కేటగిరిలోస్థానం దక్కించుకుంది. తెలంగాణ నుంచి హైదరాబాద్ ఐఐటీకి ఇంజనీరింగ్ విభాగంలో 201 -600 ర్యాంకుల కేటగిరిలో చోటుదక్కించుకోగా జామియా మిల్లియా ఇస్లామియా , లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలు 401-500 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. అలీగఢ్ ముస్లిం యూనివర్సటీ, ఐఐటీ గుహమటి, విట్ గుహవర్సిటీ వంటివి 201-600 ర్యాంకులు కేటగిరిలో ఉన్నాయి. 601-800 ర్యాంకుల కేటగిరీలో మిటీ యూనివర్సిలటీ, అమృత విశ్వవిద్యాపీఠం, బిర్లా,ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సన -పిలాని , ఢిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీ ,ఐఐటీ (ఇండియా స్కూల్ ఆఫ్ మైన్స్) దన్‌బాద్, ఐఐటీ పట్నా ఉన్నాయి. ఇంజనీరింగ్ కాకుండా ఇతన విభాగాల్లో ప్రతిష్టాత్మకం ఢిల్లీ విశ్వవిద్యాలయం జవహర్‌లాల్ నెహ్రు విశ్వవిద్యాలయలాలు ఆర్ట్స్, హ్యూమానిటీస్ సబ్జెక్టులకు సంబంధించి వాణిజ్యం -అర్థశాస్త్రాల్లో జామియా మిలియా ఇస్లామిక్ యూనివర్సిటీ ఇదే కేటగిరీలోకి వచ్చింది. క్లినికల్ అండ్ హెల్త్ మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 201-250 ర్యాంకుల కేటగిరిలోనిలవగా, సామాజిక శాస్త్రాల్లో లవ్లీ ప్రొఫెషనల్ యూనిర్సిటీ 401-500 ర్యాంకుల కేటగిరిలో చోటుచేసుకున్నాయి.

# ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ వర్సెస్ పాలస్తీనా!

**జెరూసలెం, అక్టోబరు 27:** ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా ఇజ్రాయెల్, పాలస్తీనా రాయబారులు బలంగా తమ వాదన వినిపించారు. తమ దేశ పౌరులపై జరుగుతున్న దాడులను ప్రపంచం ఎదుట ఉంచేందుకు యత్నించారు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని, బందీలను విడుదల చేయాలని జోర్డాన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై శుక్రవారం ఓటింగ్ సందర్భంగా చర్చ జరిగింది. దీనిపై ఇజ్రాయెల్ స్పందించింది. ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డాన్ మాట్లాడుతూ, హమాస్ అక్టోబరు7వ తేదీన తమ దేశ పౌరులపై చేసిన మారణ కాండను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి లోని సభ్యదేశాల ప్రతినిధులకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న ఒక షీట్‌ను ఇజ్రాయెల్ ఇచ్చింది. దీనిని స్కాన్ చేయగా, హమాస్ అక్టోబర్ 7వ తేదీన చేసిన పాశవిక దాడి దృశ్యాలు ఇచ్చాయి. అదే సమయంలో ఎర్డాన్ ఐక్య రాజ్యసమితి వేదికపై మాట్లాడుతూ, తన ట్యాబ్‌లో ఒక దృశ్యాన్ని సభకు చూపించారు. దీనిలో ఓ థాయ్‌లాండ్ కార్మికుడిని హమాస్ ఉగ్రవాదులు చంపి అతడి శరీరాన్ని ఛిద్రం చేస్తున్న దృశ్యాలున్నాయి. 'నేను గత కొన్ని వారాల్లో ఇలాంటి చాలా టేపులను చూశాను. అవి నాకు ఎప్పటికీ గుర్తిండిపోతాయి. తీవ్రంగా గాయపడిన పౌరుడిపై హమాస్ ఉగ్రవాది దాడి చేయడాన్ని మీరు చూడొచ్చు. అతడు థాయిలాండ్ నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికుడు. యూదుడు కాదు. ఆ వ్యక్తి మరణంతో పోరాడుతుంటే, భయంకరంగా ప్రవర్తించారు. హమాస్ ఉగ్రవాదులు కంటికి కనిపించిన ప్రతి ప్రాణిని చంపారు. ఇది పాలస్తీనా వాసులపై యుద్ధం కాదు. హమాస్ ఉగ్రవాదులపై పోరాటం' అంటూ సభకు వెల్లడించారు. అంతకుముందు పాలస్తీనా ప్రతినిధి రియాద్ మన్సూర్ మాట్లాడుతూ, గాజా ముట్టడిలో పాలస్తీనా వాసులకు ఇజ్రాయెల్ చంపుతోందని ఆరోపించారు. ఆసుపత్రులు పనిచేయడం లేదని పేర్కొన్నారు. 'కన్నీరు పెట్టుకోవడానికి సమయం లేదు. మరిన్ని మరణాలు చోటు చేసుకుంటున్నాయి. పాలస్తీనా వాసుల హత్యలకు ఇజ్రాయెల్ వాసుల హత్యలు సమాధానం కాదు, అలాగే ఇజ్రాయెల్ వాసుల హత్యలకు పాలస్తీనా వాసులను చంపడం జవాబు కాదు. కానీ కొందరు ఇజ్రాయెల్ వాసుల కోసం



ఎక్కువ బాధపడతారు. మాకోసం తక్కువ బాధపడతారు. గాజాలో పలు యుద్ధాలను తట్టుకొని జీవించిన వారిని ఇప్పుడు చంపుతున్నారు' అని మన్సూర్ తమ వారి ఆవేదనను సభకు వినిపించారు. హమాస్ దాడి ఒక్కసారిగా జరిగింది కాదని వ్యాఖ్యానించిన ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ రాజీనామా చేయాలని ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డాన్ డిమాండ్ చేసి సంచలనం సృష్టించారు. 'ఆయన మాటలు న్యాయబద్ధంగా లేవు. ఇజ్రాయెల్ ప్రజల పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన వారిపై సానుభూతి చూసేలా ఉన్నాయి' అని అప్పట్లో ఎర్డాన్ పేర్కొన్నారు.

### ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో.. హమాస్ కీలక నేతలు హాతం!

హమాస్ నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా గాజాలో ఇజ్రా యెల్ భీకర వైమానిక దాడులు కొనసాగుతు న్నా యి. ఈ దాడుల్లో హమాస్ కీలక కమాండర్లను మట్టు బెడుతున్నట్లు ఇజ్రా యెల్ మిలిటరీ ప్రకటిం చింది. తాజాగా జరిపిన దాడుల్లో ఓ కీలక కమాండర్, ముగ్గురు సీనియర్ ఉగ్రవాదులు హతమైనట్లు వెల్లడించింది. నిఘా వర్గాల సమాచారం మేరకు తమ వైమానిక దాడిలో హమాస్‌లోని దరాజ్ తుఫా బెటాలియన్‌కు చెందిన ముగ్గురు కీలక ఆపరేటర్లు మృతి చెందినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వారి ఫోటోలను కూడా ఎక్స్ వేదికగా విడుదల చేసింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో హమాస్ జరిపిన మారణ హోమంలో ఈ బెటాలియనే కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. ఇది అత్యంత కీలక బ్రిగేడ్ అని తెలిపింది. ఇక అంతకుముందు గురు వారం ఉదయం జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ డిప్యూటీ హెడ్ షాదీ బరూద్ మృతి చెందినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7 నాటి దాడి ప్లానింగ్‌లో ఇతడు కూడా భాగమైనట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్-హమాస్ పోరు వేళ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ సరిహద్దుల్లో ఉన్న ఓ ఈజిప్టు పట్టణంలో క్షిపణి కూలింది. సరిహద్దుల్లోని రెడ్ సీ రిసార్ట్ టౌన్‌లో గల ఓ వైద్యారోగ్య కేంద్రంపై ఈ క్షిపణి కూలినట్లు ఈజిప్టు కథనాలు వెల్లడించింది. ఈ ఘటనలో



ఆరుగురు గాయపడినట్లు తెలిపాయి. ఈ ఘటన గురించి తమకు తెలిసిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) తెలిపింది. అయితే ఈ క్షిపణి ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై మాత్రం స్పష్టమైన సమాచారం లేదు. ఇజ్రాయెల్-హమాస్ పోరులో భాగంగానే ఈ క్షిపణిని ప్రయోగించారా? లేదా పొరబాటుగా జరిగిన ఘటననా? అనే దానిపై స్పష్టత లేదు. మరోవైపు ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పౌరుల మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతంది. ఇప్పటి వరకు 7వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 10వేలకుపైనే ఉంది.

### గాజాలో అంతుచిక్కని హమాస్ సొరంగాలు రహస్య ఆయుధంగా స్పాంజ్ బాంబు

గాజాలో ఉన్న ఉగ్రవాద టన్నెల్స్‌ను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ ఓ కొత్త ఆయుధాన్ని తయారుచేసింది. అంతుచిక్కని ఆ సొరంగాల్లో ముందుకు వెళ్లేందుకు ఇజ్రాయెల్ దళాలు స్పాంజ్ బాంబును అభివృద్ధి చేశాయి. ఆ రసాయనిక బాంబుతో టన్నెళ్లలో హమాస్ ఉగ్రవాదులను ఏరివేతకు ఐడిఎఫ్ సిద్ధమైంది. గాజా ప్రదేశం ఓ పద్మవ్యూహం వంటింది. ఆ ప్రాంతంలో ఉన్న సొరంగాలు.. హమాస్ ఉగ్రవాదులకు శక్తి కేంద్రాల వంటివి. భూతల దాడులు చేయాలనుకుంటున్న ఇజ్రాయెల్ దళాలకు.. టెర్రర్ టన్నెళ్లను దాటి వెళ్లడమే కష్టమైన పని. అయితే ఆ మృత్యుకుహారాల నుంచి సురక్షితంగా తమ ఆపరేషన్ చేపట్టేందుకు ఇజ్రాయెల్ ఓ రహస్య ఆయుధాన్ని తయారుచేసింది. స్పాంజ్ బాంబులతో ఆ సొరంగాల్లో ఆపరేషన్ కొనసాగించనున్నది. ఈ బాంబు ఓ రసాయనిక బాంబు. అది పేలితే ఫోమ్ వస్తోంది. ఆ ఫోమ్ టన్నెళ్లలో ఉన్న గ్యాప్‌లను మూసేస్తాయి. దీంతో ఉగ్రవాదుల కదలికలను నియంత్రించవచ్చు అని ఇజ్రాయెల్ దళాలు భావి స్తున్నాయి. ఓ ప్లాస్టిక్ కంటెయి నర్‌లో ఉన్న రెండు ద్రవాలు.. పేలిన తర్వాత స్పాంజ్ బాంబుగా మారుతాయి. గాజాలో ఉన్న సొరంగాలు అంతుచిక్కని నెట్‌వర్క్. టన్నెళ్ల వెళ్తున్న రూట్లోనే ఇళ్లు, మసీదు, చర్చిలు ఉన్నాయి. గాజా మెట్రోగా ఆ టన్నెల్స్‌ను పిలుస్తుంటారు. అయితే గ్రౌండ్ ఆపరేషన్‌లో గాజా మెట్రో టన్నెల్స్ కీలకం కానున్నాయి. ఇటీవల దాడి తర్వాత హమాస్ ఉగ్రవాదులు సుమారు 200 బందీలను ఆ సొరంగాలకు తీసుకెళ్లినట్లు ఊహాగానాలు వినిపి స్తున్నాయి. అండర్‌గ్రౌండ్ సొరంగాలు సుమారు 311 మైళ్ల ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రికి అస్వస్థత - ఎయిమ్స్‌కు తరలింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వందర్‌సింగ్ సుఖును వైద్యులు ఢిల్లీలోని ఎయిమ్స్ తరలించారు. వైద్యపరీక్షల కోసం శుక్రవారం సిఎంను ఎయిమ్స్‌కు తీసుకెళ్లినట్లు ఐజిఎంసి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్‌రావు తెలిపారు. అయితే, సుఖ్వందర్‌సింగ్ రెండు రోజుల క్రితం (బుధవారం) అస్వస్థతకు గురయ్యారు. దీంతో, కుటుంబసభ్యులు ఆయనను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీలో చేర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్‌రావు మాట్లాడుతూ.. బుధవారం రాత్రి నుంచి అన్ని పరీక్షలు చేశాం. కడుపులో ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు వెల్లడయింది. మరిన్నీ వైద్య పరీక్షల నిమిత్తం ఢిల్లీలోని ఎయిమ్స్ కు తరలించామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని, అన్ని నివేదికలు సాధారణంగా ఉన్నాయని చెప్పారు. ఇక, సిమ్లాలో సిఎంను పరీక్షించిన వైద్యబృందం కూడా ఆయన వెంట వెళ్లింది. అయితే, ముఖ్యమంత్రి సుఖ్వందర్‌సింగ్ సుఖు గత కొద్ది రోజులుగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కొన్నిసార్లు బయట ఆహారం తీసుకోవాల్సి వచ్చింది. దానివల్లే ఆయన ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యారని సుఖు ప్రధాన మీడియా సలహాదారు వెల్లడించారు.





# రేషన్ స్కామ్‌లో బెంగాల్ మంత్రి అరెస్టు

**కోల్‌కతా, అక్టోబరు 27:** పశ్చిమ బెంగాల్ అటవీ శాఖ మంత్రి టిఎంసి నేత జ్యోతిప్రియో మల్లిక్‌ను శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అదుపులోకి తీసుకుంది. రేషన్ స్కామ్‌లో 20 గంటలు ప్రశ్నించిన తర్వాత తెల్లవారుజామున ఆయన్ను అరెస్టు చేసింది. జ్యోతిప్రియో బెంగాల్ ప్రభుత్వంలో ఆహార మంత్రిగా ఉన్న సమయంలో రేషన్ పంపిణీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మల్లిక్‌కు చెందిన కోల్‌కతాలోని రెండు ఫ్లాట్లలోనూ ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. మంత్రి మాజీ వ్యక్తిగత సహాయకుడి నివాసంతో పాటు మొత్తం 8 ఫ్లాట్లలో తనిఖీలు జరిపినట్లు ఇడి వెల్లడించింది. అలాగే వారిని ప్రశ్నించింది. 20 గంటల పాటు ప్రశ్నించిన అనంతరం మంత్రిని తన ఇంట్లో అరెస్టు చేసి, ఇడి కార్యాలయానికి తరలించారు. ఆ సమయంలో సిఆర్‌పిఎఫ్ జవాన్లను మోహరించారు. 'నేను కుట్రలో బాధితుడిని' అని తనను అదుపులోకి తీసుకున్న సమయంలో మంత్రి వ్యాఖ్యానించారు. ఈ దాడులను ఉద్దేశించి గురువారం బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఆరోగ్యం క్షీణిస్తే, బిజెపి దర్యాప్తు సంస్థపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. 'వారు (దర్యాప్తు సంస్థను ఉద్దేశించి) మానసికంగా మాత్రమే హింసిస్తారని,

# తమ దేశంలోకి వచ్చే వారికి సాల్వడార్ కొత్త నిబంధన

## భారత్, ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు వెయ్యి డాలర్లు కట్టాల్సిందే

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** భారతీయులు ఇకపై ఎల్ సాల్వడార్‌కు వెళ్లాలంటే1000 డాలర్ల ఫీజుచెల్లించాల్సిందే భారత్‌తోపాటు ఆఫ్రికాదేశాలకు ఎల్ సాల్వడార్ ఈ కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. భారత్, ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు సాల్వడార్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది ఇకపై తమదేశంలోకి రావాలంటే1000 డాలర్ల ఫీజు కట్టాలని ప్రకటించింది. ఈ మేరకు ఎల్ సాల్వడార్ పోర్ట్ అథారిటీ తమ అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఈదేశం మీదుగా అమెరికాకు వలసలను తగ్గించే ప్రయత్నంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అమెరికా పశ్చిమార్థగోళ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బ్రియన్ నిలకోలస్‌తో ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయిబ్ బెకెలీ సమావేశమయ్యారు. అక్రమ వలసలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఆ తర్వాత కొద్దిరోజులకే భారత్, ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రయాణికులపై ఎల్ సాల్వడార్ ఫీజు విధిస్తు నిర 23నుంచే ఈ ఫీజు అమల్లో తీసుకోవడం గమనార్హం. అక్టోబరు 23 నుంచే ఈ ఫీజు అమల్లోకి వచ్చింది. భారత్,57 ఆఫ్రికా దేశాల ప్రయాణికులు ఇకపై ఎల్ సాల్వడార్ వెళ్లాలంటే.. వ్యాట్ ఇతర చార్జీలు కలిపి1130 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఎల్ సాల్వడార్ ప్రధాన విమానాశ్రయం వినియోగం పెరుగుతుండటంతో ఈ చార్జీలను విధించినట్లు పోర్ట్ అథారిటీ తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ఫీజు ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎయిర్‌పోర్టు అభివృద్ధికి వినియోగించనన్నట్లు తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం భారత్ ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల రోజువారీ జాబితాను విమానయాన సంస్థలు సాల్వడార్ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని విమానయాన సంస్థలు ఈ తప్పని సరి ఫీజు గురించి తమ ప్రయాణికులకు టికెట్ బుకింగ సమయంలోనే నోటిపై చేస్తున్నాయి. ఆఫ్రికాతోపాటు పలుదేశాల నుంచి ఏటా చాలమంది అమెరికా మీదుగా యూఎస్‌కు అక్రమంగా వలస వెళ్లున్నారు. అమెరికా కస్టమ్స్ బోర్డర్ పెట్రోలింగ్ గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 3.2 మిలియన్ల మంది అక్రమంగా యూఎస్ వలస వచ్చినట్లు తేలింది. ఈ నేపథ్యంలో అక్రమ వలసలను అరికట్టేందుకు ఎల్ సాల్వడార్‌తో అగ్రరాజ్యం చర్చలు జరిపినట్లు సమాచారం.

# చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ మృతి

**బీజింగ్, అక్టోబరు 27:** చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ (68) కన్నుమూశారు. గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున ఆయన మరణించినట్లు అక్కడి మీడియా తెలిపింది. 2013 నుంచి మార్చి 2023 వరకు ఆయన చైనా ప్రధానిగా ఉన్నారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఈ యేడాది మార్చిలో ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. అనంతరం ఆయన షాంఘైలో విశ్రాంతి తీసుకొంటున్నారు. జిన్‌పింగ్ పదవీకాలం మూడోసారి పొడిగించకపోతే, లీ కెకియాంగ్ ఆ స్థానానికి పోటీపడే ప్రధాన వ్యక్తుల్లో ఒకరు. ఈ యేడాది జిన్‌పింగ్ ఆయన్ను పక్కనబెట్టి లీ చియాంగ్‌ను ప్రధానిగా చేశారు. పేకింగ్ యూనివర్సిటీలో లీ కెకియాంగ్ ఆర్థికవేత్తగా పనిచేశారు. స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను కెకియాంగ్ సమర్థించేవారు. కానీ జిన్‌పింగ్ మాత్రం మార్కెట్‌పై పూరినత నియంత్రణ ఉండాలని కోరుకొనేవారు. గత మార్చిలో చివరిసారిగా పబ్లిక్ మీటింగ్‌లో లీ మాట్లాడుతూ 'అంతర్జాతీయ పరిస్థితులు ఎంతగా మారినా చైనా అభివృద్ధి ఆగదు. యాంగ్జీ, యెల్లో నదులు వెనక్కి పారండం జరగదు' అని పేర్కొన్నారు. 2020లో ఓ సందర్భంలో మాట్లాడుతూ, చైనాలో 60 కోట్ల మంది ప్రజలు నెలకు కేవలం 140 డాలర్లత బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. ఇవి దేశంలోని ఆర్థిక అసమానతలపై చర్చకు దారితీశాయి. చైనాలో ఆర్థిక సమస్యలను గుర్తించడం అంటే పరిష్కారాలను వెతకడమనే అని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా సిసిపిలో ఇంజినీర్ల ఆధిపత్యం ఎక్కువ. కానీ లీ ఆర్థిక వేత్త కావడం విశేషం. చైనాలోని అన్హుయి ప్రావిన్సలో గల ఓ కమ్యూనిస్టు పార్టీ అధికారి ఇంట్లో లీ కెకియాంగ్ జన్మించారు. దేశంలో సాంస్కృతిక విప్లవం సమయంలో లీ పొలం పనులు చేసేవారు. కానీ ఆ తర్వాత చైనా కమ్యూనిస్టు పార్టీలో లీ రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.





# బిజెపికి బిగ్‌షాక్ - సొంతపార్టీ ఏర్పాటు చేసిన రెబల్ నేత నారాయణ్ త్రిపాఠి

**భోపాల్ , అక్టోబరు10:** మధ్య ప్రదేశ్ అసెంబ్లీ నెన్ని కలవేల బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ మంత్రి నారయణ్ త్రిపాఠి తిరుగు బాటు బావుటా ఎగుర వేశారు. సొంత పార్టీ ఏర్పాటు చేశారు. విద్య జనతా పార్టీ పేరుతో పార్టీని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 25 మంది అభ్య ర్థుల జాబితాను శుక్రవారం విడుదల చేశారు. మైహర్ అసెంబ్లీ నియోజక వరగనం నుంచి నారాయణ్ రాణే పోటీ చేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి రెండో పెళ్లి చేసుకోరాదు అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**గువాటీ, అక్టోబరు10:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండవ పెండ్లి చేసుకోరాదని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు. తమ సర్వీస్ నిబంధనల ప్రకారం అసోం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండో వివాహానికి అనర్హుడని చెప్పారు. ఏదైనా మతంలోమీరు రెండో వివాహం చేసుకునే వెసులుబాటు ఉంటే అందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉద్యోగి మరణాంతరం పెన్షన్ గురించి ఇద్దరు భార్యల మధ్య వివాదం తలెత్తుతోందని ఇలాంటి అంశాలను పరిష్కరించడం సంక్షిష్టంగా మారినట్లు గుర్తించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండో వివాహం చేసుకోరాని సర్వీసు నిబంధనలు ఎప్పడి నుంచోఉన్నాయని, అయితే ప్రస్తుతం ఈ నిబంధనలను అవలు చేయాలని నిర్ణయించుకు న్నామని సీఎం చెప్పారు. అక్టోబర్ 20న అదనపు ప్రధాన కార్యదర్శి నీరజ్ వర్మ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఉత్వర్వులు జారీ చేశారు.



బహు భార్యత్వాన్ని నిషేదిస్తూ ఓ చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన క్రమంలో అసోం సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసోం అడ్వకేట్ జనరల్ దేవజిత్ లోన్ సైకియా నేతృత్వంలో అసోం ప్రభుత్వం బహుభార్యత్వ రద్దుపై ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని కూడా నియమించింది.


## CSB Bank
Trusted Heritage Smart Future

### PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 76 | PEDDAPURAM | MASABATTULA DAIVA KRUPAVARAM | 7462432 | 1 | 327822.46 | 70.7 |
| 77 | PEDDAPURAM | NATHIPAM VEERA SURYA PRAKASH | 7480236 | 2 | 294873.02 | 64.7 |
| 78 | PEDDAPURAM | NUNE KALYANI | 4591652 | 1 | 182724.58 | 39.5 |
| 79 | PEDDAPURAM | PAALIKA DURGA PRASAD | 7674244 | 1 | 270899.08 | 58.9 |
| 80 | PEDDAPURAM | PRAGADAREDDI MANESWARARAO | 4450173 | 1 | 193856.65 | 42.1 |
| 81 | PEDDAPURAM | PUPPALLA DHANA LAKSHMI | 7671527 | 2 | 1408286.7 | 303.9 |
| 82 | PEDDAPURAM | SREERANGAM UDAYA KUMAR | 7468137 | 1 | 749879.63 | 167.4 |
| 83 | PEDDAPURAM | SUNKARA SRIRAMA CHANDRA MURTY | 7388664 | 3 | 884521.26 | 200.7 |
| 84 | PEDDAPURAM | THOTA V V S N S BHAGAVAN | 4435486 | 1 | 67713.62 | 14.8 |
| 85 | PEDDAPURAM | VANAPALLI DORABABU | 4480831 | 1 | 193314.48 | 42.1 |
| 86 | PEDDAPURAM | VANAPARTHI SATISH KUMAR | 7453804 | 4 | 761476.57 | 163.5 |
| 87 | PEDDAPURAM | VOODI SIVA KUMAR | 4590876 | 2 | 79607.82 | 17.6 |
| 88 | TUNI | BOTTA BABJI | 7425794 | 1 | 293866.63 | 64.5 |
| 89 | TUNI | DEVULAPALLI VENKATA SITHA RAMAKRISHNA HANUMAN PRASAD | 7395709 | 1 | 94095.96 | 20.5 |
| 90 | TUNI | KADIYALA DINESH BABU | 7648288 | 1 | 254151.06 | 56.1 |
| 91 | TUNI | KANDALA PAIDAMMA | 7453527 | 1 | 57460.94 | 51.6 |
| 92 | TUNI | POTHANASETTI APPALARAJU | 7669491 | 1 | 1046836.3 | 225.6 |
| 93 | TUNI | RACHAMALLA SREEJA | 7365791 | 1 | 590841.85 | 127 |
| 94 | TUNI | SIRIPINA GOPI | 7485470 | 1 | 198080.88 | 43 |
| 95 | RAVULAPALEM | BUDDIREDDY NARSHIMMURTHY | 7446080 | 1 | 104523.25 | 22.5 |
| 96 | RAVULAPALEM | DASARI APPARAO | 7533696 | 2 | 199115.5 | 46.4 |
| 97 | RAVULAPALEM | DUNABOYINA MURALIDHAR | 4577820 | 1 | 62843.44 | 13.9 |
| 98 | RAVULAPALEM | GANDHAM VEERESH KUMAR | 4583337 | 1 | 141322.14 | 31.2 |
| 99 | RAVULAPALEM | GUTTULA SATYA SATISH | 4595268 | 1 | 162490.32 | 35.1 |
| 100 | RAVULAPALEM | JAMPA PARDHA SARADHI | 4515971 | 2 | 52353.44 | 11.5 |
| 101 | RAVULAPALEM | JITTUGA SATYA RAM PRASAD | 7673255 | 1 | 110234.31 | 23.8 |
| 102 | RAVULAPALEM | KATTA RAMESH | 4576092 | 1 | 14594.94 | 3.6 |
| 103 | RAVULAPALEM | KOMMARA SATYANARAYANA | 7664651 | 2 | 200601.83 | 44.1 |
| 104 | RAVULAPALEM | KONDETI RAHUL | 4586480 | 1 | 17847.69 | 3.9 |
| 105 | RAVULAPALEM | KOPPISETTI ARUNA KUMARI | 7675823 | 1 | 139601.54 | 30.3 |
| 106 | RAVULAPALEM | MATTAPARTHI NARASIMHA BANGARAM | 7561179 | 1 | 137719.35 | 29.7 |
| 107 | RAVULAPALEM | MOTURI SURYACHANDRA | 4591309 | 1 | 167517.64 | 36.1 |
| 108 | RAVULAPALEM | PAPPULA ANANDA RAJU | 4594321 | 1 | 101767.64 | 22 |
| 109 | RAVULAPALEM | THEEGI REDDY RAMBABU | 4577442 | 1 | 17361.94 | 3.9 |
| 110 | RAVULAPALEM | THOTAKURA SIVA RAMAKRISHNA | 7558204 | 2 | 167273 | 39.3 |
| 111 | RAVULAPALEM | VEETI DHANARAJU | 7455698 | 3 | 105523.69 | 23.6 |
| 112 | RAVULAPALEM | YALAMARTHI SRINIVASA HANUMAN | 7363505 | 3 | 633954.91 | 139.3 |
| 113 | SUNKARAPALEM | ADABALA SAMBASIVA RAO | 7400059 | 2 | 322532.5 | 69.1 |
| 114 | SUNKARAPALEM | AKULA SATYAVATHI | 7671995 | 2 | 325585.77 | 70 |
| 115 | SUNKARAPALEM | BAVISETTI VENKATESWARLU | 7670485 | 1 | 258415.49 | 55.5 |
| 116 | SUNKARAPALEM | CHEKKA VEERABABU | 7668154 | 1 | 187202.65 | 40.1 |
| 117 | SUNKARAPALEM | CHELLI LOVATHALLI | 7637128 | 1 | 65143.58 | 14 |
| 118 | SUNKARAPALEM | CHIKKALA GANGADHARA SRI RAMAMURTHY | 7610372 | 3 | 440191.02 | 95.4 |
| 119 | SUNKARAPALEM | CHILLA SESHAPANPU | 7674993 | 1 | 136081.34 | 29.3 |
| 120 | SUNKARAPALEM | CHIRAVURI SATYA SIVAJI VARMA | 7670843 | 2 | 910044.21 | 195.7 |
| 121 | SUNKARAPALEM | CHITTIMENU SRINUVAS | 7545766 | 1 | 39298.6 | 8.4 |
| 122 | SUNKARAPALEM | DANGUDUBIYYAM CHANDRASHEKER | 7422657 | 4 | 139601.38 | 29.9 |
| 123 | SUNKARAPALEM | JEENU VEERABABU | 7659882 | 2 | 323435.76 | 71 |
| 124 | SUNKARAPALEM | KATTA VENKATESH | 7668869 | 2 | 122846.34 | 26.4 |
| 125 | SUNKARAPALEM | MALLADI DILEEP | 7381632 | 3 | 602066 | 126.1 |
| 126 | SUNKARAPALEM | MEESALA SIVA RAMAKRISHNA | 7404766 | 2 | 314810.34 | 67.8 |
| 127 | SUNKARAPALEM | OLETI SARADA ESWARI | 7589896 | 1 | 37236.44 | 8 |
| 128 | SUNKARAPALEM | PAYASAM VENKATESH | 7673818 | 1 | 193182.84 | 41.6 |
| 129 | SUNKARAPALEM | POLISETTI ARJUNARAO | 7485528 | 5 | 616332.52 | 133.2 |
| 130 | SUNKARAPALEM | REVU DURGA DEVI | 7624622 | 1 | 53970.45 | 11.6 |
| 131 | SUNKARAPALEM | REVU DURGAPRASAD | 7469097 | 1 | 84265.92 | 17.6 |
| 132 | SUNKARAPALEM | SUDARSHNAM KRISHNA NARASIMHACHARYULU | 7380494 | 1 | 118241.18 | 25.1 |
| 133 | SUNKARAPALEM | THOLAPU ASIRAYYA | 7605378 | 1 | 70254.74 | 15.1 |
| 134 | SUNKARAPALEM | UNDRAJAVARAPU NANI BABU | 7455469 | 1 | 26226.56 | 5.7 |
| 135 | SUNKARAPALEM | YADLA CHAITANYA | 7446129 | 4 | 191569.81 | 41.6 |
| 136 | ANNAVARAM | BANGARU SIVA LAKSHMI | 4591756 | 1 | 136798.64 | 29.5 |
| 137 | ANNAVARAM | INAKOTI KANTHAM | 4590757 | 2 | 265576.47 | 58.9 |
| 138 | ANNAVARAM | PENDYALA LOVARAJU | 7528425 | 3 | 386636.25 | 84.7 |
| 139 | ANNAVARAM | RACHAMALLA SREEJA | 7365791 | 1 | 242418.25 | 53 |
| 140 | ANNAVARAM | YADALA KRISHNA | 4576926 | 4 | 321941.86 | 71.6 |
| 141 | KOTHAPETA | AKULA NAGESWARARAO | 7486528 | 1 | 69310.75 | 15.2 |
| 142 | KOTHAPETA | ANALA MANIKYALARAO | 7459429 | 2 | 138122.25 | 31.5 |
| 143 | KOTHAPETA | BANDARU DURGADEVI | 4590870 | 1 | 16345.57 | 3.5 |
| 144 | KOTHAPETA | BANDI RAMBABU | 7515993 | 2 | 928791.5 | 197.8 |
| 145 | KOTHAPETA | BHUPATIRAJU SATYANARAYANARAJU | 7595124 | 1 | 39215.26 | 8.4 |
| 146 | KOTHAPETA | BOKKA VENKATESWARARAO | 7508313 | 3 | 258354.6 | 57.5 |
| 147 | KOTHAPETA | CHAGANTI VEERA MALLESWARA SHARMA | 7508133 | 3 | 331665.27 | 72 |
| 148 | KOTHAPETA | CHILLI KUMAR | 4571513 | 2 | 104853.23 | 22.5 |
| 149 | KOTHAPETA | DANGETI SURIBABU | 4586757 | 1 | 109260.94 | 23.4 |
| 150 | KOTHAPETA | GATTI SRI SATYA HARICHANDRA SRIMANNARAYANA KISHORE | 4590056 | 1 | 111012.83 | 24 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

EAST GODAVARI 28 October 2023

# నేడు భావనారాయణ స్వామి ఆలయం మూసివేత



**కాకినాడ రూరల్, అక్టోబర్ 27(ప్రభాతవార్త)**

సర్పవరం క్షేత్రంలో స్వయంభుగా కొలువైన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయం చంద్రగ్రహణం ప్రారంభ సమయంలో శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి మూసి వేయబడుతుందని, తిరిగి గ్రహణ శుద్ధి అనంతరం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి దర్శనములు ప్రారంభించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి జొన్నాడ భీమ శంకరం, ఆలయ చైర్మన్ పుల్లా నారాయణరావు ఒక ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

# దసరా ఉత్సవాల్లో కత్తి విన్యాసాలు భేష్ - ప్రదర్శకులకు డీఎస్పీ సత్కారం

**అమలాపురం టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త.**

బుధవారం రాత్రి జరిగిన దసరా చెడీ తాలింఖానా ఉత్సవాలలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మామిడిపల్లి రాంబాబు, పెద్ద శేషు ప్రదర్శించిన కత్తి విన్యాసాలను అమలాపురం డీఎస్పీ అంబికా ప్రసాద్ గారు తిలకించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు, యువతకు కూడా ఈ విద్యలు నేర్పించాలని కోరారు. అనంతరం మామిడిపల్లి రాము, పెద్ద శేషు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గండు వీధి మైనర్స్ పార్టీ సభ్యులు మామిడిపల్లి ఆదినారాయణ, సాధనాల సురేష్, మలిశెట్టి వీరాస్వామి, మామిడిపల్లి నాని, పాల్గొన్నారు.



# ఇందుపల్లిలో బాల్యవివాహాలకు సన్నద్ధం బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే జైలుకే

**అమలాపురం రూరల్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లిలో బాల్యవివాహాలు చేసేందుకు పలువురు సన్నద్ధమయ్యారు. దాంతో ఈ విషయం తెలుసుకున్న ఐసీడీఎస్, పోలీస్, హెల్త్ శాఖల అధికారులు శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివాహ వయస్సు రాకుండా బాల్య వివాహాలు ప్రోత్సహించిన, చేసుకున్న చట్టపరంగా జైలు శిక్ష తప్పదంటూ సీడీపీవో విజయకుమారి హెచ్చరించారు. అయినా సరే తగ్గేదేలే అన్నట్లుగా వారి నుండి సమాధానం రావడంతో చేసేదేమీ లేక అధికారులంతా ఇందుపల్లి హైస్కూల్లో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివాహ వయస్సు బాలికకు 18 సంవత్సరాలు, మగవారికి 21 సంవత్సరాలు నిండాలన్నారు. వయస్సు నిండకుండా వివాహం చేస్తే చట్టపరంగా జరిమానా తో పాటు రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని సీడీపీవో హెచ్చరించారు.



# మేరీ మట్టి మేరీ దేశ్ లో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతో నీరు మట్టి, బియ్యం సేకరించాం

## -"మా భూమి మా దేశం" కలశ యాత్ర విజయవాడ నుంచి ఢిల్లీ వరకు - కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, స్వంతంత్ర్య స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో శాసన సభ్యులు ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ కలశ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత, పిల్లలు చిన్నప్పటి నుంచి దేశభక్తి పెంపొందించు కోవాలని అన్నారు. మన దేశ సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించటానికి వివిధ ప్రాంతాల నుంచి మట్టిని, నీరును సేకరించే పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లాలోని 18 మండలాలు, మూడు పట్టణ ప్రాంతాల నుంచి మట్టి , నీరు, బియ్యం సేకరించి ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. శనివారం విజయవాడ నుంచి ప్రత్యేక రైలు ద్వారా రాష్ట్రం లోని 26 జిల్లాల నుంచి వచ్చే అధికారుల నేతృత్వం లోని బృందాలు విజయవాడ చేరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 గ్రామ పంచాయతీల నుంచి ఆమేరకు సేకరణ చేపట్టి, ప్రతి మండలం నుంచి 5రెండేసి కలశాలు జిల్లా ప్రధాన కేంద్రానికి చేరుకున్నట్లు తెలిపారు. జిల్లా తరపున నోడల్ అధికారిగా డ్వామా ఏ వో జే.సూర్యనారాయణ ను నియమించడం జరిగిందని పేర్కొన్నారు.తొలుత కలెక్టరేట్ నందు శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కలెక్టర్ మాధవీలత, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, , ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామా) పి. జగదాంబ తదితరులు కలశ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, , ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామా) పి. జగదాంబ, డ్వామా ఏ పి డిలు జీ. శ్రీనివాస్, పి ఎస్ అప్పల రాజు, ఏ వో జే.సూర్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు, న్యాక్ విద్యార్థులు పాల్గొన్నారు.




# చంద్రబాబు భద్రతపై అప్రమత్తంగా ఉన్నాం -జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

చంద్రబాబు సెక్యూరిటీపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని 24 గంటలూ సెక్యూరిటీతో పాటు అడిషనల్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ నడుస్తుందని జైళ్ళ శాఖ డిఐజి రవికిరణ్ తెలిపారు. జైలు చుట్టూ ఐదు వాచ్‌టవర్స్ ఉన్నాయని. బీపీఓ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ జరుగుతుంది. ప్రతీ గంటకో మారు గార్డ్ సెర్చ్ చేస్తున్నామన్నారు. ఎస్పీతో మాట్లాడి ప్రత్యేకంగా సెంట్రల్ పోలీస్ లైన్ టీమ్‌తో జైలు చుట్టుపక్కలా వాచింగ్ నడుస్తుందని ఈనెల 22వ తేదీన జైలు వాటర్ ట్యాంక్ వైపు ఒక డ్రోన్ తిరిగిందని నార్త్‌ఈస్ట్ వాచ్‌టవర్ గార్డు నుంచి మాకు సమాచారం వచ్చిందని. క్లోజ్డ్ జైల్ వైపు ఆ డ్రోన్ రాలేదన్నారు. దీనిపై మేం జైళ్లశాఖ నుంచి అధికారికంగానే సమీప పోలీసుస్టేషన్‌కు కమ్యూనికేషన్ అందించామని ఆ తర్వాత మా జైల్‌పై ఎలాంటి డ్రోన్స్ రాకపోకలు జరగలేదని తెలిపారు.మావోల పేరుతో వచ్చిన లేఖ వరిజినల్ కాదని. అది నకిలీ లేఖగా గుర్తించామని చంద్రబాబుకు సంబంధించిన బెదిరింపు లేఖ ఫేక్ అని విచారణలో తేలిందన్నారు. జైలు నుంచి చంద్రబాబు రాశారంటూ బయటకొచ్చిన లెటర్‌కు జైలు అధికారుల అటెస్టేషన్ చేయలేదని జైల్లోకి వచ్చే ప్రతీ ఖైదీని పూర్తిగా తనిఖీ చేశాకనే లోపలికి అనుమతిస్తామని శ్రీనివాస్ అనే ఖైదీని రిమాండ్‌కు తెచ్చినప్పుడు ఆయన వద్ద ఒక బటన్ కెమెరా ఉన్నట్లు గుర్తించామని వెంటనే దాన్ని స్వాధీనం చేసుకుని తనిఖీ చేయగా అందులో ఎలాంటి జైల్ ఫుటేజీ లేదని అతని ఫ్యామిలీ ఫోటోస్ రెండు ఉన్నాయన్నారు. మేం స్వాధీనం చేసుకున్న కెమెరాను కూడా పోలీసు వారికి అప్పగించామని దాన్ని రిమాండ్ ఖైదీ ఎందుకు తెచ్చారనే విషయంపై దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.చంద్రబాబు వచ్చిన దగ్గర్నుంచీ ఈరోజు వరకు గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరిన దాఖల్లాల్లేవు. అది ఎప్పటికీ జరిగే అవకాశమేలేదనిచంద్రబాబు కుడి కంటి కేటరాక్ట్ ఆపరేషన్‌కు సంబంధించి రాజమండ్రి జీజీహెచ్ వైద్యులను సంప్రదించామని వారు పరీక్షలు చేశారన్నారు.చంద్రబాబుకు ఇమ్మెచ్యూర్ కేటరాక్ట్ ఉన్నట్టు వైద్యులు



గుర్తించారని. కొంత సమయం తర్వాతైనా ఆపరేషన్ చేయించుకోవచ్చని వైద్యులు సూచించారన్నారు. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి మేము ఎలాంటి తప్పుడు రిపోర్టు బయటకు ఇవ్వలేదని ఆయన ఆరోగ్య నివేదికలను ఎప్పటికప్పుడు కోర్టుకు సమర్పిస్తున్నామని. జైల్లో భద్రతకు సంబంధించి స్నేహా బ్యారెక్‌లో చంద్రబాబును ఏ రూమ్‌లో ఉంచామన్న విషయం బయటకు వెల్లడించామని జైల్లో చంద్రబాబును ఫోటో తీసిన వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఇప్పటికే విచారణ కొనసాగు తుందన్నారు చంద్రబాబు తనకు గతంలో ఉన్న ఎలర్జీల గురించి ప్రభుత్వ వైద్యులకు చెప్పారు. దీనికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు రెండు లెటర్లు కూడా రాశామని చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి వ్యక్తిగత వైద్యున్ని సంప్రదించి ఎలాంటి చికిత్స అవసరమో సజెషన్ ఇవ్వాలని భువనేశ్వరి గారికి కూడా తెలియజేశాం. ఇదే విషయాన్ని కోర్టుకూ తెలియపరిచామని డిఐజి రవికిరణ్ తెలిపారు.

రాజమండ్రి సెంట్రల్ జైల్ బయట వైపు 24 గంటలపాటూ డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో పకడ్బందీగా వాచ్ జరుగుతుందని రాజమండ్రి ఎస్పీ జగదీష్ తెలిపారు. జైలు చుట్టుపక్కల అన్ని వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంటిన్యూస్ మానిటరింగ్ జరుగుతుందని మావోయిస్టు లేఖ అనే దానిపై పూర్తిగా లోతైన విచారణ చేయించాం. అది ఫేక్ లెటర్ అని గుర్తించామని చెప్పారు.

# ఉద్యోగుల పని తీరుపై డిఎల్ డిఓ సీరియస్... వార్త కథనానికి స్పందన...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం కామనగురువు గ్రామ సచివాలయం-1 ఉద్యోగుల పని తీరుపై డిఎల్ డిఓ విజయ థామస్ సీరియస్ అయ్యారు. వారి పనితీరుపై పర్యవేక్షణ కొరవడిందంటూ పంచాయితీ కార్యదర్శికి తాఖీదులు ఇచ్చారు. ఉద్యోగులు విధులు ఎక్కడో- సచివాలయంలో ఖాళీ కుర్చీలు అంటూ వార్త జిల్లా ఎడిషన్ లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి డిఎల్ డిఓ విజయ థామస్, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావులు స్పందించారు. కామనగురువు గ్రామ సచివాలయం-1లో ఉద్యోగుల పనితీరుపై డిఎల్ డిఓ విచారణ చేపట్టారు. తీరు మార్చుకోకపోతే ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. ఇకనుండి ఉదయం, సాయంత్రం కూడా అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేయాలంటూ ఆదేశించారు. మూమెంట్ రిజిస్టర్ లో పేర్కొన్న విధంగానే నడవాలంటే తేల్చి చెప్పారు. అంతేకాకుండా సచివాలయ ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు సరిగ్గా పర్యవేక్షించకపోవడం వల్లే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయంటూ కార్యదర్శికి తాఖీదు ఇచ్చారు. అదేవిధంగా ఎంపీడీవో కూడా తాఖీదు జారీ చేశారు. ఈ ఉద్యోగుల పనితీరు కారణంగా కార్యదర్శి తాఖీదులు అందుకోవలసిన పరిస్థితులు తలెత్తాయి.

# జగనన్న కు చెబుదాం లో 138 అర్జీలు - కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**



మండల స్థాయిలో జేకేసి నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయి లో ప్రజా సమస్యలని తెలుసుకుని ,వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో రాజమహేంద్రవరం రూరల్ "జగనన్నకు చెబుదాం" నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎపి గ్రీనింగ్ %౮% సుందరికరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, జేసీ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె . మాధవీలత మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాల మేరకు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కారం చూపాలన్నారు. ఆమేరకు ప్రతి ఒక్క అర్హత కలిగిన అర్జీలను వారం రోజుల లోగా పరిష్కారం చూపడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు ఆమేరకు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. జేకేసి లో స్వీకరించిన అర్జీలను ఆన్లైన్ లో నమోదు చెయ్యడం తో పాటు వాటి తదుపరి పరిష్కార చర్యల ప్రగతిని పర్యవేక్షణ చేసేందుకు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్దేశించిన సమయంలో పరిష్కారం కానీ వాటి విషయంలో సంబంధిత జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారి సిబ్బంది వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం నేపథ్యంలో నిర్వహిస్తున్న జేకేసి ద్వారా రాజమండ్రి రూరల్ నియోజక వర్గ సమస్యల ను పరిష్కరించాలని కోరారు. అటు పట్టణ గ్రామీణ ప్రాంతాల కలయిక వల్ల కొన్ని పనుల్లో జాప్యం జరుగుతోందని, వాటికి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. జల జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులకు చెంది నిధులను ఖర్చు చెయ్యక పోవడం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలని కోరారు. గ్రామీణ నియోజక వర్గ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిన పనులను వేగవంతం చేయాలని కోరారు.ఎపి గ్రీనింగ్ సుందరికరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టడం జరుగుతోందని అన్నారు. 1902 , జేకేసి కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చెయ్యడం జరుగుతోందని అన్నారు. మరింత జవాబుదారీతనం ఉండటం కోసం మండల స్థాయి జేకేసి చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ జిల్లా అధికారులు పి.జగదంబ, కేవి కృష్ణ రావు, జి. శ్రీనివాస రావు, ఎస్ జి టి సత్య గోవింద్, ఏ. ముఖ లింగం, ఎన్ వి సత్యనారాయణ, కె. విజయ కుమారి, జీ. పరశురామ్, ఎస్బివి రెడ్డి, ఏ బి వి రెడ్డి , ఎస్. అబ్రహం, కె యస్ జ్యోతి, డా కే. వేంకటేశ్వర రావు , డా ఏం. సనత్ కుమారి, కె. విజయ కుమారీ, వల్లి, సునీల్ కుమార్, ఎస్. మాధవ రావు, జేవి సత్యనారాయణ, ఇతర జిల్లా మండల, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలు లో జగనన్న ఆరోగ్య సురక్ష

-అక్టోబర్ 27, 28 సెంట్రల్ జైలు లోని ఖైదీలకు జె ఏ ఎస్ వైద్య శిబిరం

- తొలిరోజు 572 మంది 5ఖైదీలకు వైద్య సేవలు

-అక్టోబర్ 30 ప్రత్యేక మహిళా కారాగారం లో విద్య శిబిరం

-జైల్ సూపరింటెండెంట్ ఎస్ . రాహుల్

- జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా పి. ప్రియాంక

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**



రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు లోని ఖైదీల కోసం జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత చొరవతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగిందని జైల్ సూపరింటెండెంట్ ఎస్ . రాహుల్ పేర్కొన్నారు.స్థానిక సెంట్రల్ జైల్ లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు ఎస్. రాహుల్ మాట్లాడుతూ, తొలిరోజు 572 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఖైదీలకు స్పెషలిస్ట్ డాక్టర్లు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి, తదనుగుణంగా తదుపరి వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా పి. ప్రియాంక మాట్లాడుతూ, మొత్తం 9 విభాగములకు చెందిన స్పెషలిస్ట్ తొలి రోజు పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. ఆ క్రమంలో కంటి సంబంధ సమస్యల తో పాటు, హుద్రోహ, జనరల్ మెడికల్, అర్థో పెడిక్, తదితర సేవలు అందించినట్లు తెలిపారు. జగనన్న కంటి వెలుగు కింద ఉచితంగా కంటి అద్దాలు అంద జేయనున్నట్లు తెలిపారు. కార్డియాలజీ, అర్థో పెడిక్ , అప్త మలజి, డెంటల్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, డెంటల్, సైకాలజీ, ఈ ఎన్ టి, సైకాలజీ విభాగాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు ఇద్దరు చొప్పున ఈ శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రత్యేక మహిళా కారాగారంలో ఈనెల 30 న మహిళా కారాగారంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్ల తో పాటు గైనిక్ డాక్టర్లు కూడా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.

# జిల్లా ఓటర్ల జాబితా విడుదల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ- 2024 కు సంబంధించి శుక్రవారం ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులకు శుక్రవారం సమర్పించారు. నియోజకవర్గపు సంఖ్య 42 రామచంద్రపురం అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో 98 వేల 417 పురుష ఓటర్లు 99 వేల 578 స్త్రీలు ఆరుగురు ట్రాన్స్ జెండర్స్ వెరసి 1,98,001 మంది ఓటర్లుగా నమోదు కాబడ్డారన్నారు. అదే విధంగా 43 ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 1,19,406 మంది పురుషులు, 1,19,091 మంది స్త్రీలు వెరసి 2,38,497 మంది ఓటర్లుగా నమోదు కాబడ్డారన్నారు. 44 అమలాపురం ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గంలో1,03,228 మంది పురుషులు, 1,03,155 మంది స్త్రీలు వెరసి 2,06,383 మంది ఓటర్లుగా నమోదు కాబడ్డారన్నారు. 45 రాజోలు ఎస్సీ అసెంబ్లీ నియో జకవర్గం లో 94,963 మంది పురుషులు, 96,725 మంది స్త్రీలు ఒక ట్రాన్స్ జెండర్ వెరసి 1,91,689 మంది ఓటర్లుగా నమోదు అయ్యార న్నారు. 46 పి.గన్నవరం ఎస్సీ అసెం బ్లీ నియోజకవర్గంలో 97,643 మంది పురుషులు, 95,826 మంది స్త్రీలు ఆరుగురు ట్రాన్స్ జెండర్స్ వెరసి 1,93,475 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. 47 కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం లో 1,22,008 మంది పురుషులు, 1,23,342 మంది స్త్రీలు ఐదుగురు ట్రాన్స్ జెండర్స్ వెరసి 2,45,355 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. 48 మండపేట అసెంబ్లీ నియోజకవర్గం లో 1,05,084 మంది పురుషులు, 1,10,306 మంది స్త్రీలు నలుగురు ట్రాన్స్ జెండర్స్ వెరసి 2,15,394 మంది ఓటర్లుగా నమోదయ్యా రన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 7,40,749 మంది పురుష లు,7,48,023 మంది స్త్రీలు 22 మంది ట్రాన్స్ జెండర్స్ వెరసి 14,88,794 మంది ఓటర్లుగా ఇ ప్పటి వరకు నమోదయ్యారన్నారు

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**అమలాపురం రూరల్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త):**

అధిక పోషక విలువలు కలిగిన పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఈఓపీఆర్డీ జి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం సాకుర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఈఓపీఆర్డీ మల్లిఖార్జునరావు, సీడీపీవో విజయ కుమారి, వైస్ ఎంపీపీ పొలమూరి బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావులు పరిశీలించారు. ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను వీరు సందర్శించారు. ఒకరికి తగ్గట్టుగా మరొకరు అన్నట్లుగా రకరకాల వంటకాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు వంటి పోషకాహారాన్ని స్టాల్స్ లో ఏర్పాటు చేశారు. బాలామృతంతో తయారు చేసిన పిండి వంటలు ప్రతీ ఒక్కని నోరూరించాయి. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ శాఖ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులంత క్రమం తప్పకుండా తీసుకుంటే తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని వివరించారు. సీడీపీవో విజయకుమారి మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య విభాగాల్లో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు.. ఈ కార్యక్రమంలో వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షులు బొక్కా నరసింహామూర్తి, డాక్టర్లు శాంతిలక్ష్మి, వాసునాయక్, సూపర్వైజర్ కామేశ్వరరావు, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, పొలమూరి ధర్మపాల్, పొలమూరి చిన్న, రాము, కార్యదర్శి రామ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## సాగునీరు అందించేందుకు చర్యలు ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానం శివారు గ్రామమైన దరియాలతిప్ప లోని పంట పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని శుక్రవారం పలువురు రైతులు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం పంట పొలాలన్నీ ఈనె దశకు చేరుకున్నాయని ఈనేపథ్యంలో సాగునీరు అందకపోతే పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వస్తుంది అన్నారు .దీనికి స్పందించిన ఆయన శివారు ప్రాంతాల్లోని పంట పొలాలను పరిశీలించారు. అనంతరం పిడబ్ల్యుడి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి సాగునీటి ని సక్రమంగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆంధ్ర ప్రాంత సాగునీటి అధికారులతో సైతం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు మెల్లం శ్రీనివాసరావు, సపతి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసిన పరిపాలన అధికారి మునిస్వామి

**యానం అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానంలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను శుక్రవారం వివిధ రాజకీయ పక్షాల సమక్షంలో పరిపాలనాధికారి మునిస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 9 లోగా డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను తెలుపవచ్చని దీనికి రాజకీయ పార్టీ సహకరించాలని కోరారు. జనవరి 5న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఓటుతో ఆధార్ అనుసంధానం 95% పూర్తయిందని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం యానం ఓటర్లు 38,832 ఉన్నారని దీనిలో పురుషులు 18711 మంది మహిళా ఓటర్లు 20021 మంది ఉన్నారని తెలిపారు. యానంలో ట్రాన్స్ జెండర్లు ఎవరు లేరని తెలిపారు.16వ పోలింగ్ బూత్ ని మార్పు చేశామని ఈ పోలింగ్ బూత్ ని ఇందిరాగాంధీ గర్ల్స్ ప్రైమరీ స్కూల్ లోకి మార్చమని తెలిపారు. అనంతరం రాజకీయ ప్రెసిడెంట్లకు ఓటర్ లిస్ట్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాన్ని దినేష్ , బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, ఎన్ ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి సామ్యూల్ , అన్న డీఎంకే పార్టీ ప్రెసిడెంట్ మంచాల సత్యసాయి కుమార్, బీఎస్పీ పార్టీ ప్రెసిడెంట్ ధూళిపూడి మాధవ వెంకన్న(మధు) డీఎంకే అధ్యక్షుడు భాషా, తదితరులు పాల్గొన్నారు.



## బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ పై అవగాహన.

**మామిడికుదురు.అక్టోబర్27 ప్రభాతవార్త.**

నవంబరు ఒకటో తేదీ నుండి గడప గడపకు జరుగనున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నేపథ్యంలో మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబరు ఒకటో తేదీ నుండి జరుగనున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని, గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటే అమలు జరిగే సంక్షేమ పథకాలను గూర్చి వారికి తెలియజేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూదా బాబ్జీ,కోలా సత్తిబాబు,మద్దాల పెదకాపు,బోనం బాబు,జాలెం సుబ్బారావు, చుట్టుగుల్ల కిషోర్,గంధం భాస్కరరావు,దొంగ సత్యనారాయణ,చుట్టుగుల్ల దుర్గాదేవి,రాయుడు శ్రీనివాస్,గాది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డ్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ

**యానం అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం,పుదుచ్చేరి, మాహే కారైకాల్ రీజన పరిధిలోని పుదుచ్చేరి పోలీస్ శాఖ లో ఖాళీగా ఉన్న హోంగార్డు పోస్టులకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. యానం-25, మహే-37, కరేకల్-68, పుదుచ్చేరి 290 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 30 నుంచి నవంబర్ 29వ తేదీల్లోగా అర్హులైన అభ్యర్ధులు రిక్రూట్మెంట్. పివై. జి ఓ వి. ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా యానంకు కేటాయించిన ఒక మహిళ హోంగార్డు కు సైతం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# జగనన్నకు చెబుదాం కు విశేష స్పందన, విజయవంతం

## - జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ సూపు ర్అజయ్ కుమార్

**ఆత్రేయపురం, అక్టోబర్ 27 ( ప్రభాతవార్త )**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం! కార్యక్రమానికి మండల ప్రజల నుంచి విశేష స్పందన వ్యక్తమైనట్లు, పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి విజ్ఞప్తులు అందినట్లు, కార్యక్రమం విజయ వంతమైనట్లు జాయింట్ కలెక్టర్ శ్రీ వాస్ సూపు ర్ అజయ్ కుమార్ తెలిపారు. ఆమె ఆత్రేయపురం మహారాజా ప్యాలెస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మండలం వివిధ గ్రామాల ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. సమస్యలు పై తక్షణం స్పందించి పరిష్కారం కోసం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో పరిష్కారం గురించి చర్చించారు. కాగా పులిదిండి గ్రామానికి చెందిన రైతు అభివృద్ధి సలహా కమిటీ చైర్మన్ కనుమూరు శ్రీను రాజు గ్రామంలో రహదారులు డ్రైన్లు నిర్మించాలని కోరారు. అలాగే ర్యాలీ గ్రామానికి చెందిన ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, ఆ గ్రామ ప్రజలు బడుగు వికాస్ సబ్సిడీలు జమ కావడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై విజ్ఞప్తులు జాయింట్ కలెక్టర్, జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆత్రేయపురం ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, ఎంపీడీవో నాతి బుజ్జి,డిపిఓ కృష్ణ మోహన్, డిఆర్డిఏ పిడి వి శివశంకర ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఇ బి సత్య శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఈ ఈ బి రాము, ఎల్టికల్ ఇఇ శ్రీనివాసరావు ఏఈ బాపిరాజు , వ్యవసాయ శాఖ ఏడి ఎంవి రామారావు, రమాదేవి, వై సాంబమూర్తి, వివిధ శాఖల అధికారులు రామ్ కుమార్, డి వీరభద్రరావు, వెంకటరెడ్డి, ఏవో సురేంద్ర రెడ్డి, ఓ ఆర్ కృష్ణ, టి అన్వేష్,పెద్ద సంఖ్యలో ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామంలోను ఓటరు లిస్టులను నిశితంగా పరిశీలించాలి

## -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్, పరిశీలకులు శీలం

**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, నియోజవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని దొంగ ఓట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో జరుగుతున్న బాబు షూటి భవిష్యత్తు గ్యారంటీ మహిళా శక్తి మిగిలిన అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమ పిలుపును గ్రామాల్లో అమలు చేయాలని జనసేన, టిడిపి కలిసి సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి వైసిపి చేస్తున్న దురాగతాలను ప్రజలకు వివరించాలని అన్నారు. మిగిలి ఉన్న కుటుంబ సాధికారిక సారథలను నియమించుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలోనూ ఎమ్మెల్యే అవినీతిని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత 47 రోజులుగ చంద్రబాబు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని నియోజకవర్గంలో 25వేల ఇల్లు 25వేల ఉద్యోగాలు ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని దానికి రేపు జరగబోయే ఎన్నికల్లో నెహ్రూను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, మహాశక్తి మహిళా కమిటీ, కుటుంబ సాధకారిత సారథులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, సమన్వయ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# ఢిల్లీ కి మట్టి కలశం

## -రాష్ట్ర బిజెపి నేత జేపీ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు సూచనలతో దేశ వ్యాప్తంగా జరుగుతున్న "అజాధికా అమృత మహోత్సవం"లో భాగంగా అమర వీరులను స్మరిస్తూ 'మన భూమి ం మన దేశం ' నేల తల్లికి నమస్కారం - అమర వీరులకు వందనం పేరుతో ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న స్మృతివనానికి కొత్తపేట లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ఆధ్వర్యంలో మండల పరిధిలో గల 10 గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సేకరించిన కలశాల్లో మట్టిన ఢిల్లీ పార్లమెంట్ కి 28 వ తేదీన తీసుకు వెళ్తున్నట్లు రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) తెలిపారు. మండల ప్రధాన కేంద్రం కొత్తపేట లో పూజలు చేసిన మట్టి కలశాన్ని రావులపాలెం అధ్యక్షుడు తొగరు సీతారామాంజనేయులు ఎస్.సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బల్ల రాజు,మండల అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి చేతుల మీదుగా అందించారు. అనంతరం రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి మాట్లాడుతూ దేశానికి శక్తి వంతమైన ప్రధాని గా పెరు సంపాదించిన మోడీ ప్రపంచంలో అగ్రనాయకుడిగా పెరు సంపాదించడం మన దేశానికి ఎంతో గర్వకారణంగా చెప్పుకోవాలి. నాదేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా దేశం లో ప్రతి గ్రామంలో మట్టిని సేకరించి ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న స్మృతీ వననికి ఈ మట్టిని ఉలయోగించాలి అనే ఆలోచన మోడీ తీసుకోవడం ఎంతో గొప్ప నిర్ణయం అని జేపీ తెలిపారు. ఈ కలశాన్ని ఢిల్లీ కి తీసుకు వెళ్లే బాధ్యత మండల పార్టీ నాకు అప్పిజెప్పడం ఎంతో గర్వంగా ఉంది అని జేపీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొలకోటి వెంకటేశ్వరరావు,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల పల్లం శెట్టి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉద్ధరాజు ప్రసాద్ రాజు,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు కోటిపల్లి దామోదర్, మండల ఉపాధ్యక్షుడు సబ్బవరపు సత్యనారాయణ,రాజోలు మండల అధ్యక్షుడు పితాని శ్రీనివాస్,అన్యం సత్యనారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం.

## ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త..**

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యంను వైసిపి ప్రభుత్వం అందిస్తుందని, గ్రామ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామ సచివాలయ పరిధిలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తహసీల్దార్ టి. మంగతాయారు పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్నిశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రముఖ వైద్యులతో పరీక్షలుచేయిస్తుండటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ నాగాబత్తుల సత్యానందరావు, ఎంపీటీసీ సభ్యురాలు బుడితి సత్యనారాయణమ్మ,అక్కిశెట్టి పెద్ద, దొమ్మేటి రాధాసూర్యనారాయణ, గుబ్బల నాగమహేష్, దొమ్మేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే.

**మామిడికుదురు.అక్టోబర్27 ప్రభాతవార్త.**



అమలాపురం పార్వతీ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు తేతల మోహన్ రెడ్డి తో పాటు పలువురిని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులకు 8లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు

**గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రూ.8 లక్షల అత్యధిక ప్యాకేజ్ వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించి సత్తా చాటారని వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీశ్ రెడ్డి తెలిపారు. ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ థాట్వర్క్స్ లో కొలువులు సాధించి డిప్లొమా స్థాయిలోనే అత్యుత్తమ ప్యాకేజ్ పొందారని ప్రిన్సిపాల్. ఎస్ టి వి ఎస్ కుమార్ తెలిపారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఎస్. ఆకాష్ కుమార్,వి.లక్ష్మీ సాయి రామ్, కె. సుశాంత్ కుమార్ లను ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి,డైరెక్టర్. ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్.కుమార్,డీన్. ఎ.వి.మాధవరావు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ ఉపయోగం ఎమ్మెల్యే దొరబాబు




**యు.కొత్తపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్ సిపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అందరికీ ఉపయోగమేనని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని ఎండపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి కావాల్సింది ఆరోగ్య మేనని అటువంటి ఆరోగ్యాన్ని ఇంటి ముంగిటకు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు%బ% తెలియజేస్తున్నామన్నారు. మూలపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచి కంబాల మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కొండవరంలో అయ్యప్ప స్వాములకు పెద్దింటమ్మ దేవాలయం ఆవరణలో సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సర్పంచులు శీలం పెద్ద అప్పారావు, రావి రమేష్, నక్కా మణికంఠ, పులి జయ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు గుండ్ర జగ్గారావు, జ్యోతుల చక్రబ్బాయి, కంబాల లక్ష్మణరావు, ఎండపల్లి ఉప సర్పంచ్ గుండ్ర చిన్నారావు, ఎంపీడీవో వెంకట నారాయణ, ఈవోపీఆర్డీ భాస్కరరావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గాయపడిన జనసేన కార్యకర్తకు బీమా చెక్ అందజేత

**రావులపాలెం (ఆలమూరు) అక్టోబరు 27 (ప్రభాతవార్త) :**

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన ఆలమూరు మండలం బడుగువాని లంక గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త దూలం దేవత నాగేంద్రకు శుక్రవారం ఆ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసారు. వైద్యం నిమిత్తం పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తరుపున పార్టీ మెడికల్ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.31,000 చెక్కును బాధితుడి ఇంటికి వెళ్ళి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పడాల నాగలక్ష్మి, తమ్మన భాస్కరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు సోము శేఖర్, సలాది జేపీ, నాగిరెడ్డి మహేష్, పడాల సూరిబాబు, దూలం శ్రీనివాస్, సురపురెడ్డి సాయి, వెలక్కాయల సాయి, అడబాల ఆది, దూలం విశ్వేశ్వరరావు, బండారు అబ్బులు, బండారు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## పవర్ లిఫ్టింగ్ లో గైట్ విద్యార్థి సాయికుమార్ ప్రతిభ

### -బంగారు వెండి పథకాలు కైవసం చేసుకున్న సాయికుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**



గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గైట్ కళాశాల ఎంబీఏ విద్యార్థి ఏ సాయికుమార్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలు సాధించినట్లు గైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎం ఎం ఎస్ శర్మ తెలిపారు. శుక్రవారం గైట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పథకాలు విజేత సాయికుమార్ ను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పురుషులు, మహిళల పోటీలు 2023 ఇటీవల అమలాపురంలో జరిగాయన్నారు. ఈ పోటీలను అమలాపురం లోని వెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ లు సంయుక్తంగా నిర్వహించారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న సాయికుమార్ బ్యాక్ స్క్వాట్ 190 కేజీలు, బెంచ్ ప్రెస్ 105 కేజీలు, డీడ్ లిఫ్ట్ 195 కేజీల విభాగంలో బెంచ్ ప్రెస్లో బంగారు పతకము, పవర్ లిఫ్టింగ్ లో వెండి పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ శర్మ తెలిపారు. సాయికుమార్ గతంలో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని బెంచ్ ప్రెస్లో 120 కేజీలు, బ్యాక్ స్క్వార్ట్లో 197.5 కేజీలు, డీడ్ లిఫ్ట్ లో 205 కేజీల విభాగంలో వెండి పథకం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో గైట్ డైరెక్టర్లు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, పిఆర్కే రాజు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ బి వి ఆర్ నాయుడు, వ్యాయామవిద్యా విభాగం అధ్యాపకుడు డాక్టర్ సీఎం హేన్రీ, వ్యాయామ అధ్యాపకులు అప్పారావు దొర పాల్గొని పథకాల విజేత సాయికుమార్ ను అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాల విషయంలో అబద్ధపు ప్రచారం ఆపాలి... దళిత సంఘాలు డిమాండ్.

**మామిడికుదురు,అక్టోబర్27 ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ వర్గాల విషయంలో చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఆపాలని దళిత సంఘాలు డిమాండ్ చేసాయి. ఈ మేరకు మామిడికుదురు మండలం పెదపట్నం గ్రామంలో విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి భూపతి వెంకటపతి స్వగృహం వద్ద దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ప్రభుత్వ పథకాలకు మళ్లించుకుని దళితల నోట్లో మట్టి కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్దంగా ఎస్సీలకు రావాల్సిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేసిందని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ వర్గాలతో పాటుగా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందుతున్నాయని, ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేకంగా ఒరగబెట్టింది ఏది లేదన్నారు.దళితుల నిధులను దళితేతరలకు పంచిపెట్టి దళితులను ఉద్ధరించామంటూ ప్రచారం చేయ్యడం తగదన్నారు. నిర్వీర్యమైపోయిన సబ్ ప్లాన్ నిధులను, కార్పొరేషన్ నిధులను, సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరణ చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మామిడికుదురు మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు కలిగితి పళ్ళంరాజు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గా ప్రసాద్, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, పీడియం రాష్ట్ర నాయకులు దీపాటి శివ ప్రసాద్, దళిత ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, బొడ్డపల్లి పుల్లయ్య, భూపతి కృష్ణ, బత్తుల జనార్ధనరావు, యెల్లమెల్లి ఏడుకొండలు, విప్పర్తి సత్యమూర్తి, శెట్టేబత్తుల విజయ్, కోరుకొండ త్రీమూర్తులు, పిల్లి శ్రీను, జే.టి, పొలమూరి గోపాల్, మోకా సత్యం, తాడి రాంబాబు, బళ్ళ సురేష్, నల్లి కుమార్, పమ్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## - ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

### - జొన్నాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రావులపాలెం (ఆలమూరు) అక్టోబరు 27 (ప్రభాతవార్త) :**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించవచ్చని, హమాలీ, రవాణా ఖర్చులు నేరుగా రైతుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1967ను సంప్రదించాలని సూచించారు. అనంతరం ధాన్యం సేకరణ, తేమ శాతం, అనాలిసిస్ విధానాన్ని పరిశీలించారు. పౌరసరఫరాల శాఖ డిఎం ఎస్. సుధాసాగర్ మాట్లాడుతూ ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాలు తప్పనిసరిగా జిపిఎస్ ఫిట్ చేయించుకోవాలని, ఆ వాహనాలను పిపిసి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిర్ల చేతులు మీదుగా పిపిసి కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు తాడి మెహర్ ఆదిత్యరెడ్డి, పౌరసరఫరాల శాఖ ఏఎం జనరల్ నాగేశ్వరరావు. జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు, సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారిణి ఎస్ లక్ష్మి లావణ్య, తహశీల్దార్ ఐ.పి.శెట్టి, వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణరెడ్డి, నాగమోహన్ రెడ్డి, మారిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బ్యారేజ్ రహదారి మరమ్మత్తు పనుల్లో నాణ్యత ఉండాలి

### -పనుల అనంతరం క్వాలిటీ చెక్ చెయ్యడం జరుగుతుంది

### - కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి విజ్జేశ్వరం వరకు జిల్లా కు చెందిన రహదారి పనుల కోసం కేటాయించిన రూ.25 లక్షల నిధులను నాణ్యత తో కూడి పనులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద ప్రతిపాదించిన రహదారుల పనులను ఇరిగేషన్, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, బ్యారేజ్ రహదారి ప్రాంతంలో రూ.25 లక్షల నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యత విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలక్ష్యం వహించ వద్దని స్పష్టం చేశారు. ఆర్ సి ఆర్ బి (రోడ్ కం రైల్ బ్రిడ్జి) పనులను పూర్తి నాణ్యత కలిగిన ప్రామాణికం గా చేపట్టడం జరుగుతోందని అన్నారు. రహదారి పనుల్లో ప్యాచ్ వర్క్ ఇతర పనులు పూర్తి స్థాయి ప్రమాణాలకు తగినట్లుగా చేపట్టాలని అన్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని, నవంబర్ 9 న ఓపెన్ చేయనున్నట్లు కలెక్టర్ కి వివరించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ అధికారులు ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వర రావు, డి ఈ యూ రమేష్, జిల్లా రవాణా అధికారి కేవి కృష్ణా రావు, జిల్లా మైన్స్ అధికారి ఎమ్. సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఏ ఈ ఐ. సాయి బాబా, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం డిఆర్ఓ సత్తిబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

సేవ్ ద పీపుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యూ అధికారి చా%శీ%బర్ నందు డిఆర్ఓ సత్తిబాబు చేతుల మీదుగా 10 వేలు చెక్కును విద్యార్థి తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ సత్తిబాబు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదని, ప్రతిభ గల పేద విద్యార్థులకు సేవ్ ది పీపుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీ యమన్నారు. యూకేజీ చదువుతున్న విద్యార్థినికి సేవ్ ది పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఫీజు నిమిత్తం చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోనసీమ విద్యాశ్ర మంలో యూకేజీ చదువుతున్న సూర్య వెంకట్ తల్లి కే మీనాక్షి లకు చెక్కును అందించారు. విద్యార్థి తండ్రి కటకం మల్లికార్జున రావు ఇటీవల కరోనాతో మరణించడంతో కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని ట్రస్ట్ సభ్యులు గుర్తించి పిల్లవానికి చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారన్నారు. తల్లిదండ్రులు ఏ రంగంలో ఉన్న పిల్లలను చదివించాలని, చదువుతూనే ఎంతటి కష్టమైనా జయించవచ్చన్నారు. సేవ్ ద పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 34 మంది పేద విద్యార్థుల ను చదివించ డం, సంస్థ చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. సమాజ హితాన్ని కోరే ఇలాంటి స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో మరింతగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో పేద పిల్లల భవితకు తోడ్పాటునందిం చాలని ఆయన కోరారు. అనంతరం సేవ్ ద పీపుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుంకర సుధీర్ మాట్లాడుతూ విద్యార్థి కుటుంబ పరిస్థితు లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత సంస్థలో సభ్యులు అనూష సహకారంతో 10 వేల రూపాయల చెక్కును పాఠశాల యొక్క ఫీజు నిమిత్తం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నవ్య, శ్రీకాంత్ ,లక్ష్మి, నాగ దుర్గ ,సూర్య , సుమ పాల్గొన్నారు.



## గంగాలమ్మ అమ్మవారికీ ఆలయానికి ప్రతి నెల 10,000 విరాళం కంబాల శ్రీనివాసరావు దంపతులు

**గోకవరం అక్టోబర్ 27 ప్రభాత వార్త**



గోకవరంలో ఇప్పటికే పలు ఆలయాల అభివృద్ధికి సహకరిస్తూ హిందూ ధర్మాన్ని రక్షించడం కోసం తమ వంతు కృషి చేస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు కంబాల శ్రీనివాసరావు దంపతులు దసరా మహెూత్సవ సందర్భంగా గద్దెలో వేలిసి ఉన్న అమ్మవారిని దర్శించుకుని పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న భక్తులను ఉద్దేశించి పలు భక్తీకరమైన మరియు ఆధ్యాత్మిక సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఆయన ఆలయంలో శుక్రవారం జరుగుతున్న అన్న సమారాధనకు లక్ష పదివేల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు దంపతులు గోకవరం ఊరు చివర రాజమండ్రి వెళ్లే ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయం ప్రతి నెల పౌర్ణమికి జరిగే అన్న సమారాధనకు ప్రతి నెల పదివేల రూపాయలు విరాళాన్ని ఇవ్వటం జరుగుతుందని ముందుగా ఈనెల పౌర్ణమికి పదివేలు రూపాయలు ఆలయ నిర్వహికుడు స%శీ%గులు శివకీ ఇవ్వటం జరిగిందని అన్నారు హిందూ మత పరిరక్షణకె కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమం తామరపల్లి రాంబాబు ఇనకోటి దొర అయ్యప్ప పాల్గొన్నారు

## నవంబర్ 3న ఎస్ఇఏఎస్ పరీక్షకు సంసిద్ధులు కావాలి

### -మండల విద్యాశాఖ అధికారులు కేహెచ్ నాయక్,వెంకటరెడ్డి

**గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**



దేశవ్యాప్తంగా నవంబర్ మూడవ తేదీన నిర్వహించే స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే-2023 పరీక్షకు మండలంలోని ఎంపిక కాబడిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో నిర్వహించేందుకు ఇప్పటినుండి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని మండల విద్యాశాఖ అధికారి కేహెచ్ నాయక్, ఎంఈఓ 2 వెంకటరెడ్డిలు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎంపిక కాబడిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో మూడవ తరగతి, ఆరవ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆ పరీక్షకు సంబంధించిన నియమావళిని ప్రధానోపాధ్యాయులకు వివరించారు. పరీక్షకు మోడల్ పేపర్లను మండల విద్యాశాఖ వాట్సాప్ గ్రూపులలో పెట్టడం జరిగిందని వాటిని విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని సూచించారు.అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ-2 వెంకటరెడ్డి సూచించారు. సమావేశంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారుల్ని నిలదీతే ఎజెండా గా!

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ...

**అమలాపురం టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త.**

అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశం ప్రారంభం నుంచే అధికారుల నిర్లిప్తత, నిర్లక్ష్యం టార్గెట్ ఎజెండా సాగినట్టు ఉండటంతో అధికారుల్ని సందిగ్ధంలో పడేసింది. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ వాటర్ క్లారిఫికేషన్ కు 35 లక్షల ఖర్చు చేశారు, అందులో మీకు ఎంత ముట్టిందని కమీషనర్ ని ఆగ్రహం తో నిలదీశారు. సురక్షితమైన త్రాగునీరు సరఫరా చేయకుండా ప్రజల్ని రోగాలతో బాధ పడేలా చేస్తారా, మీకు మానవత్వం ఉందా ధ్వజమెత్తారు. అది టెక్నికల్ సమస్యని, ప్రోసెస్ లో ఉందని కమీషనర్ అన్నారు. బోడసకుర్రు టిడ్కో ఇళ్లు ప్రస్తావన రాగానే టిడిపి కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి ఇడ్కో ఇళ్లు, చంద్రబాబు పార్క్ మేమే కట్టాం, కుడుపూడి ప్రభాకర్ రావు పేరు కూడా పార్క్ మేమే పెట్టాం, మీరు చేసింది ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అమలాపురం ఎంపీ ల్యాండ్స్ 15 లక్షులు ఎజెండా కు తెచ్చారు. అది ఎక్కడ కడుతున్నారు, అసలు స్థలం ఎక్కడ అంటూ గొవ్వాల రాజేష్ ప్రశ్నించారు. స్థలం లేదని ఏ ఈ సమాధానంకు కౌన్సిల్ అవాక్కు అయ్యింది. అసలు ఈ అంశం కౌన్సిల్ కు ఎవరు తీసుకు వచ్చారు అన్న ప్రశ్నలకు అధికారుల నుంచి సమాధానం లభించలేదు. నాకు అసలు తెలియదని ఆ వార్డు కౌన్సిలర్ కట్టోజు సన్నాయిదాసు చెప్పడంతో మరోసారి కౌన్సిల్ షాక్ కు గురి అయ్యింది. మూడు సంవత్సరాల గా ఈ స్కామ్ లు విని విని చెవులు మూసుకుంటున్నాం. మంచి నీరు మురుగు గా ఉందంటే సర్ఫ్ తో క్లీన్ చేసుకొవాలి అంటారు..ఏమయినా మాట్లాడితే మా మీద అరుస్తారు.. ఏమిటి ఈ సమావేశం అంటూ జనసేన కౌన్సిలర్ తిక్కా సత్య లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు, మెట్ల సత్యనారాయణ రావు పార్క్ లో మా సొంత డబ్బులు కూడా వెచ్చిస్తున్నాం. అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ఒకేసారి చూడండి.. ఎక్కువ నిధులు వెచ్చించారాంటూ చేస్తున్న వాదన కరెక్ట్ కాదు. అక్కడ ఖర్చు చేసినవి చూడండి, ఆరోపణలు సరి అయినది కాదని ఆ వార్డు కౌన్సిలర్ ఆశెట్టి నాగ దుర్గ మాట్లాడుతూ 2వ వార్డులో వున్న చంద్రబాబు పార్క్ లో ఎన్నో ఇబ్బందులు వున్నాయి. కనీసం పట్టించుకోవడం లేదు. అంటూ అధికారుల తీరును తప్పు బట్టిన ఆ వార్డు కౌన్సిలర్ యండమూరి గంగ, టాప్ ఇన్స్పెక్టర్ ను వెంటనే తొలగించండి.,పని చేయకుండా కథలు చెప్పి ఉద్యోగం చేస్తున్నాడు. వెంటనే తప్పించమని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ సూచించారు. శుభ్రమైన త్రాగు నీరు గత కొన్ని నెలలుగా సరఫరా చేయడం లేదు. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అందుచే ఈ ఏడాది నీటి పన్ను ( కుళాయి పన్ను ) రద్దు చేయాలని




జనసేన కౌన్సిలర్ గండి దేవి హారిక కోరారు. గృహ సారాధులు ఎవరు.,వారికి 38 వేలు జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేయడం ఏమిటి. వారు మున్సిపల్ ఉద్యోగులా అంటూ జనసేన కౌన్సిలర్ తిక్కా సత్య లక్ష్మీ ప్రశ్నకు అధికారుల తడబాటు పడ్డారు. వాలంటీర్ల ట్రైనింగ్ జరిగితే పొరబాటున గృహ సారాధులు అంటూ పడింది అంటూ కమిషనర్ చెప్పిన సమాధానం పై ఆమె అసంతృప్తి వ్యక్తం చేసింది. కలెక్టర్ గారు ఇఫ్తార్ కు రెండు లక్షలు ఇస్తే షాదీఖానా లో జరిగిన కార్యక్రమం లో మరో 70 వేలు ఖర్చు చేశామని మున్సిపాలిటీ బిల్లులు పెట్టడం ఏమిటంటూ సత్యలక్ష్మి మరోసారి ప్రశ్నించారు. ఈ సమావేశం లో వైస్ ఛైర్మన్లు తిక్కిరెడ్డి వేంకటేశ్వరరావు, రుద్రరాజు నానిరాజు, అన్ని వార్డుల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కమీషనర్ వి అయ్యప్ప నాయుడు, డీఈ నాగ సతీష్, ఏఇ లు , సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

# సైకోకి రక్షణ కల్పిస్తున్న రక్షకభటులు

## 40 యేళ్ల చరిత్రలో కానిస్టేబుల్ చెయ్యి వేయడం తొలిసారి

### పోలీసులపై మండిపడ్డ ఎమ్మెల్యే ఆనం

**నెల్లూరు అక్టోబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, హిట్లర్‌ని తలపిస్తున్న సైకో అయిన జగన్‌మోహన్‌రెడ్డికి రక్షకభటులు రక్షణ కల్పిస్తున్నారని తెలుగుదేశం



పార్టీ వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని సంతపేటలో ఉన్న తన నివాసంలోనే రామనారాయణరెడ్డిని సైదాపురం వెళ్ళకుండా ఆయన నివాసం చుట్టుముట్టి ఇంటి నుంచి బయటకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు ఆ ప్రాంతమంతా గందరగోళ వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా ఆయన ఇంటి చుట్టూ మోహరించారు. పోలీసులు రామనారాయణరెడ్డి మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. తన 40ఏళ్ళ రాజకీయ జీవిత చరిత్రలో ఇప్పటి వరకు ఏ పోలీసు కూడా నాపై చెయ్యి వేసి దాఖలాలు లేవని, అలాంటిది తొలిసారి తనపై ఒక కానిస్టేబుల్ చెయ్యివేశాడని మండిపడ్డారు. అనేకసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన చేస్తున్న తన ఇంటికి కనీసం రక్షణ ఎలా ఉందో కూడా ఇవ్వని నువ్వు ఈరోజు నేను సైదాపురం క్వార్ట్జ్ అక్రమాన్ని బయట పెట్టేందుకు వెళ్ళే తనను అడ్డగించాడనికి నువ్వు ఎవరని సీఐపై ఆనం విరుచుకుపడ్డారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన మీరు, సైకోలకు రక్షణ కల్పిస్తున్న మీకు ఇంకెందుకు ఆ ఉద్యోగాలంటూ పోలీసులను దుయ్యబట్టారు. పైశాచిక ఆనందాన్ని వైసీపీ నేతల కళ్ళలో చూడాలని, మీరు మమ్మల్ని పెళ్ళిళ్ళకు కూడా పోకుండా అడ్డుకోవడం ఏమిటని విమర్శించారు. సెక్షన్ సిఆర్‌పిసిల 151లో ఎక్కడా పెళ్ళిళ్ళకు పంపకూడదని చట్టంలో రాసుందా అని 3వ పట్టణ సీఐ కళ్యాణ్‌ని ఆయన నిలదీశారు. ఈయన పాత సీఐ అని, ఆయన చట్టాన్ని మరచిపోయిఉంటాడని, ఈ మధ్యనే నువ్వు ఎస్ఐగా వచ్చినట్టున్నావని నీకు ఇంకా సెక్షన్ల గురించి మరచిపోయి ఉండవని నువ్వు చెప్పమని ఎస్ఐని అన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా మిమ్మల్ని ఆ నియోజకవర్గానికి పంపించమని చెప్పగా, ఆనం అక్కడ రాపూరు, పొదలకూరు, సైదాపురం ఎస్ఐ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెళ్ళిళ్లకు వెళ్ళేందుకు పర్మిషన్ లేదని అడ్డుకున్నారనన్నారు. పోలీసులు ఒక నోటీసు ఇచ్చారని, అందులో సైదాపురంలో ఒక మీరు కార్యక్రమానికి వెళుతున్నారని దానికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పారన్నారు. సైదాపురంలోని మండలంలోని తుమ్మలతలుపూరు గ్రామంలో ఒక కార్యక్రమానికి వెళ్ళేందుకు అడ్డుకోవడం ఏమిటన్నారు. సామాజిక కార్యక్రమాలకు తాను ఎందుకు వెళ్ళకూడదో పేపర్ మీద రాసిమన్నారు. తుమ్మలతలుపూరులో అక్కడ క్వాట్జ్ మెటీరియల్‌ని టీడీపీ నేతలు దోచేస్తున్నారని మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే చెప్పాడన్నారు. ఆ దోపిడీకి ఎవరు సహకరిస్తున్నారంటే కలెక్టర్, రాపూరు సీఐ, సైదాపురం ఎస్ఐ, సైదాపురం ఎమ్మార్వో సహకరిస్తున్నారని మీడియాతో చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

తన నియోజకవర్గంలో ఒక గ్రామంలో కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీసులు కలిసి టీడీపీ నేతలకి సహకరించారని ఆయన చెప్పినప్పుడు, అది నిజం కాదని నిరూపించుకోవాల్సిన అవసరం తనకు లేదాని అని ప్రశ్నించారు.

## పిల్లలకు ట్రిబ్యునల్ ఏర్పాటుపై పరిశీలన : ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

### జవహర్ బాల్ మంచ్ ప్రతినిధులతో మేనిఫెస్టో కమిటీ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పిల్లల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక పిల్లల ట్రిబ్యునల్ ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందని అ॥ల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జవహర్ బాల్ మంచ్ ప్రతినిధులతో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు సమావేశమైనారు. ఈ సందర్భంగా పిల్లల సమస్య పరిష్కారం, సంరక్షణ కోసం ప్రత్యేక ప్రతిపాదనలు చేయాలని జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్రచైర్మన్ మామిడి రిషికేష్‌రెడ్డి కోరారు. ప్రైవేటు పాఠశాలలో ఏక రూపకతతో ఫీజులు వుండాలని రిషికేష్‌రెడ్డి సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం మీద ప్రభుత్వం నియంత్రణ పర్యవేక్షణ ఉండాలని ఔట్‌సోర్స్ ఏజన్సీలపై భారం మొత్తం మోపడం వల్ల నాణ్యత లోపం వుంటుందని వివరించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు స్పందిస్తూ కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన ఆరుగ్యారెంటీలలో యువవికాసం పథకం అద్భుతమైందని ప్రతి మండంలో ఒక పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక స్కూల్ నిర్మిస్తామని తెలిపారు. కెజిబివి గురుకుల పాఠశాలలు అరకొర వసతులతో కిరాయి భవనాలలో నడుస్తున్నాయని తక్కువ వేతనాలతో కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయులు నియామకం జరగడం వల్ల ఆశించిన ఫలితాలు కూడా రావడంలేదు. మన ఊరు మనబడి మనబస్తీ కార్యక్రమం నత్తనడకన నడుస్తున్నాయి. 12రకాల మౌళిక వసతులు కల్పిస్తామని అట్టహాసంగా మనవూరు మనబడి కార్యక్రమం చేపట్టారు. 2,497 కోట్లతో 9123 పాఠశాలలను అభివృద్ధి పరుస్తామని లక్ష్యం పెట్టుకొంటే 2023 ఫిబ్రవరి వరకు 1240 పాఠశాలలో మాత్రమే వసతులు పూర్తి చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగాలేని కారణంగా పౌష్ఠికాహార లోపం సర్కార్ తిండితో ఏర్పడుతోందని పిల్లలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు చర్యలు తీసుకొనేందుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పిల్లలను శారీరకంగా మానసికంగా ఎవరైనా పీడిస్తే వారి పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలి. పిల్లల సమగ్రఅభివృద్ధికి సంక్షేమపథకాలు అమలు చేస్తూనే వారికి న్యాయపరమైన అంశాలలో వెంటనే పరిష్కారాలు ఇవ్వడానికి ట్రిబ్యునల్ ఏర్పాటు కు పరిశీలన చేస్తాంఅని ఆయన హామి ఇచ్చారు.




# మేరి మట్టి మేరీ దేశ్‌లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో నీరు మట్టి, బియ్యం సేకరణ

### మా భూమి, మా దేశం కలశ యాత్ర విజయవాడ నుంచి ఢిల్లీ వరకూ - కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, స్వాతంత్ర్య స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో శాసనసభ్యులు ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ కలశ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత, పిల్లలు చిన్నప్పటి నుంచి దేశభక్తి పెంపొందించు కోవాలని అన్నారు. మన దేశ సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించడానికి వివిధ ప్రాంతాల నుంచి మట్టిని, నీరును సేకరించే పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లాలోని 18 మండలాలు, మూడు పట్టణ ప్రాంతాల నుంచి మట్టి, నీరు, బియ్యం సేకరించి ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం విజయవాడ నుంచి ప్రత్యేక రైలు ద్వారా రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చే అధికారుల నేతృత్వంలోని బృందాలు విజయవాడ చేరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 గ్రామ పంచాయతీల నుంచి ఆ మేరకు సేకరణ చేపట్టి, ప్రతీ మండలం నుంచి 5 రెండేసి కలశాలు జిల్లా ప్రధాన కేంద్రానికి చేరుకున్నట్లు తెలిపారు. జిల్లా తరుపున నోడల్ అధికారిగా డ్వామా ఏఓ జె.సూర్యనారాయణను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. తొలుత కలెక్టరేట్ నందు శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కలెక్టర్ మాధవీలత, మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామా) పి.జగదాంబ తదితరులు కలశ యాత్ర నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామా) పి.జగదాంబ, డ్వామా ఏపిడిలు జి.శ్రీనివాస్, పిఎస్ అప్పలరాజు, ఏఓ జె.సూర్య నారాయణ, ఇతర జిల్లా అధికారులు, న్యాక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై జరుగుతున్నది రాజకీయ కుట్రే

### -హెల్త్ బులిటెన్‌ను ఎందుకు సక్రమంగా విడుదల చేయటం లేదు - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల ధ్వజం

**అమరావతి, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అసలు ఎలాంటి అవినీతి జరగనపుడు, చంద్రబాబు ఏ తప్పు చేయలేదని తెలిసీ కేవలం ఆయనపై కక్షతో, ఆయన ఆరోగ్యం దెబ్బతీయటానికి ఆయన్ని ప్రజల్లోకి వెళ్లకుండా చేయాలన్న దురుద్దేశ్యం పాలకుల్లో స్పష్టంగా కన్పిస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు , శాసన మండలి టిడిపి పక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. శుక్రవారం ఆయన టిడిపి జాతీయ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. చంద్రబాబు భద్రతపై కూడ పలు అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు.. తనకు సరైన భద్రత లేదని ఆయనే స్వయంగా చెప్పినా , ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోలేదని, ఇవన్నీ గమనిస్తే టిడిపి అధినేత లక్ష్యంగా ప్రభుత్వం చేస్తున్నట్టు స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు.. చంద్రబాబులాంటి నాయకుడి భద్రత, ఆరోగ్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై, జైల్లోని పరిణామాలపై న్యాయమూర్తి దృష్టిపెట్టాలని యనమల అన్నారు. తనకు భద్రత లేదని స్వయంగా చంద్రబాబునాయుడు, ఎసిబి కోర్టు న్యాయమూర్తితో చెప్పాక, న్యాయమూర్తి తగిన భద్రత కల్పించాలని ఆదేశించాక కూడ జైలు అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవటం రాజకీయ కుట్రకాక మరేమిటి? అని ప్రశ్నించారు.జైలులో చంద్రబాబుకు సమీపంలో కూడ ఎవరూ ఉండటంలేదని,జైలుపై గతంలో డ్రోన్ తిరిగిందని, దానిపై ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి విచారణ చేపట్టలేదన్నారు.. చంద్రబాబు ఆరోగ్య బులిటెన్‌ను కూడ సక్రమంగా విడుదల చేయటం లేదన్నారు.. వైద్యుల సూచనలను జైలు అధికారులు ఖాతరు చేయటం లేదన్నారు. వైద్యులు ప్రతిరోజు చంద్రబాబుని పరీక్షించాక, ఆయన ఆరోగ్య సమాచారం ఎందుకు బహిర్గతం చేయటం లేదని యనమల ప్రశ్నించారు.. డాక్టర్లు ఇచ్చిన ఒరిజినల్ రిపోర్టును కాదని జైలర్ ధృవీకరించిన రిపోర్టును ఎందుకు మీడియాకు చూపిస్తున్నారని ప్రశ్నించారు.. చంద్రబాబుక ప్రాణహాని ఉందనే కేంద్రప్రభుత్వం ఆయనకు ఎన్ఎస్‌జి భద్రత కల్పించిందని, ఆ భద్రతను అంచెలంచెలుగా పెంచుకుంటూ పోయిందని అన్నారు.

## సిఎం జగన్‌పై టిడిపి, జనసేన విషం గక్కుతున్నారు

### .- మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టీడీపీ,జనసేన నాయకులు,వారి అనుకూల సామాజిక మాధ్యమాలు కావాలనే విషంగ్రక్కుతున్నాయని మాజీ మంత్రి కొడాలి వెంకట్రామయ్య ఆరోపించారు.శు క్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగి 12మంది మరణించారన్నారు.సీఎం జగన్ వెంటనే స్పందించి మన రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆర్థికంగా పరిహారం అందిస్తామన్నారు.అయితే వారు కర్నాటక వెళ్ళడం,అక్కడ కారు యాక్సిడెంట్‌లో మృతి చెందడం దురదృష్ట కరమన్నారు. పవన్,చంద్రబాబు తాబేదారులు దీనికి మన ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ మాట్లాడటం, మృతుల కుటుంబాలను అవహేళన చేసే రీతిలో వ్యాఖ్యానించడం, ప్రచారం చేయడం దారుణమన్నారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాలకు పనులు కల్పించారన్నారు.అయితే కొన్ని పనుల్లో నిపుణులు పనుల కోసం బయటకు వెళ్ళడం సహజమన్నార

# ఈ సీజన్‌లో లక్షల సంఖ్యలో వివాహాలు

### రూ.4.25 లక్షల కోట్లకుపైగా వ్యాపారం

### తెలుగు రాష్ట్రాల్లో 4.05 లక్షల పెళ్లిళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుతం పండుగలు, తదుపరి రానున్న పెళ్లిళ్ల సీజన్లలో ఆర్థిక లావాదేవీలు జోరందుకోనున్నాయి. పెళ్లిళ్ల సీజన్ నవంబరు నెల 23 నుండి డిసెంబరు 15వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ పెళ్లిళ్ల సీజనులో దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో వివాహాలు జరుగుతాయని అంచనా. పెళ్లిళ్ల షాపింగ్ నుండి నిత్యావసర సేవల వరకూ ఈ సీజనులో 5.40 లక్షల కోట్ల రూపాయల మేర లావాదేవీలు జరుగుతాయని అంచనా. ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 4.05 లక్షల వివాహాలు జరిగే వీలుందని, తద్వారా 51 వేల కోట్ల రూపాయల మేర సొమ్ము చేతులు మారనుంది. వీటికీ సంబంధించి ఇప్పటికే బాంక్వెట్ హాళ్లు, హోటళ్లు, ఓపెన్ లాన్‌లు, కమ్యూనిటీ సెంటర్లు, పబ్లిక్ పార్కులు, ఫామ్ హౌస్‌లు, వివాహాల కోసం అనేక రకాల స్థలాలు దేశ వ్యాప్తంగా పూర్తిగా సిద్ధం చేస్తున్నారు. ప్రతీ పెళ్లిలో ఉపకరణాల కొనుగోలుతో పాటు, టెంట్, డెకరేటర్‌లు, ఫ్లవర్ డెకరేషన్‌లు, క్రాకరీ, క్యాటరింగ్ సర్వీస్, ట్రావెల్ సర్వీస్, క్యాబ్ సర్వీస్, ప్రొఫెషనల్ గ్రూప్‌లు, కూరగాయల విక్రయదారులు, ఫోటోగ్రాఫర్‌లు, వీడియోగ్రాఫర్ వంటి అనేక రకాల సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అలాగే బ్యాండ్ బాజా, షెహనాయి, ఆర్కెస్ట్రా, డీజే, ఊరేగింపు కోసం గుర్రాలు, బండ్లు, కార్లు, లైట్లు ఇలా అనేక ఇతర రకాల సేవలు ఈ సారి పెద్ద ఎత్తున వ్యాపారం చేసే అవకాశం ఉంది. దీంతోపాటు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కూడా పెద్ద వ్యాపార అవకాశంగా మారిందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (క్యాట్) రూపొందించిన డేటా ప్రకారం సిఎటి పరిశోధనా విభాగం రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఇటీవల దేశంలోని 20 ప్రధాన నగరాల వ్యాపారులు, సర్వీస్ ప్రొవైడర్లలో ఒక సర్వే నిర్వహించింది. ఈ సీజనులో రాజధాని ఢిల్లీలో 3.5 లక్షలకు పైగా వివాహాలు జరిగే అవకాశం ఉందని, వీటి కారణంగా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర వ్యాపారం జరిగే వీలుందని తేలింది. గత ఏడాది దేశ వ్యాప్తంగా ఇదే పెళ్లిళ్ల సీజనులో దాదాపు 32 లక్షల వివాహాలు జరగ్గా, 3.75 లక్షల కోట్ల రూపాయల ఖర్చు చేశారు. అదే ఈ ఏడాది జరిగే పెళ్లిల్లో దాదాపు 6 లక్షల పెళ్లిళ్లలో ఒక్కో దానికి 3 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. 10 లక్షల పెళ్లిళ్లలో ఒక్కో వివాహానికి 6 లక్షల రూపాయలు, 12 లక్షల పెళ్లిళ్లలో ఒక్కో దానికి 10 లక్షల రూపాయలు, 6 లక్షల పెళ్లిళ్లలో ఒక్కో వివాహానికి 25 లక్షల రూపాయలు, మరో 1.10 లక్షల వివాహాల్లో ఒక్కోదానికి 50 లక్షల రూపాయలు, 60 వేల వివాహాలకు కోటి రూపాయలు అంతకంటే ఎక్కువ ఖర్చు చేస్తారని లెక్కకట్టారు.

## వెయ్యికోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు గంగు కృష్ణచైతన్య



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య, రమణారావు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి వెయ్యికోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు గంగు కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణజాతిలోని అన్ని శాఖల వారికి ఒకేతాటిపైకి తెచ్చేందుకు, బ్రహ్మణుల స్థితిగతులు మెరుగుపరచాలన్న లక్ష్యంతో 2015లో దివంగత గంగుబానుమూర్తి దీన్ని ఏర్పాటు చేశారన్నారు.

# ధరణి పేరుతో తెలంగాణలో కుంభకోణం

- కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ధరణిపేరుతో తెలంగాణలో అధికారికంగా పెద్ద కుంభకోణం జరిగిందని రైతుబంధు అడ్డుకుంటున్నామని బిఆర్ఎస్ కుట్రపూరితంగా ప్రచారం కొనసాగిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వున్నా ప్రతిపక్షంలో వున్నా చట్టాలను గౌరవిస్తుందని అధికార దుర్వినియోగం చేయదని ఆయన అన్నారు. రైతుబంధు విషయంలో బిఆర్ఎస్ నాయకులు మాటలు హద్దులు దాటుతున్నాయని అన్నారు. రైతు బంధు పథకం కాంగ్రెస్ 2014లో వేరే పేరుతో పెట్టిందని ఆయన గుర్తుచేశారు.

రాజశేఖర్‌రెడ్డి హయాంలో వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చాం. రైతుకు ఋణాలు మాఫీచేశాం. రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. మేము లిస్టులో లేని పంటలు కూడా కొనుగోలు చేశాం. మీరు పంటలు కొనడంలేదు. నెలల తరబడి రైతును మార్కెట్‌లలో వేచి వుండేలా చేశారు. రైతులు మరణిస్తున్నారు. పాలకేంద్రంకు కోళ్ళ పరిశ్రమల అభివృద్ధికి మేం కృషిచేశాం, 78కోట్ల రుణమాఫీ చేశాం అని ఆయన గుర్తుచేసుకున్నారు. ఏఐసిసి జాతీయ ప్రతినిధి రమణి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అయోధ్యరెడ్డి, కమలాకర్, నిజామోద్దిన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నీళ్లు, నిధులు, నియామకాలు ఏవని తెలంగాణ ప్రశ్నిస్తుంది? ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అయితే ఇక టిఆర్ఎస్‌ను మాత్రం ప్రతి రోజు మేం నీళ్ళు నిధులు, నియామకాలు ఏవని బిఆర్ఎస్‌ను ప్రశ్నిస్తామని ఏఐసిసి మీడియా ఇంచార్ఝ అజయ్ కకుమార్, రోహన్ గుప్తా,వార్ రూమ్ ఇంచార్ఝ రమణి, ఏఐసిసి మీడియా కోఆర్డినేటర్ చామల కిరణ్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల్లో మంచి స్పందన వుంది. 30రోజుల్లో 30 ప్రశ్నలను బిఆర్ఎస్‌ను అడుగుతాం. ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు.

## రిజిస్ట్రేషన్ల ద్వారా ఖజానాకు రూ.7,104 కోట్ల రాబడి

- ఆర్థిక శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రం లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల అమ్మకం ద్వారా ఇప్పటి వరకూ 7,103.80 కోట్ల రూపాయల మేర ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18,500 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఇందులో ఇంత వరకూ 10.66 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగి తద్వారా 38 శాతం మేర 7,103.80 కోట్ల రూపాయలు సమకూరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. నెలల వారీగా చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెల ఏప్రిల్‌లో వ్యవసాయ రిజిస్ట్రేషన్ల ద్వారా 149 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 851 కోట్ల రూపాయలు, మేలో 160.44 కోట్ల రూపాయలు, 963.13 కోట్ల రూపాయలు, జూన్‌లో 162 కోట్ల రూపాయలు, 942.15 కోట్ల రూపాయలు, జూలైలో 145.13 కోట్ల రూపాయలు, 851.58 కోట్ల రూపాయలు, అగస్టులో వ్యవసాయాతేర రిజిస్ట్రేషన్ల ద్వారా 966.07 కోట్ల రూపాయలు, సెప్టెంబరులో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా 158 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 958.31కోట్ల రూపాయలు రాబడి వచ్చింది. అలాగే ఈ నెలలో 20వ తేదీ వరకూ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లపై 1,009.36 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేష్ల ద్వారా 6,123.73 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం లభించినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

## మాలలపై పార్టీల వివక్ష తగదు : జి.చెన్నయ్య

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మాలలపై వివక్షను ప్రదర్శిస్తున్నాయని మాలలను అణగదొక్కాలన్న కుట్రలతో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అంటున్నాయని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ మాల పోరాట సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలలను చైతన్య పరిచేందుకు 29నుంచి గ్రేటర్‌లో బస్తీబాట చేపడతున్నట్లు ప్రకటించారు. ఎస్సీ కులాల లెక్కలపై సర్వే నిర్వహించాలని, అందులో వెనకబడిన కులాలను గుర్తించి ప్రత్యే అబివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. అలాగే ఎస్సీల రిజర్వేషన్ కోటాను 20శాతానికి పెంచాలని, ప్రతి జిల్లాలో మాల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం ఐదెకరాల స్థలం, 3కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కేంద్రం అమలు చేసిన మహిళా రిజర్వేషన్లలో ఎస్సీ మహిళల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సమితి నాయకులు బూర్గుల వెంకటేశ్, రమేష్‌బాబు, మన్నెరంగా, మారుతి,కరణం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో మొదటి స్థానంలో తెలంగాణ

### సిఐఐఆర్ పోర్టల్‌తో 39శాతం ఫోన్ల రికవరీ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో తెలంగాణ సిఐడి విభాగం దేశంలోనే మొదటి స్థానంలో సాధించి మరోసారి అగ్రభాగాన నిలిచింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 189 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10,018 సెల్‌ఫోన్లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకుని బాధితులకు అందచేశారు. ఇందులో వెయ్యి ఫోన్లు కేవలం 14 రోజుల్లో నిందితుల నుంచి జప్తు చేసి బాధితులకు అందజేశారు. కాగా సెల్‌ఫోన్ల చోరీ కేసుల విచారణ, ఫోన్ల జప్తు విషయంలో కర్నాటక 36 శాతంతో ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్ 30 శాతంతో తృతీయ స్థానంలో వున్నాయి. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఈ ఏడాది ఏప్రిల్ 18వ తేదీన అందజేయడం విదితమే. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 86,395,219 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇం దులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 25,598గా తేలింది. ఇదే సమయంలో 10.018 ఫోన్లను ఆయా ప్రాంతాలలో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 39 శాతంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్ లో 1428 వుండగా, హైదరాబాద్‌లో 1206, రాచకొండలో 912గా వుంది. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలులో సిఐడి సైబర్ క్రైం ఎస్‌జెపి ఎస్‌పి లావణ్య, డిడిజి సెక్యూరిటీ శ్రీనివాసరావు, డైరక్టర్ యశేంద్ర కుమార్ బన్సాద్, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్ సిఐడి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులను ఆదుకోవాలి - పిసిసి మాజీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 27,ప్రభాత వార్త:** అనంతపురం జిల్లా నీటి ఎద్దడికి గురి అవుతుంది.ప్రస్తుత ప్రభుత్వం యేక్క చేతకానితనం వల్ల నీళ్ల ఎలా వాడుకోవాలో తెలియకపోవడం



వల్ల వాటి పట్ల శ్రద్ధ లేకపోవడం అనంతపురం జిల్లా కరువు ఏర్పడే పరిస్థితులు వస్తున్నాయి.ఇప్పటి కూడా సాగునీరు,త్రాగునీరు విషయాలపైన ప్లానింగ్ లేకపోవడం అనంతపురం జిల్లా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రభుత్వ పేద్దల్ని కోరుకుంటున్నాం జిల్లాలోని అన్ని చేరువులు నీరు నింపాల్సిన అవసరం ఉంది త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే తక్షణం మీరు అలోచించే సందర్భం వచ్చింది పీఏ బిఆర్ కింద ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, శింగనమల, రాప్తాడు, ధర్మవరం మీదుగా కేనాల్ ఉంది,దీని ద్వారా అన్ని చెరువులకు నీరును వదిలి,త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఉంటాది.అనాటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో హంద్రీనివా 50 టిఎంసిలు సాగునీటి సామర్థ్యంతో ఆరోజున ఈ జిల్లా యేక్క నీటి సమస్య తీర్చడానికి కృష్ణా నది ద్వారా బ్యాక్ వాటర్ తీసుకురావడం జరిగింది.దాదాపు 1000 క్యూసుక్కుల నీరు రావాలి ప్రస్తుతం 200 లేక 300 క్యూసెక్కుల నీరు రావడానికి కష్టంగా ఉంది.వర్ష ప్రభావ పరిస్థితి వలన శ్రీశైలం కూడా నీరు చాలా వేగంగా కిందికి పోతున్నాయి.నీటి మట్ట అనుకూలించక పోతే హంద్రినివా నుంచి జీడిపల్లికి నీరు తోడుకోవడానికి హంద్రినివా కెనాల్‌కి ఇబ్బంది వచ్చే ప్రమాదం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి,జిల్లా ఉపాధ్య క్షులు కాపు గాజుల వాసు.ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి,బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ సురేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు రైల్వే భద్రతా సర్కిళ్లకు కొత్త కమిషనర్లు

### - ద.మ రైల్వే భద్రతా కమిషనర్‌గా మాధవి

### - కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 27 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో సీనియర్అడ్మినిస్ట్రేషన్ రగేడ్ హోదాలో పనిచేస్తున్న నలుగురు ఉన్నతాధికారులను నాలుగు రైల్వే భద్రతా సర్కిళ్లకు కొత్తగా భద్రతా కమిషనర్లుగా నియమిస్తూ కేంద్ర పౌర విమానయ మంత్రిత్వశాఖ కార్యదర్శి జార్జ్ డి టొప్పొ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్‌లో పని చేస్తున్న రంజీవ్ సక్సేనాను ఈశాన్య రైల్వే లక్నో సర్కిల్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఐఆర్ఎస్ఎస్ఇ క్యాడర్ అధికారిణి మాధవిని నియమించారు. అలాగే భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్ఎస్ఇ క్యాడర్ అధికారులు, దినేష్ చంద్ దిస్వాల్‌ను నార్థన్ రైల్వే న్యూ ఢిల్లీ సర్కిల్‌కు, సుమీత్ సింఘల్‌ను ఈశాన్య సరిహద్దు రైల్వే హౌరా సర్కిల్‌కు, బ్రిజేష్‌కుమార్ మిశ్రాను ఆగ్నేయ రైల్వే హౌరా సర్కిళ్లకు భద్రతా కమిషనర్లుగా నియమించినట్లు ఆయన తమ ఆదేశాల్లో పేర్కొన్నారు.



ఆలయ ఈవోకు విరాళం అందిస్తున్న దాతలు

## ఇంద్రకీలాద్రిలో నేడు గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 27, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు లోక కళ్యాణార్ధం భక్త జన శ్రేయస్సు కొరకు మరియు హిందూ ధర్మ ప్రచారము నిమిత్తం ప్రతినెల పౌర్ణమి రోజున ఉదయం గం॥5.55ని॥లకు ఘాట్‌రోడ్డు వద్ద శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మసెంటర్, బ్రాహ్మణవీధి గుండా ఉదయం 9 గంటలకు కనకదుర్గానగర్ మహామండపానికి చేరుకుంటుందని, భక్తులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు విజయవాడ న్యూ ఆర్టీసి కాలనీకి చెందిన పోతూరి విజయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,111/-లవిరాళమును ఆలయ ఈవో కెఎస్ రామారావుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, అమ్మవారి చిత్రపటము, శేషవస్త్రము అందచేశారు.



# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2024లో చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయటం తథ్యం

### -ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కలిగించిన నష్టాలను, కూలిపోయిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాలంటే, ప్రజలకు సుస్థిరమైన రాజధానిని కల్పించాలంటే అది నారా చంద్రబాబునాయుడు వల్లనే సాధ్యమవుతుందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటాన్ని, చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయటాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని తెలుగుదేశం పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శేషాచల శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహ పూరితంగా ప్రసంగిస్తూ రాబోవు రోజులు మంచి రోజులు కానున్నాయని ఆశాభావం వ్యక్తపర్చారు. బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రచారం చెయ్యాలని, ఓటర్ వెరిఫికేషన్ కుటుంబ సాధికార సాధకులు టెలిగ్రామ్ బాటలో అప్‌లోడ్ చెయ్యాలని సూచించారు. సంస్థాగత నిర్మాణం, పెండింగ్ ఉన్న క్లష్టర్ యూనిట్ కమిటీల నియామకాలు చేయాలని, ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గంలోవున్న స్థానిక సమస్యలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలకు వివరించి టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. చంద్రబాబునాయుడుపై అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయటాన్ని రాష్ట్ర ప్రజలంతా చూస్తూనే ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లు నిరీక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ద్వాక్రా అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి సత్యనారాయణప్రసాదు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గడ్డం హుస్సేన్, గద్దె రాజ్యలక్ష్మి, అమ్మనబోయిన రాణి, ఆవుల రామారావు, షేక్ సత్తార్, కసుకుర్తి శ్రీనివాసరావు, షేక్ మదార్, కారుపాటి డేవిడ్, తాటి రామారావు తదితర పార్టీ కన్వీనర్లు, కార్యదర్శులు, క్లష్టర్ ఇన్‌ఛార్జీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**చంద్రబాబు క్షేమంగా రావాలని కనకదుర్గమ్మకు సారె సమర్పణ**

అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్ట్‌చేయటం అన్యాయమని, ఆయన క్షేమంగా బయటకు రావాలని, భువనేశ్వరికి మనోనిబ్బరం, ఆత్మస్థైర్యం కలిగించాలని కోరుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి శుక్రవారం విజయవాడ శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని, పూజలు చేసి సారెను సమర్పించారు.

## అభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి చంద్రబాబు

### - ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

### - కుప్పంలో లక్ష మెజార్టీ సాధిద్దాం..

### - భువనేశ్వరమ్మ సభలకు జనం బ్రమ్మారథం !!

**కుప్పం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పద్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి అభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్సీ, కుప్పం టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కమతమూరు శ్రీ దండుమారెమ్మ ఆలయ ప్రాంగణం వద్ద కుప్పం నియోజకవర్గ తెదేపా సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు అనేవి చంద్రబాబు రాజకీయ జీవితంలో లేవన్నారు. గతంలో దేశ రాజకీయాల్ని శాసించడంతో పాటు రాష్ట్రపతులు, స్పీకర్ల ఎంపికలో కీలకంగా వ్యవహరించారన్నారు. అలాంటి గొప్ప నేతను స్కిల్ స్కాం పేరిట అక్రమంగా జైలుకు తరలించారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా 48 రోజులుగా దేశం శ్రేణులు నిరసనలు, దీక్షలు చేపట్టాయన్నారు. తండ్రి, భర్త సిఎంలుగా పనిచేసినా ఏనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకోని నారా భువనేశ్వరమ్మ నేడు చంద్రబాబుకు జరిగిన అన్యాయా న్ని ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతోనే నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా మహిళలు చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. చంద్రగిరి, తిరుపతిలో జరిగిన భువనేశ్వరమ్మ సభలకు జనం బ్రహ్మారథం పట్టారన్నారు. కుప్పం నియోజకవర్గంలో సైతం ఈసారి చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధించేందుకు నేతలు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. మరలా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలన్నారు. బాబుతోనేను కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మహాశక్తి పథకాల ప్రచారం విస్తృతం చేయాలన్నారు. అధికార పార్టీ నేతలు పెట్టే కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ బిఆర్ సురేష్‌బాబు, పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, బాబునాయుడు, ఆనందరెడ్డి, నేతలు సాంబశివం, డా॥ వెంకటేష్,సత్యేంద్రశేఖర్, శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మునిరాజు, ఆరుమ్గం, మణి, పార్థసారథి, వెంకటేష్, రామచంద్ర, మహేంద్ర, ఎవి రవి, అనసూయతో పాటు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మునిరత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

**రేణిగుంట, అక్టోబరు 27 ప్రభాతవార్త: రేణిగుంట** మండలం తూకివాకం పంచాయతీ ఎర్రమరెడ్డిపాళెం గ్రామానికిచెందిన సురా మునిరత్నమ్మ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలోభాగంగా శుక్రవారం పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక మునిరత్నమ్మ హఠాత్తుగా మరణించారు. ఈ నేపథ్యంలో నారా భువనేశ్వరి మునిరత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తామున్నామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. తక్షణ ఆర్థిక సాయం కింద 3 లక్షల రూపాయలు అందజేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ భవ్య కిషోర్ సూచనలతోరూరల్ సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ ధర్మారెడ్డి తమ సిబ్బందితోకట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. పర్యటనలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి, మాజీ స్పీకర్ ప్రతిభ భారతి, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుధీర్‌రెడ్డి, టీడీపీ ప్రముఖ నేతలు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పులివర్తి నాని, చల్లాబాబు, టీడీపీ జిల్లా నాయకులు శ్రీధర్‌వర్మ, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రిషితారెడ్డి, మునస్వామినాయుడు, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, డి.పుష్పనాథం, గజేంద్రరెడ్డి, కొరియర్ రవి, అడ్వకేట్ ఉదయకుమార్‌రెడ్డి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌లతో అధికార పార్టీ నేతలు దోపిడి

## సైదాపురంలో మైనింగ్‌ను పరిశీలించిన టిడిపి బృందం



**సైదాపురం(నెల్లూరు), అక్టోబర్ 27, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సైదాపురం మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అధికార పార్టీ కీలక నేతలు వారి అనుచరులతో అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సైదాపురం మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామంలో లీజు గడువు ముగిసి ఉన్న జయలక్ష్మి మైనింగ్‌ను టీడీపీ బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మైనింగ్ చట్టం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బూట్ల కింద నలిగిపోతుందని, ఈ నాలుగు సంవత్సరాల ఏడు నెలల్లో మైనింగ్ చట్టానికి విలువ లేకుండా చేశారని అన్నారు. సైదాపురం మండలంలో అధికార పార్టీ కీలక నేతలు అయిన మైనింగ్ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కనుసన్నల్లో వారికి సంబంధించిన అనుచరులు అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్నారని తెలిపారు. తుమ్మతలుపూరు గ్రామంలో ఉన్న జయలక్ష్మి మైనింగ్‌కు సంబంధించిన మైనింగ్ గడువు ముగిసిన ఆ కంపెనీ లీజును రెన్యువల్ చేయకుండా చేస్తూ తమకు మైనింగ్ వదిలివేయాలని వైసీపీ నేతలు బెదిరిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న క్వార్ట్జను అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. మైనింగ్‌ను పరిశీలించేందుకు వస్తున్న టీడీపీ బృందంపై పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధం చేశారని వారి కళ్లుకప్పి ఈ ప్రాంతానికి రావడం జరిగిందని, తెలిపారు. మొలకలకండ్ల సమీపంలో ఉన్న 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సిద్దలయ్య కొండను విధ్వంసం చేస్తూ కోర్టు ఆర్డర్‌ను సైతం లెక్కచేయకుండా జిల్లా మంత్రి అనుచరులు ఖనిజ సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. అలాగే మంత్రి పీఏ మండలంలో ఉన్న పాలూరు రాజుపాలెం గ్రామంలో ఉన్న సుమారు 200 ఎకరాల మేత పోరంబోకు భూముల్లో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహించి దోపిడికి పాల్పడ్డారని అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో క్వార్ట్జ్‌కు విపరీతమైన రేట్లు రావడంతో ఒక లారీ లోడ్ ఎత్తితే రూ.5లక్షల రూపాయలు మిగిలే పరిస్థితి ఉండటంతో సైదాపురం మండలంలో కనీసం రోజుకు వంద నుంచి 200 లారీలు క్వార్ట్జ్ బయట ప్రాంతాలకు తరలించడం జరిగిందని అధికారులు, వైసీపీ కీలక నేతలు కుమ్మక్కై రోజుకు రూ.10కోట్ల రూపాయల మేరకు దోపిడి జరిగిందని తెలిపారు. చివరకు 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సిద్దలయ్య కొండను కూడా వదలకుండా ఇష్టారాజ్యంగా ధ్వంసం చేశారని అన్నారు.

## సామాజిక సాధికారిక యాత్ర కాదది బూటకపు యాత్ర

### - మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టింది సామాజిక సాధికారిక యాత్ర కాదని బూటకపు యాత్ర అని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాలుగున్నరేండ్ల పాలనలో సమాజంలోవున్న అన్ని వర్గాలను మోసంచేశారని, రాష్ట్రంలోని ప్రతి కులం, ప్రతి వర్గం కూడా ఎంతో నష్టపోయిందన్నారు. ఎస్‌సిలకు చంద్రబాబు హయాంలో ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దుచేశారని, ప్రధానమైన అంబేద్కర్ విదేశీ విద్యావిధానాన్ని జగన్ వచ్చిన తర్వాత పూర్తి రద్దుచేశారని విచారం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో దళితుల్ని అనేక రకాలుగా హింసిస్తున్నారని, దాదాపు 25 మంది దళిత యువకుల్ని ఇప్పటికే వైఎస్ఆర్‌సిపి వారు పొట్టనపెట్టుకున్నారని ఆరోపించారు. కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను ఇప్పటికి జైల్లోనే మగ్గుతున్నాడని, కనీసం అతడిపట్ల కనికరం కూడా లేకుండా సాక్ష్యం చెప్పేందుకు కూడా జగన్ కోర్టుకు రాకుండా దళితులపట్ల ఏమాత్రం ప్రేమ, అభిమానం ఉన్నాయో సుస్పష్టంగా అర్థమవుతుందన్నారు. గతంలో ఆయోషా మీరా హత్యకేసులో వైఎస్ఆర్ కూడా సత్యంబాబుపట్ల



ఏవిధంగా చేశారో ఇప్పుడు ఆయన కొడుకు జగన్ కూడా తండ్రికి మించిన కొడుకులా రుజువు చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు మాయమాటలు చెప్తున్న జగన్మోహనరెడ్డి వారిపట్ల తనకు ప్రేమ ఉంటే వారికి రావాల్సి వేలాది బ్యాక్‌లాగ్ పోస్టులను ఇవ్వటంలేదని ప్రశ్నించారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులన్నీ దారిమళ్ళించి కాజేశారనేది కన్పిస్తున్న వాస్తవమన్నారు. ఎస్‌టి ఏజెన్సీ ప్రాంతాన్ని పూర్తిగా గంజాయి వనంగా చేశారు.

## బలహీన వర్గాలకు నయవంచన చేయడానికి వైఎస్సార్సీ బస్సు యాత్ర

### - శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు బికె.పార్థసారధి

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** బడుగు బలహీన పేద వర్గాలకు నయవంచన చేస్తూ సామాజిక బస్సు యాత్ర చేయడం సిగ్గు చేటు అని, వైసీపీపై శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం అనంతపురం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నా ఎస్సీ నా ఎ స్టీ నా బిసి నా మైనార్టీ అంటూ సామాజిక న్యాయానికి గొంతు కోసి సామాజిక బస్సు యాత్ర చేయడం హాస్యాస్పదంగాఉందన్నారు. వైఎస్ఆర్‌సిపి బిసిల వెన్నెముఖ అని చెప్పి బిసి రిజర్వేషన్లు కోత కోయడం ఎంత వరకు సమంజసం అని నిలదీశారు. బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేసి ప్రజలను నట్టేట ముంచారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అన్నా క్యాటీన్లు పెళ్లి కానుక నిరుద్యోగ భృతి విదేశీ విద్య ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను రద్దు చేయడంపై మండి పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఏటా జనవరిలో జాబ్‌క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను నిండా నట్టేట మ ఉంచారని తీవ్ర




ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని పంట పొలాల్లో గంజాయి మొక్కలను పెంచడం ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్‌ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. నాసిరకం మందు తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడంపై ఆవేదన చెందారు. చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు గోరంట్ల మాధవ్‌కు లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. అందుకనే రానున్న ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచిచ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. గోరంట్ల మండలానికి చెందిన జర్నలిస్టు ఈశ్వర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిజాలు నిర్భయంగా రాసినందుకే ఈశ్వర్‌పై దాడి చేశారని దాడి చేసిన వారిని ఎంతటి వారిపై వారి వెనక ఎవరన్నా కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. దాడి జరిగిన ఈశ్వర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మేము అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కురుబ సాధికార కన్వీనర్ గంగులకుంట రమణ, రాష్ట్ర టిడిపి వడ్డెర సాధికార కన్వీనర్ వడ్డే వెంకట్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ అనంతపురం బిసిసి అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడకమార్గంలో మళ్లీ అలర్ట్ ! - చిరుత,ఎలుగుబంటి కదలికలతో భక్తులు గుంపులుగా వెళ్లాలని విజ్ఞప్తి

**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలకు కాలినడక మార్గమైన అలిపిరి నడకదారిలో మళ్ళీ రెండురోజులుగా చిరుత, ఎలుగుబంటి కదలికలు మొదలయ్యాయి. ఈ రెండు నడకమార్గానికి ఆనుకుని ఉన్న అడవిలో సంచరిస్తున్నట్లు సిసి టివి ట్రాఫ్ కెమెరాల్లో రికార్డయ్యింది. గతంలో భక్తులపై దాడిచేసిన నడకమార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ రెండు సంచరిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే భక్తులను అప్రమత్తంచేస్తూ, భద్రత సిబ్బందిని భక్తులతో బాటు నడచివెళ్ళేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశాలిచ్చారు. గతంలో కర్నూలుకు చెందిన చిన్నారి రోషితపై దాడిచేసి చంపిన ఘటన తెలిసిందే. నెల్లూరుకు చెందిన మరో నాలుగేళ్ళ కౌశిక్‌పై దాడిచేసి గాయపరిచింది. ఈ ఘటనలను గుర్తుచేసుకుని టిటిడి భద్రత సిబ్బంది నడకమార్గాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, భద్రత సిబ్బంది కూడా గాలిగోపురం నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం 7వ మైలు ప్రాంతాల్లో వీటి కదలికలున్నట్లు, ఇక్కడి వరకు భద్రత కల్పిస్తారని తెలిపారు. కాగా భక్తులకు రక్షణగా చేతికర్రలు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఈ కర్రలు రక్షణగా ఉంటాయని భావిస్తున్నారు. కాగా గత నెలన్నరరోజులుగా తిరుమల నడకమార్గాల్లో చిరుత పులులు, ఎలుగుబంట్లు సంచారం లేకపోవడం, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో కనిపించక పోవడంతో అటు టిటిడి ఇటు భక్తులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్ళీ రెండురోజులుగా కాలినడక మార్గంలో వేకువజామున, రాత్రి సమయాల్లో ఈ రెండు జంతువులు కదలికలున్నట్లు గుర్తించడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**ఐరాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బృందం మండలంలో శుక్రవారం పర్యటించి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈమేరకు బృందం నోడల్ ఆఫీసర్ సచీంద్రకుమార్ పట్నాయక్, సైంటిస్ట్ డాక్టర్ సోమరేంద్రో సింగ్‌లు మండలంలోని వడ్రాంపల్లె, చినకాంపల్లె, కామినాయనిపల్లె, పాతపాళ్యం పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అమృత్ సరోవర్ చెరువులు, కుంటలు, ఫారంపాండ్స్, మామిడి, పూలతోటలు, జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంక్‌లు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా జంగిల్ క్లియరన్స్‌తోపాటు వర్క్ ఆర్డర్, ఎం.బుక్‌లను పరిశీలించారు. అలాగే వడ్రాంపల్లె పంచాయతీ మిట్టపల్లె వద్ద ఏర్పాటు చేసిన అమృత్ సరోవర్ కుంటను, రైతు వనజ భూమిలో ఏర్పాటు చేసిన పారంపాండ్‌ను, చినకాంపల్లె గ్రామం వద్ద రైతు శ్రీరాములురెడ్డి మామిడి తోటలో ఏర్పాటు చేసిన డాగ్ అవుట్ పారంపాండ్‌ను కాణిపాకం వద్ద డ్వామా నర్సరీని, కామినాయినిపల్లె గ్రామ పంచాయతీల్లో రైతులు సాగు చేస్తున్న మామిడి మొక్కలను, రెడ్డివారిపల్లె గ్రామం వద్ద రైతు రాజారెడ్డి సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్ తోటలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని, ఏపీడీలు సునీల్ కుమార్, సుబ్రమణ్యం, ఏపీఓలు సంధ్యారాణి, ఎంపీడీఓ నాగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నార

## రైతులకు అండగా జెసి దివాకర్‌రెడ్డి - ఇరిగేషన్ ఎస్సీతో భేటి

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా చిన్న నీటి పారుదల శాఖ ఎస్సీ రాజశేఖర్‌ను మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి శుక్రవారం అనంతపురం ఇరిగేషన్ ఆఫీసులో కలిసి విన్నవించారు. ఆరోగ్యం సహకరించకపోయినా పెద్దవడుగూరు మండల రైతుల కోసం ఎస్సీని కలిసి వివరించారు. మేము అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షానే ఉంటామని చెబుతూ పెద్దవడుగూరు ప్రాంత రైతులు సాగునీటితో పడుతున్న ఇబ్బందులను ఎస్సీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి వెంట టిడిపి నాయకుడు బుగ్గయ్య చౌదరి, తదితర పెద్దవడుగూరు ప్రాంత రైతులు ఉన్నారు.

# వయసు చిన్నది.. ఆలోచనల్లో గ్రేట్



పర్యావరణ పరిరక్షణ గురించి మాటలు కాదు, చేతల్లో చూపించండి అని గ్రేటాథన్ బర్గ్ గళం విప్పింది. ఈ మాటను తూ.చ. తప్పకుండా ఆచరిస్తూ...

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది మాన్యా. అందుకే మాన్యను 'అంతర్జాతీయ యూత్ ఇకో హీరో అవార్డు వరించింది. పర్యావరణ సమస్యలను పరిష్కరించే ఎనిమిది నుంచి పదహారేళ్లలోపు వయసు వారికి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా పదిహేడు మంది యువతీ యువకులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా మన దేశం నుంచి మాన్యహర్షను ఏరికోరి ఈ అవార్డు వరించింది. మాన్య చేపట్టిన 'సన్‌షైన్ ప్రాజెక్టుకుగానూ ఇంతటి గుర్తింపు లభించింది. 27 దేశాలు, 32 అమెరికా రాష్ట్రాల్లో.. ఇరవై ఏళ్లుగా పర్యావరణం గురించి కృషిచేస్తోన్న.. 339 మందిని గుర్తించి వారిలో పదిహేడు మందికి ఇకో హీరో అవార్డులు ఇచ్చారు.

బెంగలూరుకు చెందిన పదిహేడేళ్ల మాన్య గోల్డెన్ బీ ఆఫ్ విబ్జిఆర్ హైస్కూల్లో చదువుతోంది. చిన్నప్పటి నుంచి మొక్కలంటే ఇష్టం. మాన్యకు నాలుగేళ్ల ఉన్నప్పుడు నానమ్మ రుద్రమ్మ మాన్యతో మొక్కను నాటిస్తూ.. 'ప్రకృతినీ, పర్యావరణాన్నీ ప్రేమగా చూసుకోవాలి. మనతో పాటు మొక్కలు, జంతువులను బతకనిస్తే మనం బావుంటాము అని ఆమె మాన్యకు చెప్పింది. అప్పటి నుంచి మాన్యకు పర్యావరణంపై మక్కువ ఏర్పడింది. చిన్నప్పటి నుంచి పర్యావరణ కార్యక్రమాల్లో పాల్గొనేది.

**లాక్‌డౌన్ సమయంలో...** కరోనా వైరస్ చెడు చేసినప్పటికీ సరికొత్త పనులు చేయడానికి కొంతమందికి వెసులుబాటు కల్పించింది. ఈ వెసులు బాటును వాడుకున్న మాన్య.. పిల్లలకోసం సన్‌షైన్ అనే మ్యాగజైన్‌ను ప్రారంభించింది. ప్రింట్, డిజిటల్ కాపీల ద్వారా పర్యావరణ పరిరక్షణ గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తోంది. ఈ మ్యాగజైన్‌ను బెంగళూరులోని మాంటిస్సోరి, ఇతర స్కూళ్లల్లోని పిల్లలకు ఉచితంగా అందిస్తోంది. వివిధ కార్యక్రమాలను పరిచయం చేస్తూ పర్యావరణ ప్రాధాన్యత గురించి వివరిస్తోంది. ఈచ్‌వన్ ప్లాంట్ వన్ క్యాంపెయిన్, పేపర్ మేకింగ్ వర్క్‌షాప్, పిల్లలు నీటిని ఎలా కాపాడగలరు? న్యూఇండియా సస్టెయినబుల్ క్యాంపెయిన్, ప్లాస్టిక్ ఫ్రీ జులై రైటింగ్ కాంపిటీషన్, ఎర్త్‌డే రోజు పెయింటింగ్ పోటీల వంటివాటిని మ్యాగజైన్ ద్వారా నిర్వహిస్తూ పర్యావరణంపై చక్కని అవగాహన కల్పిస్తోంది. తన యూట్యూబ్ ఛానెల్లో కూడా పర్యావరణ కార్యక్రమ వీడియోలు షేర్ చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

**పీల్స్‌తో పేపర్స్...** అనేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు వంటింట్లో మిగిలిపోయే కూరగాయతడి వ్యర్థాలను ప్యాకింగ్ పేపర్స్‌గా మారుస్తోంది. కూరగాయ తొక్కలను ఉపయోగించి, పెన్సిల్స్, పేపర్‌లు రూపొందిస్తోంది. ఇప్పటిదాకా రెండు వందలకు పైగా వెజిటేబుల్ పీల్ పేపర్లను తయారు చేసింది. ఇందుకోసం వంటింట్లో మిగిలిపోయిన వ్యర్థాలు, పండుగల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సేకరించి, వాటిని గ్రైండ్ చేసి పేపర్‌గా మార్చడం విశేషం. పాత జీన్స్ ప్యాంట్లను పేపర్‌లుగా తీర్చిదిద్దుతోంది. మాన్యా స్వయంగా తయారు చేయడమే గాక, వర్క్‌షాపుల ద్వారా పేపర్‌ల తయారీ గురించి పిల్లలకు నేర్పిస్తోంది.

**అనేక అవార్డులు...** నాలుగున్నరవేలకు పైగా మొక్కలను నాటి, ఏడువేల మొక్కలు పంపిణీ చేసింది. ఐదువేల విత్తనాలను నాటింది. ఎనిమిదివేలకు పైగా ఆర్గానిక్, కాటన్ సంచులను పంచింది. సిటీ, హైవే రోడ్డు, నీటి కుంటలను శుద్ధిచేసే కార్యక్రమాలను చేపట్టింది. వీన్నింటికి గుర్తింపుగా మాన్యకు అనేక అవార్డులు వచ్చాయి. వెజిటేబుల్ పేపర్‌కు గ్రీన్ ఇన్నోవేటర్, జల వనరుల మంత్రిత్వ శాఖ 2020 సంవత్సరానికిగాను 'వాటర్ హీరో, ఎర్త్‌డాట్ ఒ ఆర్జీ ఇండియా నెట్‌వర్క్ నుంచి రైజింగ్ స్టార్, హ్యూమానిటేరియన్ ఎక్స్‌లెన్స్ అవార్డులు వచ్చాయి. పృథ్వి మేళా, అక్షయ్‌కల్ప రీసైక్లింగ్ మేళా, లయన్స్ క్లబ్, బ్యాక్ టు స్కూల్ ప్రోగ్రామ్, బైజూస్ పేపర్ బ్యాగ్ డే వంటి కార్యక్రమాల్లో పర్యావరణంపై ప్రసంగించింది. ఇవన్నీగాక మాన్య ప్రకృతిమీద ఏడు పుస్తకాలు రాసింది. 2019 ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ యుంగెస్ట్ పోయెట్, ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గ్రాండ్ మాస్టర్ టైటిల్ గెలుచుకండది. ఈ అవార్డు నా కృషిని గుర్తించి మరింత స్ఫూర్తిని ఇచ్చింది. భవిష్యత్‌లో నా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్తాను అని చెబుతూ ఎంతోమందిని ఆలోచించేలా చేస్తోంది మాన్య. ❑

# మందారంతో 'జుట్టు' కట్టు !



**జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం.** అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టుకోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకోవచ్చు. మందారం ప్యాక్స్‌తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటికి మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆయుదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్‌ఫెక్షన్స్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే లేచాక పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్‌చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రుకలు రాకుండా నివారించొచ్చు. ❑

## చెలి చిట్కా



వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరి పోతుంది. ❑

## ఆరోగ్య భాగ్యం


# పిల్లల్లో దంత సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

అందమైన నవ్వుకి మాటకి ఆరోగ్యవంతమైన దంతాలు అవసరం. ఎందుకంటే పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంలో దంతాల పాత్ర చిన్నప్పటి నుంచి ముసలివారు అయ్యేవరకు శాశ్వత పునాదిగా ఉంటుంది. చిగుళ్ళ అమరికపై సకాలంలో దంతాలు ఎటువంటి ఇబ్బందులు రాకుండా రావడాన్ని ఓడిటియస్ అంటారు.

పిల్లల్లో పాల దంతాలు 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు 20 వస్తాయి. పాల దంతాలు 6-12 సంవత్సరాల మధ్య ఊడిపోతాయి. పాల పండ్లు కరెక్ట్‌గా ఉంటే శాశ్వత దంతాలు కరెక్ట్‌గా 7-11 సంవత్సరాల మధ్య 32 దానంతట అవే సరిగ్గా వస్తాయి. కొందరికి లేట్‌గా శాశ్వత దంతాలు వస్తాయి. పాల దంతాల్ని అశ్రద్ధ చేయడం వల్ల అనేక చిగుళ్ల దంత సమస్యలు వస్తాయి. వాటిలో ముఖ్యమైనవి దంతాలు పుచ్చిపోవడం (దంత క్షయం, టూత్ డికె, కేవటిస్) సెన్సిటివ్ టీత్, చిగుళ్ళ వ్యాధి, పళ్ళ సంధులు, నోరు దుర్వాసన, దంతాలు విరిగిపోవడం, దంతాలు వదులుకావడం, ఎగుడుదిగుడుగా రావడం, దౌడ సమస్యలు. ముఖ్యమైనవి. 5-11 సంవత్సరాలు మధ్య గల పిల్లల్లో 20% 12-19 సంవత్సరా లు మధ్యగల పిల్లల్లో 13% దంత సమస్యలుంటాయి.



**కారణాలు :** పిల్లలు ఎదిగే వయస్సులో అంటే చంటి పిల్లల నుండే దంత సమస్యలకి పునాది ఏర్పడుతుంది. తల్లిపాలు త్రాగే పిల్లల కన్నా పోత పాలు త్రాగే వారిలో దంత సమస్యలెక్కువగా వస్తాయి. చంటిపిల్లల నుండే పిల్లలనోరు, చిగుళ్ళని సరిగా శుభ్రపర్చకపోవడం, స్టెరిలైజ్ చేసిన బాటిల్స్‌ని వాడకపోవడం, పాల బాటిల్‌తో రాత్రిళ్ళు త్రాగించి అలాగే ఉండే అలవాటు చేయడం, పిల్లలకి పాల పీకలు ఏడ్వకుండా, అల్లరి చేయకుండా నోట్లో ఉంచి చప్పరించే అలవాటు చేయడం, నోట్లో వ్రేలు వేసుకోవడం, పళ్ళు నూరడం వల్ల, గట్టి వస్తువుల్ని కొరకడం వల్ల, జెనిటిక్ కారణాల వల్ల, తల్లిదండ్రుల్లో చిన్న ప్పుడే దంత సమస్యలుంటే వారి పిల్లల్లో కూడా వచ్చే అవకాశముంది. ఆటలాడేప్పుడు (కిందపడినా, దంతాలకి దెబ్బ తగిలి రంగు మారడం, దంతాలు విరిగిపోవడం ఉంటుంది. ఆక్సిడెంట్స్, తలకి ఫ్రాక్చర్స్ కావడం వల్ల కూడా దంత సమస్యలొస్తాయి. అలాగే కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ తినడం, నిమ్మ, చింత, పులుపు వస్తువులు తినడం వల్ల పంటి ఎనామిల్ పొర దెబ్బతిని సెన్సిటివ్ టీత్ వస్తుంది. ఆహారంలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ లోపం, విటమిన్ల లోపం ఉన్నప్పుడు, ఫ్లోరోసిస్ వల్ల, చాక్‌లెట్స్, స్వీట్స్, కాండీలు, తియ్యని పళ్ళ రసాలు ఎక్కువగా తీసుకోవడంవల్ల దంత క్షయం వస్తుంది. సరిగా బ్రష్ వేయకపోయినా, గట్టిగా, ఎక్కువసేపు రుద్దడం వల్ల, చిగుళ్ళ మర్దన లేకపోవడం, నోరు, దంత సంరక్షణ సరిగా లేకపోవడం, పళ్ళ సంధుల్లో ఆహార పదార్థాలు ఇరుక్కోవడం వల్ల, అపరిశు శుభ్రత వల్ల పిల్లల్లో అనేక దంత సమస్యలొస్తాయి.

**రకాలు :** 1. పాలపండ్ల సమస్యలు, 2. శాశ్వత పండ్ల సమస్యలు అని పిల్లల్లో వయస్సు, కారణాల్ని బట్టి దంత సమస్యలొస్తాయి. ❑

# అందమైన రెండంచుల పరికిణీ ఓణీ !

తరాలెన్ని మారినా.. పడుచు పిల్లల పండగ ఫ్యాషన్ అంటే పరికిణీ ఓణీనే! అలాగని ఎప్పుడూ ఒకే స్టైల్‌ని అనుసరించాలనుకోరు. అందుకే, వారిని మెప్పించడానికి పట్టు ఏటికేడు కొత్త మార్పులు చేసుకుని మురిపిస్తుంది. అలా ఈ ఏడాది రెండంచుల హాఫ్‌శారీ, లాంగ్ గౌన్‌లతో సందడి చేస్తోంది. అలాంటివే ఈ డిజైన్లన్నీ. బాగున్నాయి కదూ !









# ప్యాక్.. వేస్తారా ?



పండగల సమయం.. ప్రసాదాలు, పిండి వంటల్లో నెయ్యి కమ్మదనం తగలాల్సిందే! దాన్నే కాస్త ముఖానికీ రాసేయండి. అందమూ సొంతమవుతుంది.

1. టేబుల్ స్పూను శనగపిండికి రెండు చెంచాల నెయ్యి, తగినన్ని నీళ్లు కలిపి చిక్కని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి, అయిదు నిమిషాలు వదిలేయాలి. ఆపై చేతిని తడి చేసుకుంటూ ముఖమంతా మృదువుగా రుద్దితే సరి. మృతకణాలు తొలగి ముఖం మెరుస్తుంది.
2. స్పూను చొప్పున నెయ్యి, తేనె కలిపి ముఖానికి రాసి, పావుగంటయ్యాక కడగేయాలి. తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఇన్‌ఫ్లమేషన్‌ని, యాక్నేనీ తగ్గిస్తాయి. నెయ్యి తేమను అందించి, చర్మం ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది.
3. స్పూను నెయ్యికి చిటికెడు పసుపు కలిపి ముఖానికి పట్టించండి. అయిదు నిమిషాలు మర్దనా చేసి, గాఢత తక్కువున్న ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకుంటే సరి. నెయ్యి కావాల్సిన పోషకాలను అందించి చర్మాన్ని తాజాగా మారిస్తే పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెరుపును అందిస్తాయి.
4. ఎండలో అలా బయటికి వెళ్లామంటే చర్మం కమలడం, ట్యాన్ వంటివి ఇబ్బంది పెట్టేస్తాయి కదూ! అలాంటప్పుడు స్పూను చొప్పున కలబంద గుజ్జు, నెయ్యి తీసుకొని బాగా కలిపి, ముఖానికి పట్టించండి. పది నిమిషాల య్యాక కడిగేస్తే సరి. స్పూను నెయ్యికి అర చెంచా గంధం పొడి కలిపి రాసుకున్నా మంచి ఫలితం ఉంటుంది.

# రామాయణం ఆదర్శం



రామాయణం అందరికీ ఆదర్శం. శ్రీరామచంద్రుడు పితృవ్యాక్యపరిపాలకుడు కనుకనే శ్రీ రామరాజ్యం అందరికీ ఆదర్శం అయింది. ధన్యులే హిందువుల చిరకాల స్వప్నం మన భారతదేశం లోని అయోధ్యలో శ్రీ రామాలయం నిర్మాణంనకు శ్రీకారం చుట్టడం జరిగింది. రామాయణం గాధ శతాబ్దాల క్రితమే ప్రపంచదేశాలలో అపురూంగా కీర్తించబడింది. ఎందుకంటే రామాయణం మహాకావ్యంలో ఒక మహత్తరమైన శక్తి దాగివున్నది. శ్రీ రాముని పరిపాలన ఆదర్శవంతంగా ఉండేది. అందుకే అందరూ రామారాజ్యం రావాలని కోరుకుంటారు. ధర్మం, సత్యం, ప్రేమ, శాంతం, అనే సుగుణములు మనం శ్రీ రామచంద్రుడు నుండి నేర్చుకోవాలి. శ్రీ రాముడు తల్లిదండ్రుల మాట గౌరవించాడు. తన రాజ్యంలో ప్రజలు ప్రతి నిత్యం సుఖ సంతోషాలతో ఉండేవారు. అందువల్లనే అందరూ శ్రీ రామరాజ్యం కోరుకుంటారు. రామాయణం గాధ వినే కొద్దీ వినాలనిపిస్తుంది. అందుకే రామాయణం అందరికీ ఆదర్శం అయింది.



అయోధ్యరాముడు శ్రీరాముడు అందరికీ ఆదర్శ పురుషుడు. వాల్మీకి లోకానికి అందించిన రామాయణం ఆదర్శ కావ్యంగా నిలిచింది. ఎందుకంటే ఒక కమనీయము కలిగిన చరిత్ర కావ్యం. లోకానికి అందించిన వాల్మీకి మహర్షి అందరికీ ధన్యులు ఈ రామాయణం చదివిన వారు భారత, భాగవతాది, పురాణాల్లో ఒక విశిష్టతను సంతరించుకుంది రామాయణమేనని అందరూ గ్రహించాలి. ఒకటే మాట, ఒకటే బాణం, ఒకటే నామం శ్రీరామనామం. జై శ్రీరామ్ నినాదం ఒకటే శ్రీ రామరక్ష సరవ్వగద్రక్ష.. అంటారు పెద్దలు.

- ఎల్. ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# నిద్రించేటప్పుడు ఫోన్ పక్కనొద్దు..

**చాలామంది అమ్మాయిలు రాత్రంతా మొబైల్ చూస్తూ దాన్ని ఏ దిండుకిందో పెట్టుకుని నిద్రపోతారు. ఇలా చేయటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయాని హెచ్చరిస్తున్నారు నిపుణులు.**

- స్మార్ట్ ఫోన్లు ప్రమాదకరమైన రేడియేషన్‌ను విడుదల చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫోన్ దగ్గర పెట్టుకొని నిద్రించటం వల్ల ఆ శబ్దాలకు తరచూ మెలకువ రావడంతో నిద్రలేమి మొదలవుతుంది. ఇది మొదడు పనితీరుని దెబ్బతీస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరాల అధిక వినియోగం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.
- కీప్యాడ్ ఫోన్ల కంటే స్మార్ట్‌ఫోన్లు ఎక్కువ శాతంలో రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. దీనివల్ల తల, కండరాల నొప్పులతోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- ఫోన్లు, టివిలు, ల్యాప్‌టాప్‌లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల స్క్రీన్ల నుంచే వచ్చే నీలి కాంతి నిద్రను కలిగించే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని అడ్డుకొని నిద్రకు అంతరాయం కలిగిస్తుంది.
- తరచూ మొబైల్‌ను దగ్గర పెట్టుకోవటం వల్ల శరీరంలో అవయవాల పనితీరుకు హాని కలుగుతుంది. రోజులో అవసరమైన హార్మోన్ల ఉత్పత్తిని పరిమితం చేస్తుంది.



# పాక్‌పై సౌతాఫ్రికా విజయం

## ఉత్కంఠ పోరులో ఒక్కవికెట్ తేడాతో గెలుపొందిన సఫారీ జట్టు

## గెలిపించిన భారత సంతతి ఆటగాడు కేశవ్ మహారాజ్



**చెన్నై :** వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ కథ ముగిసింది. ప్రంచకప్ సెమీస్‌రేసులో నిలవాలంటే తప్పకుండా గెలవాల్సిన మ్యాచ్‌లో బాబర్ అజమ్ సారథ్యంలోని పాకిస్థాన్‌జట్టు ..దక్షిణాఫ్రికా చేతిలో ఓడి ఎక్కడో మిణుకుమిణుకుమంటున్న సెమీస్ అశలను కోల్పోయింది. శుక్రవారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ బ్యాటింగ్‌లో తబడ్డా మిడిలార్డర్ రాణించడంతో సౌతాఫ్రికా ఎదుట 271 పరుగుల లక్ష్యాన్ని నిలిపిన బాబర్ సేన..అఖరి వరకు పోరాడినా ఫలితం తమకు అనుకూలంగా దక్కలేదు. లక్ష్యాన్ని సఫారీలు 47.2 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఎయిడెడ్ మార్క్‌రమ్ (93 బంతుల్లో 91) మరో కీలకఇన్నింగ్ ఆడి సౌతాఫ్రికాకు టోరిలో ఐదో గెలుపు అందించాడు. ఆఖర్లో గెలిచేందుకు అవకావం వచ్చినా పాకిస్థాన్ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. దీంతో దక్షిణాఫ్రికా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనకకు నెట్టి అగ్రస్థానంలో నిలవగా ఆడిన ఆరుమ్యాచ్‌లలో నాలుగింటిని ఓడిన పాకిస్థాన్ సెమీస్ అశలను వదులుకుంది. పాక్ నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో సఫారీలు ఆరంభం నుంచే ధాటిగా ఆడారు. షహీన్‌షా అఫ్రిదీ వేసిన తొలి ఓవర్లలోనే వరుసగా నాలుగు బౌండరీలు బాదిన క్వింటాన్ డికాక్ (24) ఎక్కువసేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. దక్షిణాఫ్రికా సారథి బవుమా (28) కూడా ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన డసెన్ (21)తోపాటు ఈటోర్నిలో భీకర ఫామ్‌లో ఉన్న హెన్రిచ్ క్లాసెన్ (12) లు నిరాశపరిచారు.

**మార్క్‌రమ్ కీలక ఇన్నింగ్స్..**

డసెన్, క్లాసెన్‌లు విఫలమైనా ఎయిడెన్ మార్క్‌రమ్.. డేవిడ్ మిల్లర్ (33బంతుల్లో 29, 2ఫోర్లు ,2సిక్స్‌లు ), మార్కో జాన్సన్ (14బంతుల్లో 20, 2ఫోర్లు 1సిక్స్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నిర్మించి పాకిస్థాన్‌కు ఎలాంటి అవకాశం లేకుండా చేశారు. మిడిల్ ఆర్డర్‌లో మిల్లర్ ..మార్క్‌రమ్‌కు అండడగా నిలిస్తే ఆఖర్లో జాన్సెన్ ధాటిగా ఆడాడు. స్పిన్‌కు అనుకూలించే చెపాక్‌పిచ్‌పై మహ్మద్ నవాజ్, ఉసామా మిర్, ఇఫ్తికార్ అహ్మద్ వంటి స్పిన్నర్లను ప్రయోగించినా ఫలితం లేకుండా పోయింది. హారీస్‌రౌఫ్ పెద్దగా ప్రభావం చూపలేదు. మిల్లర్‌తో కలిసి ఐదో వికెట్‌కు 69బంతుల్లో 70 పరుగులు జోడించిన మార్క్‌రమ్ ..జాన్సెన్‌తో 29 బంతుల్లో 22 పరుగులు జోడించాడు. 50బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసుకున్న మార్క్‌రమ్ వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు.

ఆఖర్లో దక్షిణాఫ్రికా విజయానికి 21పరుగుల దూరంలో మార్క్‌రమ్‌ను 40వ ఓవర్ 2వబంతికి ఉసామా మిర్ ఔట్ చేసి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. ఆమరుసటి ఓవర్లలో షహీన్ అఫ్రిదీ ..గెరాల్డ్ కొయెట్జ్ (10)ఉన ఔట్ చేయడంతో మ్యాచ్ మరింత రసవత్తరం అయ్యింది. మిర్‌తోపాటు అఫ్రిదీకూడా ఆఖర్లో కట్టడి చేశారు. హారీష్ రౌఫ్ వేసిన 46 ఓవర్లో మూడోబంతికి లుంగి ఎంగిడి (14 బంతుల్లో 4) అతడికే క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. చివరి వరుస బ్యాటర్ తబ్రేజ్ షంషీ (4నాటౌట్), కేశవ్ మహారాజ్ (21 బంతుల్లో 7 నాటౌట్,1ఫోర్)లు ఒత్తిడి తట్టుకుని సఫారీలకు విజయాన్ని అందించారు.

కాగా ఈపరాజయంతో పాకిస్థాన్ వరల్డ్ కప్ రేసునుంచి నిష్క్రమించినట్లే ..ఒకవేళ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతోపాటు శ్రీలంకలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో దారుణాతి దారుణంగా ఓడితే తప్పా పాకిస్థాన్ సెమీస్‌కు చేరడం అసంభవం.




# 2024 ఐపిఎల్ వేలం సందడి

## డిసెంబర్ 19న దుబాయ్‌లో జరిగే అవకాశం

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఇప్పుడు వన్డే ప్రపంచకప్‌ను ఆస్వాధిస్తున్నారు..ఈక్రమంలోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్ 2024) వచ్చే ఏడాది ఈవెంట్‌కు సంబంధించి ఆసక్తికరమైన సమాచారం బయటకువచ్చింది. పిటిఐ కథనాల ప్రకారం ఐపిఎల్ 2024 సీజన్ మెగా వేలం డిసెంబర్ 19న దుబాయ్ వేధికగా జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. అంతేకాకుండా వచ్చే ఎడిషన్ కోసం ప్రాంఛైజీలు వెచ్చించే సొమ్ము కూడా మరికొంత పెరిగే అవకాశం ఉందని ఐపిఎల్ వర్గాలు తెలిపారు. "పదిజట్లు పాల్గొనే వేలానికి సంబంధించిన ప్రక్రియ నిర్వాహణ చాలా క్లిష్టమైంది. ఒకే చోట వందల సంఖ్యలో హోటల్ గదులు, సదుపాయాలు కల్పించడం కష్టమైన విషయం బిసిసిఐ అధికారులు, ప్రాంఛైజీలకు సంబంధించిన ప్రతినిధుల, బ్రాడ్‌కాస్ట్ సిబ్బంది ..ఇలా చాలామంది ఉంటారు. అందుకే దుబాయ్‌ను వేదికగా ఎంపిక చేయడం జరుగుతుంది. గతేడాది ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ప్రతి ప్రాంఛైజీకి.రూ.95కోట్ల వరకు ఉండేవి. ఇప్పుడు ఆసొమ్మును మరో రూ.5కోట్లకు పెంచేందుకు అలోచన చేస్తున్నాం. అంటే 2024 సీజన్ కోసం నిర్వహించే వేలంలో ప్రాంఛైజీలు రూ.100కోట్ల వరకు తమ సొమ్మును వెచ్చించేందుకు అవకాశం దక్కనుంది "అని ఐపిఎల్ వర్గాలు వెల్లడించాయి.

# హెచ్‌సిఎ నిధుల గోల్‌మాల్ కేసులో అజారుద్దీన్ బెయిల్ పిటిషన్



**హైదరాబాద్:** హెచ్‌సిఎ నిధుల గోల్‌మాల్ కేసులో హెచ్‌సిఎ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. టెండర్ల పేరుతో థర్డ్‌పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై ఉప్పల్ పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి అజారుద్దీన్ అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఉప్పల్ స్టేడియంలో జిమ్, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్లు, క్రికెట్‌బాల్స్, బకెట్ చైర్స్ కొనుగోళ్లలో నిధుల గోల్‌మాల్ జరిగిందని ఆరోపిస్తూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అజారుద్దీన్ , విజయానంద్, సురేందర్‌తోపాటు మరికొందరిపై ఐపిసి సెక్షన్ 406, 409, 420, 465, 467, 471 20బి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈనేపథ్యంలో ఉప్పల్ పోలీసులు నమోదు చేసిన కేసులో మందస్తు బెయిల్ ఇవ్వాలని మల్కాజ్‌గిరి కోర్టులో పిటిషన్ వేయగా ఈపిటిషన్‌పై నవంబర్ 1న కోర్టు విచారణ చేయనుంది.



# కోహ్లీ ఎనర్జీకి అదే కారణం

## సీక్రెట్ బయటపెట్టిన లీలాప్యాలెస్ ఛెఫ్ అన్సుమాన్ బాలీ

**న్యూఢిల్లీ:** పరుగుల రారాజు విరాట్ కోహ్లీ ఈసారి ప్రంకచకప్‌లో సూపర్ ఫాంలో ఉన్నాడు. అదేసమయంలో ఫిట్‌నెస్ కాపాడుకునేందుకు అదనపు శ్రద్ధ పెట్టాడు. దీంతో ఆయన ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ ప్రత్యేక డైట్ ఫాలో అవుతున్న విషయాన్ని టీంఇండియా బసచేస్తున్న లీలా హోటల్ ఛెఫ్ అన్సుమాన్ బాలీ వెల్లడించారు. విరాట్ ప్రస్తుతం మాంసాహారం తినడం లేదు. ఎక్కువగా ఉడకబెట్టిన ఆహారం తినేందుకు ఇష్టపడుతున్నాడట. కాయగూరలతో చేసిన డిమ్‌సుమ్ అనే చైనీస్ డిష్‌తోపాటు ప్రొటీన్ కోసం మాక్‌మీట్, టోఫువంటివి తింటున్నాడు. ఒక వీలైనంత తక్కువగా పాలపదార్థాలను కోహ్లీ తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక టీంఇండియా రాగి దోశను అత్యంత ఇష్టంగా తింటోదని ఆయన తెలిపారు. తమ హోటల్‌లో చిరుదాన్యాలతో చేసిన ఇడ్లీలు, క్వినోవాతో చేసిన ఇడ్లీలు అందుబాటులో ఉంచామని ఇవి మంచి ప్రోటీన్ అందించే ఆహారాలని అటగాళ్లకు తెలుసని పేర్కొన్నారు.

# రిల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా అంబానీ వారసులు..

**ముంబై, అక్టోబరు 27:** రిలయన్స్ ఇండస్ట్రీస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ అనంత్ అంబానీల నియామకానికి సంబంధించిన తీర్మానాలను దాని వాటాదారులు ఆమోదించారు. 'అక్టోబరు 26, 2023న అవసరమైన దానికంటే ఎక్కువ మెజారిటీతో ఈ తీర్మానాలు ఆమోదించారని' అని రిల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. పోలైన మొత్తం ఓట్లలో ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీ వరుసగా 98.21శాతం, 98.06శాతం, 92.76శాతం వచ్చాయి. ఇషా, ఆకాష్, అనంత్‌ల నియామకాలకు ఆగస్టులో డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో నాయకత్వ మార్పులో పెద్ద అడుగుగా నిలిచింది. మరో కీలక నిర్ణయంలో నీతా అంబానీ రాజీనామాను డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. ఇషా, ఆకాష్, అనంత్‌లను క్రమంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లో వివిధ వ్యాపారాలకు అధిపతిగా ప్రోత్సహిస్తున్నారు. డిసెంబర్ 2021 లో ముఖేష్ అంబానీ రిల్‌లో నాయకత్వ మార్పుపై మాట్లాడారు. 'తదుపరి తరం నాయకులుగా ఆకాష్,ఇషా, అనంత్ లు రిలయన్స్‌ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపిస్తారనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు' అని ముఖేష్ చెప్పాడు. ఇషా అంబానీ గ్రూప్ రిటైల్ వెంచర్ రిలయన్స్ రిటైల్‌కు నాయకత్వం వహిస్తున్నారు. జులైలో, ఇషా అంబానీ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా కూడా పేరుపెట్టారు. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ డైరెక్టర్ల బోర్డు చైర్మన్‌గా గతేడాది జులైలో ఆకాష్ నియమితులయ్యారు. అతను జియో ప్లాట్‌ఫారమ్‌ల బోర్డు సభ్యుడు కూడా. డేటా కొత్త టెక్నాలజీల వినియోగంవైపు నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. '5జి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త యుగం సాంకేతికతలను ప్రభావితం చేసే ఉత్పత్తులు, సేవల సృష్టికి నాయకత్వం వహిస్తాడు' అని రిలయన్స్ ఒక ప్రకటన పేర్కొంది. అనంత్ మార్చి 2020 నుంచి జియో ప్లాట్‌ఫారమ్‌లు, మే 2022 నుంచి రిలయన్స్ రిటైల్ వెంచర్స్, జూన్ 2021 నుంచి రిలయన్స్ న్యూ ఎనర్జీ, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ బోర్డులలో డైరెక్టర్‌గా ఉన్నారు.




# అదానీ గ్రూప్‌లో వాటాలు తగ్గించుకున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, అక్టోబరు 27:** విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ)లు సెప్టెంబరు 2023 త్రైమాసికంలో అనేక అదానీ గ్రూప్ కంపెనీలలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ త్రైమాసిక ప్రాతిపదికన విదేశీ హోల్డింగ్‌లలో అతిపెద్ద క్షీణతను చవిచూసింది. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో విదేశీ పెట్టుబడిదారులు అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో తమ వాటాను 4.8శాతం మేర తగ్గించుకున్నారు. సెప్టెంబరు 30, 2023 వరకు అందుబాటులోని సమాచారం ప్రకారం అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో విదేశీ తమ వాటాను తగ్గించుకున్నారు. ఇది దేశీయ ఇన్వెస్టర్లను కొంత ఆందోళనకు గురిచేస్తున్న అంశం. మొత్తం ఆదానీకి సంబంధించిన 10 లిస్టెడ్ కంపెనీల్లో ఇదే ధోరణిని మార్కెట్ నిపుణులు గమనించారు. ముఖ్యంగా సంస్థాగత పెట్టుబడిదారుల వాటా జూన్ త్రైమాసికంలో 19.34శాతం నుంచి 14.52శాతానికి తగ్గిపోయింది. ఇక మిగిలిన గ్రూప్ కంపెనీలను పరిశీలిస్తే, అదానీ పోర్ట్స్‌లో పెట్టుబడులు 13.8శాతానికి తగ్గాయి. ఇవి జూన్ త్రైమాసికంలో 16.99 శాతంగా ఉంది. అంటే 3.16 శాతం వాటాల విక్రయం నమోదైంది. సిమెంట్ కంపెనీ ఎసిసిలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా కూడా దాదాపు 3శాతం తగ్గి సెప్టెంబర్ 30 చివరి నాటికి 7.1శాతానికి చేరుకుంది. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసిన తర్వాత మార్చి త్రైమాసికం నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ క్రమంలో అదానీ పోర్ట్స్, ఎసిసి, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్‌లలో విదేశీ పెట్టుబడిదారుల వాటా క్షీణిస్తోంది. అలాగే సెప్టెంబర్ త్రైమాసికంలో అదానీ పవర్, ఎన్‌డిటివి మినహా అన్ని గ్రూప్ కంపెనీల్లో విదేశీ పెట్టుబడిదారుల వాటాలు వరుసగా తగ్గుతూ వస్తున్నాయి.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 27:** ఆరు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం పుంజుకున్నాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు అమ్మకాల సెగ తగల్లేదు. కార్పొరేట్ ఫలితాలు సానుకూలంగా ఉండడం కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 63,559.32 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 634.65 పాయింట్లు పెరిగి 63,782.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 190పాయింట్లు పెరిగి 19,047.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మార కంలో రూపాయి విలువ రూ.83.24 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి వంటి షేర్లు మాత్రమే క్షీణించాయి. యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. కమర్షియల్ ఇంజిన్ల తయారీ నిమిత్తం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, శాఫ్రన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. హెచ్‌ఎఎల్ షేరు 1.93 శాతం పెరిగి రూ.1,854.50 వద్ద ముగిసింది. మారుతి సుజుకి ఇండియా నికర లాభం 80.3శాతం పెరిగి రూ.3,716.5 కోట్లకు చేరింది. నికర విక్రయాల విలువ వార్షిక ప్రాతిపదికన రూ.28,543.50 కోట్ల నుంచి రూ.35,535.1 కోట్లకు చేరింది. షేరు విలువ శుక్రవారం 1.06శాతం పెరిగి రూ.10,535వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఔషధ తయారీ సంస్థ సిప్లా ఏకీకృత ఆదాయం 14.41శాతం పెరిగి రూ.6,589.22 కోట్లకు చేరింది. ఏకీకృత పన్నుల తర్వాత లాభాలు 44.9శాతం పుంజుకొని రూ.1,155.37 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు 2.19 శాతం పెరిగి రూ.1,176 వద్ద నిలిచింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.625 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. వార్షిక ప్రాతిపదికన 25శాతం వృద్ధి నమోదైంది.



# జియో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్..

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత్‌లో తొలి ఉపగ్రహ ఆధారిత గిగా ఫైబర్ సర్వీస్‌ను విజయవంతంగా అమలు చేసినట్లు ప్రముఖ టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. భారత్‌లో ఇప్పటి వరకు ఇంటర్నెట్ సదుపాయం లేని ప్రాంతాలకు దీని ద్వారా వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించనున్నట్లు తెలిపింది. జియో స్పేస్ ఫైబర్‌గా పిలుస్తున్న ఈ సర్వీస్‌ను భారత మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమక్షంలో శుక్రవారం రిలయన్స్ జియో విజయవంతంగా ప్రదర్శించింది. జియో ఇప్పటికే భారత్‌లో 45 కోట్ల కస్టమర్లకు ఫిక్స్‌డ్ లైన్, వైర్‌లెస్ మార్గాల ద్వారా వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తోంది. దేశంలోని ప్రతి ఇంటికీ డిజిటల్ సేవలను చేరువ చేయడంలో భాగంగానే జియోఫైబర్, జియో ఎయిర్‌ఫైబర్ వంటి బ్రాడ్‌బ్యాండ్ సర్వీసుల సరసన జియో స్పేస్‌ఫైబర్‌ను కూడా చేర్చినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటికే ఎలాంటి జాప్యం లేని, వేగవంతమైన ఇంటర్నెట్‌ను, ఎంటర్‌టైన్‌మెంట్ సేవలను ప్రాంతంతో సంబంధం లేకుండా అందిస్తున్నట్లు పేర్కొంది. తాజా శాటిలైట్ నెట్‌వర్క్‌తో జియో ట్రూ 5జి సేవలు కూడా దేశంలోని ప్రతి ప్రాంతానికి అందుతాయని వివరించింది. ప్రపంచంలో తాజా 'మీడియం ఎర్త్ ఆర్బిట్' శాటిలైట్ టెక్నాలజీ కోసం జియో ఎస్‌ఇఎస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు జియో తెలిపింది. గిగాబిట్, స్పేస్ నుంచి ఫైబర్ తరహా సేవలను అందించగల ఎంఇఒ ఉపగ్రహాల కూర్పు ఇదొక్కటేనని పేర్కొంది. తద్వారా జియోకు ఎస్‌ఇఎస్‌కు చెందిన ఒ3బి, ఒ3బి ఎంపవర్ శాటిలైట్ల నెట్‌వర్క్‌ను యాక్సెస్ లభిస్తుందని తెలిపింది.

దీంతో దేశవ్యాప్తంగా అత్యంత కచ్చితత్వంతో ఈ అత్యాధునిక సాంకేతికతతో బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తున్న ఏకైక సంస్థగా జియో నిలుస్తుందని పేర్కొంది. జియోస్పేస్ ఫైబర్ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఇప్పటికే నెట్‌వర్క్‌లో గుజరాత్ గిర్, ఛత్తీస్‌గఢ్, కోర్బా, ఒడిశా నవరంగాపూర్, అసోం ఒఎన్‌జిసి జోర్హాట్ వంటి మారుమూల ప్రాంతాలనుచేర్చినట్లు జియో తెలిపింది. 'భారత్‌లో లక్షలాది ఇళ్లు, వ్యాపారాలకు జియో బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించాం. ఇప్పటివరకుఇంటర్నెట్ అనుసంధానతకు దూరంగా ఉన్న లక్షలాది మందికి కూడా జియోస్పేస్ ఫైబర్‌ద్వారా సేవలనువిస్తరిస్తున్నాం. జియోస్పేస్ ఫైబర్‌తో ఎవరైనా, ఎక్కడి నుంచైనా కొత్త డిజిటల్ సమాజంలో చేరి గిగాబిట్ యాక్సెస్‌తో ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, విద్య, ఆరోగ్య, వినోదాత్మక సేవలను పొందొచ్చ'ని ఆకాశ్‌అన్నారు.

# వన్‌వెబ్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు: సునీల్ మిట్టల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** వన్ వెబ్ శాటిలైట్ కమ్యూ నికేషన్ సేవలు వచ్చే నెల దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయని భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ తెలిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతేడాది 5జి సేవలను ఎయిర్‌టెల్ ప్రారంభించిందని, ఇప్పటి వరకు 5వేల నగరాలు, పట్టణాలు, 20వేల గ్రామాల్లో సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవల గురించి మిట్టల్ మాట్లాడారు. వన్‌వెబ్ ప్రపంచంతోపాటు దేశానికిసేవలు అందించడానికి సిద్ధమైందని సునీల్ మిట్టల్ తెలిపారు. దీని ద్వారా దేశంలో ఏ మారుమూల ప్రదేశంలోనైనా, ఎవరైనా ఈ సేవలు పొందొచ్చని చెప్పారు. వచ్చేనెల నుంచి ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్ లండన్‌కు చెందిన యూటెల్ శాట్ కంపెనీలో విలీనం అయింది. విలీన సంస్థలో ఎయిర్‌టెల్ 21.2శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగాఉంది. భూ సమీప కక్ష్యలోలోని 618 శాటి లైట్ల ద్వారా వన్‌వబ్ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు అందించనుంది. దేశవ్యాప్తంగా 5జి సేవల ప్రారంభం, 4జి విస్తరణ కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆదిత్యా బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లాచెప్పారు. మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ఈ మేరకు ఆయన మాట్లాడారు.

# అధిక రిస్క్ ఫండ్ ప్రారంభించాలని కోరిన సెబి!

**ముంబై, అక్టోబరు 27:** కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్, సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) అధిక రిస్క్‌తో కూడిన కొత్త మ్యూచువల్ ఫండ్‌ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. ఇది అధిక రాబడిని పొందే అవకాశాన్ని అందిస్తుందని పేర్కొంది. ఇందుకు సంబంధించి అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియాకు సెబి లేఖ రాసింది. సెబి మొదట ఎఎంఎఫ్ఐతో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. చాలా మంది పెట్టుబడిదారులు-అధిక రాబడిని సంపాదించే రేసులో అధిక రిస్క్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌కి లేదా కొన్ని సార్లు నమోదు కాని సలహాదారుల వద్దకు వెళుతున్నారని సెబి ఆందోళన వ్యక్తం చేసింది. స్టాక్స్ వంటి సాధనాల్లో పెట్టుబడి పెట్టడానికి అనుమతించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. రూ.45 లక్షల కోట్ల భారతీయ ఎంఎఫ్ పరిశ్రమలో ఇప్పుడు ఈ కొత్త కేటగిరీ ఎలా ఉంటుందో -లేదో ఎలా ఉండాలో అనే దానిపై చర్చలు మొదలయ్యాయి. అటువంటి పథకాలు డిఫాల్ట్ అయితే లేదా వారి అధిక రిస్క్ వ్యూహాల కారణంగా చాలా డబ్బును పోగొట్టుకుంటే,ఫండ్ హౌస్ బ్రాండ్ మాత్రమే కాకుండా 'మొత్తం ఎంఎఫ్ పరిశ్రమపై కూడా' ప్రభావం చూపుతుందని వారు భయపడుతున్నారు. చిన్న పెట్టుబడిదారులు అధిక రిస్క్ వ్యూహాల ద్వారా లాగబడకుండా చూసుకోవడానికి, సెబి ఈ కొత్త కేటగిరీ ప్రతిపాదన నెరవేరితే అధిక కనిష్ట పెట్టుబడి అవరోధాన్ని కలిగి ఉండాలని ప్రతిపాదించింది.

ఇలా కాకుండా మ్యూచువల్ ఫండ్స్ అధిక రిస్క్ ఉత్పత్తిని ప్రారంభించినట్లయితే, పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని సెబి పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఫండ్ పెట్టుబడి పెట్టగల సాధనాలను సెబి పేర్కొనలేదు. 'విషయాలు ఇంకా సంప్రదింపుల దశలో ఉన్నాయి' అని ఈ అధికారి తెలిపారు. కానీ ఎంఎఫ్ పరిశ్రమ అధికారులు, అటువంటి పథకం మొమెంటం






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.